

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 245 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, డిసెంబర్, 7 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


# రాజ్యసభలో నోట్లు కలకలం..!

## కాంగ్రెస్ ఎంపీ సీటు వద్ద లభ్యం..?

- సాధారణ తనిఖీలో నోట్లు దొరికాయని రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్ ప్రకటన
- కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ సీటు వద్ద ఉన్నాయని వెల్లడి
- విచారణకు ఆదేశించినట్టు ప్రకటన
- దర్యాప్తు చేయకుండానే పేరు ప్రకటించడంపై కాంగ్రెస్ ఆగ్రహం
- సభకు వచ్చేటప్పుడు ఒక రూ.500 నోటు తెచ్చుకుంటానన్న సింఘ్వీ
- నిన్న సభ నుంచి క్యాంటీన్‌కు.. అక్కడి నుంచి ఇంటికి వెళ్లిపోయానని క్లారిటీ
- దర్యాప్తు చేపట్టకుండానే పేరు ప్రకటించడంపై అభ్యంతరం

**న్యూఢిల్లీ, డిసెంబర్,6 :** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు 9వ రోజైన శుక్రవారం ప్రారంభమయ్యాయి. సమావేశాలు 11 గంటలకు మొదలయ్యాయి. రాజ్యసభ సమావేశాలు ప్రారంభమయ్యాక చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఆసక్తికరమైన ప్రకటన చేశారు. కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించిన సీటులో నగదు గుర్తించామని వెల్లడించారు. కరెన్సీ నోట్లు దొరికాయని తెలిపారు. పార్లమెంట్ భద్రతా అధికారులు ఈ నగదును స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. నిన్న సభ వాయిదా పడిన తర్వాత సాధారణ తనిఖీ చేస్తున్న సమయంలో నగదు పట్టుబడిందని, ప్రస్తుతం అభిషేక్ సింఘ్వీకి కేటాయించిన సీటు నంబర్ 222 నుంచి కరెన్సీ నోట్లను భద్రతా అధికారులు స్వాధీనం చేసుకున్నారని వివరించారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో విచారణ జరుగుతుందని, ఈ మేరకు ఆదేశించానని ధన్‌ఖడ్ చెప్పారు. ధన్‌ఖడ్ చేసిన ఈ ప్రకటనపై విపక్ష కాంగ్రెస్ ఎంపీలు ఒక్కసారిగా భగ్గుమన్నారు. నిరసనలకు దిగారు. విచారణ జరపకుండానే ఇలా పేరు ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. సభా చైర్మన్ స్థానంలో కూర్చొని ఈ విధంగా ఎలా ప్రకటిస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు.



### సభకు ఒక రూ.500 నోటు తెచ్చుకుంటా: అభిషేక్ సింఘ్వీ



తనకు కేటాయించిన సీటు వద్ద నగదు లభ్యమైందంటూ రాజ్యసభ చైర్మన్ చేసిన ప్రకటనపై కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ స్పందించారు. రాజ్యసభకు వెళ్లేటప్పుడు ఒక రూ.500 నోటు తీసుకెళ్తుంటానని ఆయన చెప్పారు. "గురువారం మధ్యాహ్నం 12.57 గంటల సమయంలో నేను పార్లమెంట్‌కు చేరుకున్నాను. మధ్యాహ్నం ఒంటిగంటసమయంలో సభలో ఆందోళన జరుగుతోంది. ఆ సమయంలో నేను క్యాంటీన్‌కు వెళ్లి 1.30 గంటల వరకు అక్కడే ఉన్నాను. అయోధ్య ప్రసాద్‌తో కలిసి క్యాంటీన్‌లో ఉన్నాను. ఆ తర్వాత పార్లమెంట్ నుంచి వెళ్లిపోయాను. కానీ మీరు నాపేరు ప్రస్తావించారు" అని అభిషేక్ మను సింఘ్వీ ఎక్స్ వేదికగా క్లారిటీ ఇచ్చారు. కాగా ఆయన తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన విషయం తెలిసిందే.

# గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

తెలంగాణ ప్రభుత్వానికి ఊరట...
గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదన్న సుప్రీం
గ్రూప్-1 రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్
పిటిషనర్లు క్వాలిఫై కానందున మెయిన్స్ వాయిదా అవసరం లేదన్న కోర్టు
పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం



**న్యూఢిల్లీ, డిసెంబర్,6 :** గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాష్ట్రప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్లయింది. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొంతమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరారు.

# రానున్న మూడు రోజులు తెలంగాణలో తేలికపాటి వర్షాలు

- ఎలాంటి హెచ్చరికలు జారీ చేయని వాతావరణ శాఖ
- కొన్ని జిల్లాల్లో రేపు ఉదయం పొగమంచు ఏర్పడవచ్చని వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్,6, తెలంగాణ పత్రిక :** తెలంగాణలో రానున్న మూడు రోజులు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. అయితే ఎలాంటి హెచ్చరికలు జారీ చేయలేదు. రేపు రాష్ట్రంలోని పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఆ తర్వాత రెండు రోజులు కూడా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా రేపు ఉదయం పొగమంచు ఏర్పడే అవకాశముందని వెల్లడించింది. వారం రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని వెల్లడించింది.

# అమెరికాలో భూకంపం..

రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.0గా నమోదు...
సునామీ హెచ్చరికలు
రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.0గా నమోదు
ఉత్తర కాలిఫోర్నియా తీరంలో భూ ప్రకంపనలు
సునామీ హెచ్చరికలు జారీ చేసిన ఎన్‌డబ్ల్యూఎస్



**న్యూఢిల్లీ, డిసెంబర్,6 :** అమెరికాలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 7.0గా నమోదైంది. ఉత్తర కాలిఫోర్నియా తీరంలో ఈ భూప్రకంపనలు సంభవించాయి. దీంతో యూఎస్ జియోలాజికల్ సర్వే ఎల్లో అలర్ట్ ప్రకటించింది. అలాగే యూఎస్ నేషనల్ వెదర్ సర్వీస్ (ఎన్‌డబ్ల్యూఎస్) సునామీ హెచ్చరికలు జారీ చేసింది. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10.44 గంటలకు ఉత్తర కాలిఫోర్నియాలోని హంబోల్ట్ కౌంటీలో 100 కి.మీ వాయువ్య ప్రాంతంలో ఈ భూకంపం సంభవించింది. ఇది మొదట 6.6 తీవ్రతతో కూడిన భూకంపంగా పేర్కొనబడింది. ఆ తర్వాత దీన్ని యూఎస్‌జీఎస్ 7.0గా గుర్తించింది. భూకంప కేంద్రం 0.6కి.మీ లోతులో గుర్తించినట్లు జిన్హువా వార్తా సంస్థ తెలిపింది. కాలిఫోర్నియాలో సుమారు 5.3 మిలియన్ల మంది ప్రజలు నేషనల్ వెదర్ సర్వీస్ జారీ చేసిన సునామీ హెచ్చరిక ప్రాంతంలో ఉన్నారు.

# జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు మహాకుంభమేళా

ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు రేవంత్ రెడ్డికి యూపీ ప్రభుత్వం ఆహ్వానం
ఆహ్వాన పత్రికను అందించిన యూపీ డిప్యూటీ సీఎం
జుబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన కేశవ ప్రసాద్



**హైదరాబాద్,డిసెంబర్,6,తెలంగాణ పత్రిక :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు ఆహ్వానించారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు అలహాబాద్‌లో మహాకుంభమేళా జరగనుంది.ప్రతి 12ఏళ్లకు ఒకసారి నిర్వహించే కుంభమేళా సందర్భంగా పవిత్ర నదుల్లో స్నానం చేయడం మంచిదని భక్తులు భావిస్తారు.

# బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వబోం

## సినిమా బెనిఫిట్ షోలపై మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు..

### 'పుష్ప-2' సినిమా బెనిఫిట్ షో సందర్భంగా తొక్కిసలాట - తొక్కిసలాటలో ఒక మహిళ మృతి..

**హైదరాబాద్,డిసెంబర్,6, తెలంగాణ పత్రిక:** స్టార్ హీరోల సినిమాల బెనిఫిట్ షోలు వేసుకోవడానికి ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు అనుమతులు ఇస్తుండటం తెలిసిందే. అల్లు అర్జున్ తాజా చిత్రం 'పుష్ప-2' కు కూడా ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు బెనిఫిట్ షోలకు అనుమతులు ఇచ్చాయి. అయితే, హైదరాబాద్ సంధ్యా థియేటర్ వద్ద బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకపై ఏ సినిమాకు కూడా బెనిఫిట్ షోకు అనుమతులు ఇవ్వబోమని ఆయన చెప్పారు. నగరంలో బెనిఫిట్ షోలు వేయడం వల్లశాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని కోమటిరెడ్డి అన్నారు. కుటుంబంతో కలిసిసరదాగా సినిమా చూసేందుకు వచ్చినవారు తమ కుటుంబ సభ్యురాలిని కోల్పోవడం తనను ఎంతో బాధించిందని చెప్పారు. ఆర్టీసీక్రాస్ రోడ్డులోఉన్న సంధ్య థియేటర్‌లో కుటుంబంతో కలిసి సినిమా చూసేందుకు అల్లు అర్జున్ వచ్చారు. దిల్ సుఖ్ నగర్ కు చెందిన రేవతి (39), ఆమె భర్త భాస్కర్,పిల్లలు శ్రీతేజ్, శాన్వికలు కూడా సినిమాచూసేందుకు వచ్చారు. బన్నీ వచ్చిన సమయంలో ఎవరూ ఊహించని విధంగా తొక్కిసలాట జరిగింది. ఈతొక్కిసలాటలో రేవతి,కుమారుడు శ్రీతేజ్ ఊపిరాడక అపస్మారక స్థితిలోకి వెళ్లారు. దీన్ని గమనించిన పోలీసులు ఆమెకు సీపీఆర్ చేసినా లాభంలేకపోయింది. వెంటనే ఆమెను ఆ సుపత్రికి తరలించారు.



# కవిత,హరీశ్ రావు హౌస్ అరెస్ట్..

- బీఆర్ఎస్ పిలుపుతో అప్రమత్తమైన పోలీసులు
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నేతల గృహనిర్బంధం
- పార్టీ నేతల అరెస్ట్ లను వ్యతిరేకిస్తూ నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు



**హైదరాబాద్,డిసెంబర్,6, తెలంగాణ పత్రిక :** బీఆర్ఎస్ నేతల అరెస్ట్ లను వ్యతిరేకిస్తూ హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్ (ట్యాంక్ బండ్)లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలకు ఆపార్టీ పిలుపునిచ్చింది. బీఆర్ఎస్ పిలుపు నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలు, కీలక నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేస్తున్నారు.
వారి నివాసాల నుంచి బయటకు రాకుండా భారీగా పోలీసులు మోహరించారు. బీఆర్ ఎస్ఎమ్మెల్సీకవిత,మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్ రావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేకేపీ వివేకానంద,కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే పద్మా రావు లను గృహనిర్బంధం చేశారు.

# దళితబంధు అడిగితే కేసులు పెడుతున్నారు..

## ప్రజల స్వేచ్ఛను కాంగ్రెస్ ప్రభుత్వం హరిస్తోందన్న కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్,6, తెలంగాణ పత్రిక :** ప్రజల స్వేచ్ఛను కాంగ్రెస్ ప్రభుత్వం హరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దళితబంధు డిమాండ్ చేస్తున్న వారిపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. అంబేద్కర్ ను కాంగ్రెస్ అవమానిస్తోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తోంది బీఆర్ఎస్ నేతలను కాదని... అంబేద్కర్ ను అనిఅన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించామని కేటీఆర్ చెప్పారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేశామని తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటోందని చెప్పారు.



# అంబేద్కర్.. అందరికీ బంధువు...

## తెలంగాణ పత్రిక సీఈవో బి.వెంకటేశం



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక):** ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత బాంధవుడు మాత్రమే కాదు.. అందరికీ బంధువని ప్రముఖ తెలుగు దినపత్రిక (తెలంగాణ పత్రిక) సీఈవో బి.వెంకటేశం పేర్కొన్నారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఉన్నత విద్యనుభ్యసించినమహనీయుడని అని అభివర్ణించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేశాడని, ఎన్నెన్నో అవరోధాలను ఎదుర్కొని బహుజనుల బ్రతుకులకు బాటలు వేశాడన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ అభిమానులు దళిత సంఘాల నాయకులు తదితరులు సీఈవోకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.
కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మాతంగి రంగరాజు, రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రమేష్ రెడ్డి, చిన్నకోడూరు రిపోర్టర్ జంగపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేందుకు చర్యలు:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

## కోర్టులలో ఆధారాలు సమర్పించి నిందితులకు శిక్ష పడే విధంగా కృషి
## పెండింగ్ కేసుల స్థితిగతుల పై వారం రోజులలో నివేదిక అందించాలి
## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నియంత్రణపై జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సిరిసిల్ల, డిసెంబర్ -06.(తెలంగాణ పత్రిక):**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నియంత్రణ పై ఎస్పి అఖిల్ మహజన్ తో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం లో పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ , ఎస్టీలకు అమలు చేస్తున్న పథకాలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాల ప్రస్తుత స్థితి గతుల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ ట్రైబ్ శాఖల పరిధిలోని హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్, స్టడీ సర్కిల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వంటి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో నవంబర్ 30 నాటికి పెండింగ్ ఉన్న మొత్తం 30 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదయ్యాయని, వీటిపై కేసుల వారిగా వారం రోజులలో నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 2016 నుంచి ఇప్పటివరకు సిరిసిల్ల జిల్లాలో మొత్తం 8 మర్డర్లు, 4 రేప్ కేసులు, 486 అట్రాసిటీ మొత్తం 498 ఎస్సీ , ఎస్టీ కేసుల ఫిర్యాదులు రాగా 5 కోట్ల 64 లక్షల 11 వేల 250 రూపాయల పరిహారం మంజూరు చేశామని, మరో కోటి రూపాయల 76 లక్షల 37 వేల 500 పరిహారం ఇచ్చేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి కోర్టులలో సంబంధిత నేరస్తులకు శిక్ష పడే విధంగా ఆధారాలను సమర్పించాలని, ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరిగే విధంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని కలెక్టర్ కోరారు. ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల పై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లలో



తప్పనిసరిగా చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్న కలెక్టర్, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ , వారు అందించిన సూచనలు పాటించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు వెంకట ఉపేందర్ రెడ్డి,రాజేశ్వర్, సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, ఈడి ఎస్సి కార్పొరేషన్ స్వప్న, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొమ్ము బాలయ్య, అజ్మీర తిరుపతి, మెట్ట దేవానంద్, కొత్తపల్లి సుధాకర్, పాసుల బాలరాజ్, ఎన్జీవో సభ్యులు ఆలువల ఈశ్వర్, దప్పుల అశోక్, సిరిగిరి రామచందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల యువజన అధ్యక్షుడి గా వీర సుదకర్



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6(తెలంగాణ పత్రిక)**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గ్రేటర్ 55వ డివిజన్ భీమారం కు చెందిన వీర సుధాకర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువజన విభాగంలో నిర్వహించిన ఎన్నికలలో గెలుపొందారు. మొత్తం 12 మంది పోటీ నిలువగా వీర సుధాకర్ 1200 ఓట్ల మెజారిటీ తో గెలుపొందినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులకు, పార్టీ అభిమానులకు, ముఖ్యంగా తనకు ఓటు వేసి గెలిపించిన యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు.

# కేతపల్లి గ్రామంలో రోడ్డు విస్తీర్ణ పనులను ప్రారంభించిన విష్ణువర్ధన్ రెడ్డ



**తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా పానగల్ మండలం ప్రతినిధి డిసెంబర్ 6** కేతపల్లి గ్రామంలో రోడ్డు వెడల్పు భాగంలో పనులను ప్రారంభించిన టువంటి డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది ఆయన మాట్లాడుతూ ఏ ఇబ్బందులు లేకుండా పనులను సక్రమంగా కొనసాగించాలని రోడ్డు వెడల్పు విషయంలో కరెక్టుగా చేయాలని డ్రైనేజీలను పనులను చేయాలని కోరారు కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి క్లాస్ 1 కాంటాక్ట్ తిరుపతయ్య సాగర్ సిపిఐ నాయకులు ఉషన్న జూపల్లి యువసేన నాయకులు పార్టీ శ్రేణులు గ్రామ పెద్దలు కార్యక్రమాలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 6, తెలంగాణ పత్రిక** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని చింతల మానేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేసి నిలువ చేసే సంచులపై వేరువేరు గుర్తులు ఉంచాలని తెలిపారు. రైతులు తాలు, దుమ్ము, ప్రేమ శాతం లేకుండా పూర్తిగా ఎండిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, నిర్ణీత సమయంలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వివిధ పనులను నిమిత్తం వచ్చే వారి పట్ల గౌరవంగా మెలగాలని, దరఖాస్తులను నిర్ణీత గడువులోగా నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని రవీంద్ర నగర్ లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. రైతులు తమ



ధాన్యాన్ని దళారీలకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి బిక్కు, సహకార రిజిస్ట్రార్ రబ్బాని, తహసిల్దార్ మునవార్ షరీఫ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకం: ఎస్పీ అఖిల్ మహాజన్

## పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా 62 వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం

**వేములవాడ , డిసెంబర్ 06.(తెలంగాణ పత్రిక):**పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకమని జిల్లా ఎస్పీ కొనియాడారు.62 వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన జిల్లా ఎస్పీ ముందుగా సాయుధ హోంగార్డు ప్లాటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం కవాతు పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూన్నా హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు.సాధారణ విధులు మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తూ హోంగార్డు వ్యవస్థ పోలీస్ శాఖలో కీలకంగా మారిందని అన్నారు. శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ , తమిళనాడు రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలు నిబద్ధతతో నిర్వహించారని



అన్నారు.నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హోంగార్డుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, హోంగార్డుల సంక్షేమాన్ని,ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని, రాయితీతో కూడిన హెల్త్ కార్డ్స్ ఇవ్వడం జరిగిందన్నారు. హోంగార్డ్స్ వారి యొక్క కుటుంబాలపై దృష్టి సారించి తమ యొక్క పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఉన్నత స్థాయిలో ఆఫీసర్లుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకరావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు రమేష్ , మధుకర్, పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 6, తెలంగాణ పత్రిక** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని సిర్పూర్ టి మండలం లోనవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు కార్యచరణ ప్రకారం నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు గణితమునకు సంబంధించిన ప్రశ్నలు వేసి స్వయంగా విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడం జరిగింది. ప్రతి రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, ఉదయము, సాయంత్రం వేళల్లో మరింతగా సాధన చేయాలని, ప్రత్యేక తరగతులలో విద్యార్థులకు



కలిగిన సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, అప్పుడే 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలిపారు. అభ్యాస దీపికలలో ఇచ్చిన ప్రతి ప్రశ్నను సాధన చేయాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోహా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

## -వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు డిసెంబర్06 ( తెలంగాణ పత్రిక)**భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొనియాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు మండలంలపరిధి రంగాపురం గ్రామంలో బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రతి పౌరుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని,యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు.కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంధం రంజిత్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్ బూరమోని రాములు యాదవ్,యుగంధర్



రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్,ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బెరికి లక్ష్మన్న, శివ సాయి,గ్రామ నాయకులు గొడుగు పెద్ద ఎల్లస్వామి,దాది రాముడు,గొల్ల వెంకటయ్య,రాంపోగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి

## నివాళులు అర్పించిన కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్

**సిరిసిల్ల, డిసెంబర్ -6.(తెలంగాణ పత్రిక):**భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. భారత స్వాతంత్ర్య పోరాటం, రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన భారత మొట్ట మొదటి కేంద్ర లా అండ్ జస్టిస్ శాఖ మంత్రిగా సేవలు చేశారని గుర్తు చేశారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు



ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, డీఎస్ సీడీఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేతేపల్లి గ్రామంలో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన

**తెలంగాణ పత్రిక : వనపర్తి జిల్లా పానుగల్ మండలం ప్రతినిధి డిసెంబర్ 6**డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి కాంగ్రెస్ పార్టీ పాన్ గల్ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి సందర్భంగా కేతేపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి దేశం కోసం వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు, సిపిఐ నాయకులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామ యువకులు పాల్గొన్నారు.



# పెబ్బేరు సంత భూమి

## "శ్రీ వేణుగోపాలస్వామి దేవుని మాన్యం' ఓ ఆర్ సి ని రద్దు చేయాలి
## -హైదరబాద్ ప్రజావాణి లో ఫిర్యాదు
## -తెలంగాణ ప్రజాదర్బార్ ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి కి వినతి పత్రం

**పెబ్బేరు డిసెంబర్ 06 ( తెలంగాణ పత్రిక)**పెబ్బేర్ సంత భూమి శ్రీశ్రీ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూమిని కాపాడాలంటూ హైదరాబాద్ ప్రజావాణిలో శుక్రవారం ఆలయ భూమి పరిరక్షణ సమితి సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది. పెబ్బేరు వేణుగోపాల స్వామి ఆలయ భూమి సంత స్థలం సర్వే నెంబరు 392,405 లో



30.19 ఎకరాల ను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని వారినుండి ఆలయ భూమిని (సంత స్థలాన్ని) కాపాడాలని పెబ్బేరు మున్సిపాలిటీ చెందే విధంగా చేయాలనీ ఆ భూమికి గత ప్రభుత్వం ఇచ్చిన ఓ ఆర్ సి ని రద్దు చేయాలని పెబ్బేరు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూమి పరిరక్షణ సమితి సభ్యులు మరియు సంత పరిరక్షణ సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది.

# అంబేద్కర్ ఏరియా లేబుల్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**పెబ్బేరు, డిసెంబర్ 06 ( తెలంగాణ పత్రిక)**పెబ్బేరు అంబేద్కర్ ఏరియా లెవెల్ ఫెడరేషన్ లో శుక్రవారం రోజు లీడర్లను ఎన్నుకోవడం జరిగింది. సంఘానికి నూతనంగా గుర్రంగడ్డ వసంత, అధ్యక్షురాలు, గంధం లలితమ్మ కార్యదర్శి, వట్టి ఉమా కోశాధికారి ఎన్నుకున్నారు. గతం లీడర్లు ఇరవై సంవత్సరాలుగా వాళ్లే ఉన్నందుకే లీడర్ల ను మార్పిడి చేయడం జరిగింది. అని పెబ్బేరు పట్టణ రెండవ వార్డ్ కౌన్సిలర్ అకమ్మ ఒక ప్రకటనలో తెలియజేస్తూ వారికి శాలువా పూలమాలతో సన్మానిస్తూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# మాజీల ముహూర్తం

సంక్రాంతి వస్తున్నాం ' అనేది మన తెలుగు సినిమాల పోస్టర్ల పై కనిపించే మాట. అయితే ఇప్పుడు అది మన తెలుగు రాష్ట్రాల పాలిటిక్స్ కు కూడా యాప్ట్ గా మారిపోయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని విపక్ష నేతలు కేసీఆర్, జగన్ లు సంక్రాంతి నుండి జనం బాట పట్టనున్నారు. అధికార పార్టీల తప్పులను ఎండ గడుతూ సమస్యలపై పోరాడుతాం అంటున్నారు. దీనితో పొలిటికల్ గా రెండు తెలుగు రాష్ట్రాల నేతలు సంక్రాంతి వైపు చూస్తున్నారు.సంక్రాంతి పండుగ ఎటు చూసిన సందడి వాతావరణం ఉంటుంది. గ్రామాలకు కొత్త శోభ వస్తుంది. అక్కడక్కడా కోళ్లపందేలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తారు. ఇలా సంక్రాంతి హంగామా మనకు కనిపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఇది ఇలా ఉంచితే ఏపీ, తెలంగాణలో పొలిటికల్ సందడి కూడా సంక్రాంతి నుండే ప్రారంభం కానుంది. రెండు చోట్ల రెండు ప్రధాన పార్టీల నాయకులు సంక్రాంతి నుండి గడపగడపకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఏపీలో ప్రతిపక్ష హోదా లేకున్నా, ఆ స్థాయి పార్టీ ఉన్నది మాత్రం వైసీపీనే. అలాగే తెలంగాణలో ప్రతిపక్ష హోదా కలిగి నిరంతరం అధికార పార్టీపై విమర్శలు సాగిస్తున్న పార్టీ బీఆర్ఎస్. ఈ రెండు పార్టీలు అధికారంలో ఉన్న సమయంలో ఒకరినొకరు ఆత్మీయంగా మెలిగారన్న విషయం బహిర్గతమే. అయితే ఏపీలో మాత్రం వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఎన్నికల ఫలితాలలో కేవలం 11 సీట్లకే పరిమితం కావడంతో, మాజీ సీఎం జగన్ ఎదురుదెబ్బ తగిలిందని చెప్పవచ్చు.తెలంగాణలో అయితే పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని గద్దెదించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు ప్రజలు. ఇక్కడ కూడా బీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్ దారి పట్టారు. రెండు చోట్ల ఈ పార్టీల పరిస్థితి ప్రస్తుతం క్యాడర్ ను కాపాడుకొనే స్థితి ఉందని చెప్పవచ్చు. అందుకే కాబోలు ఏపీలో వైసీపీ అధ్యక్షుడు జగన్, తెలంగాణలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఇద్దరూ ఇక ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అసలే జమిలీ ఎన్నికల ప్రచారం సాగుతున్న వేళ, ఎన్నికల వరకు ఆగకుండా నిరంతరం ప్రజల్లోకి ఉండాలన్నది వీరి ప్లాన్.అలా ప్రజల్లోకి వచ్చేందుకు సంక్రాంతి పండుగ రోజు వీరిద్దరూ, ముహూర్తం ఖరారు చేసుకున్నారని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే జగన్ తాను జిల్లాల పర్యటనకు వస్తానని ప్రకటించగా, కేసీఆర్ కూడా అదే తరహాలో ప్రణాళిక రూపొందిస్తున్నారట. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై ఉన్న ప్రధాన విమర్శ ఆయన ప్రజల్లోకి రారని. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ ప్రజలతో కలిసే ప్రయత్నం చేయలేదని అందుకే ఓటమిపాలయ్యారు అనేది ఒక విశ్లేషణ. ఈ మాట బయటి వాళ్ళ నుండే కాదు పార్టీలోనూ అంతర్గతంగా వినిపిస్తుండడంతో ఆయన సంక్రాంతి నుంచి ప్రజల్లోకి రాబోతున్నారు. ఇప్పటికే తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం వచ్చి ఏడాది అయ్యింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలు ప్రజామోదం పొందితే కొన్ని మాత్రం వివాదాస్పదమయ్యాయి. దానితో వాటిని బేస్ చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలనేది కేసీఆర్ ఆలోచన. పైపెచ్చు తెలంగాణలో విపక్షంగా ఃఖీం బలంగానే ఉందిగతంలో జాతీయ రాజకీయాలంటూ కేసీఆర్ చేసిన ప్రయోగం విఫలం కావడంతో కొంతకాలం పాటు రాష్ట్ర రాజకీయాలకే పరిమితమయ్యే ఆలోచనలో కేసీఆర్ ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కెసిఆర్ పై అక్కడి ప్రజల్లో ఇమేజ్ ఇప్పటికీ బలంగానే ఉంది. ఒక్కసారి కేసీఆర్ బయటకు వస్తే క్యాడర్, నాయకులు పూర్తిస్థాయిలో యాక్టివ్ అయిపోతారు. తెలంగాణ రాజకీయాల్లో కెసిఆర్ వర్సెస్ రేవంత్ ఎప్పుడూ సంచలనమే. ఏడాదికాలంగా కొంత ఇనాక్టివ్ గా ఉన్న కేసీఆర్ సంక్రాంతి నుండి ప్రజలతో మమేకమై మరోసారి తన ఫైర్ చూపించే ప్రయత్నంలో ఉన్నారు. కెసిఆర్ తో పోల్చుకుంటే ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరింత కష్టాల్లో ఉన్నారు. 2024 ఎన్నికల్లో పార్టీ ఓడిపోవడం మాట అటుంచి ఏకంగా 151 నుండి 11సీట్లకు పరిమితం అయిపోయింది వైసిపి. ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదంటూ అటు అసెంబ్లీకి జగనూ వెళ్లడంలేదు.. పార్టీ ఎమ్మెల్యేలనూ పంపడం లేదు. ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి నుండి పురంధ్రీశ్వరి గత జగన్ పాలనలో తప్పులను ఎండగడుతూ వస్తున్నారు. మరోవైపు చెల్లెలు షర్మిల ఉండనే ఉంది. మాత్రం ఛాన్స్ దొరికినా జగన్ పై ప్రశ్నలతో విరుచుకుపడుతోంది ఆమె. వీటికి తాడేపల్లి నుండి వీడియోల ద్వారా సమాధానాలు ఇవ్వడమే గాని డైరెక్ట్ గా ప్రజలతో మమేకమయ్యే పని ఇంతవరకు చేయలేదు జగన్.అటు వైసీపీ, ఇటు బీఆర్ఎస్ పార్టీల అధినాయకులు జిల్లాల పర్యటనకు వస్తుండగా నాయకులు అందుకు తగ్గ రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారట. సంక్రాంతికి గ్రామాల్లో సందడి ఉంటే, వీరి పర్యటనలతో పొలిటికల్ సందడి కూడా స్టార్ట్ కాబోతోంది. ఏదిఏమైనా రాష్ట్రాలు వేరైనప్పటికీ వీరిద్దరూ మాజీ సీఎంలు కావడం, పార్టీల అధ్యక్షులు కూడా కాగా మరి వీరి పర్యటనల ఎఫెక్ట్ ఏమేరకు ఉంటుందో వేచి చూడాలి. తెలుగు ప్రజలకు ఉండే సంక్రాంతి సెంటిమెం ట్ గురించి అందరికీ తెలిసిందే. ఆ సెంటిమెంటును పట్టుకునే కెసిఆర్ జగన్ లు ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేయబోతున్నారు. ఇద్దరూ బలమైన నేతలే.. ఇద్దరికీ ఉన్న జనాకర్షణ కూడా పెద్దదే.అయితే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఎవరి స్ట్రాటజీ వర్కౌట్ అవుతుందో తెలియాలంటే కొంత కాలం ఆగాల్సిందే..!

# రాష్ట్ర పండుగగా ప్రజాపాలన విజయోత్సవాలు

## కోరుట్ల అసెంబ్లీ ప్రజాపాలన విజయోత్సవాల కో ఆర్డినేటర్ బాస వేణుగోపాల్ యాదవ్.

**కోరుట్ల డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక )**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ జువ్వాడి నర్సింగ రావు, మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ జువ్వాడి కృష్ణా రావు, ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించి ప్రజా పాలన విజయోత్సవాలను అయిలాపూర్ లో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం నియమించిన కోరుట్ల అసెంబ్లీ ప్రజా పాలన విజయోత్సవాల కోఆర్డినేటర్ బాస వేణు గోపాల్ యాదవ ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలకడం జరిగింది.. ఈ సందర్భంగా బాస వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా చాలా సంతోషంగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, గృహ లక్ష్మి పథకం ద్వారా జీరో కరెంట్ బిల్లుల ద్వారా లబ్ది పొందుతున్నారని, పేద ప్రజలకు డబ్బు ఆదా అవుతుందని, గత ప్రభుత్వం బిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచాయని, కానీ కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందుకొని ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, 25 లక్షల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని, సన్న వడ్లకు రూపాయలు 500 బోనస్ ప్రకటించి వ్యవసాయాన్ని పండుగల చేశాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని,గల్ఫ్ దేశాలలో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల నష్ట పరిహారం కింద అందిస్తున్నారని, బిఆర్ఎస్ ఏనాడు పట్టించుకున్న సందర్భం లేదని అన్నారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అసమర్థత పాలన వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రథసారథి సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గం అన్ని వర్గాల సంక్షేమం, మరియు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా ఉంచడం ఖాయమని అన్నారు.. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిధర్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, ఐలాపూర్ ప్యాక్స్ చైర్మన్ చింతకుంట సాయి రెడ్డి, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, ఇబ్రహీంపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూడ బాపురెడ్డి, పల్లపు రాజు, జక్కుల రాజం,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి,



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నరసయ్య, కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కరిపెల్లి అజయ్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సరికెల్లా నరేష్, కోరుట్ల మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్,ఎక్స్ జెడ్పిటిసి తోటగంగాధర్, మండలంలోని పలు గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్,మరి పెల్లి జనార్ధన్,ఆర్మూర్ గంగాధర్, చిట్టిబాబు, శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి,నాగునూరి గంగాధర్,ఆవు నూరి కాశిరెడ్డి, కుర్మ తిరుపతి, గడ్డం హన్మక్క,ఎనుగందుల పద్మ,రసూల్,మహేష్,తొట్ల మహేష్, పల్లపు అశోక్,అదీబ్,పొట్ట ఉపేందర్, సందరగిరి శివ, బింగి సారం శివప్రసాద్,చిరాగ్,రాజశేఖర్,చంద్రమౌళి, గంగాధర్, బక్కన్న,సాగర్,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

## -భారత రాజ్యాంగం దేశానికి వెన్నుముక

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 6**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రం తోపాటు వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు గంభీరావుపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం తో పాటు పలువురు మాట్లాడుతూ కులం పునాదుల మీద ఒక జాతిని గాని ఒక నీతిని గాని నిర్మించలేరు మీ బానిసత్వాన్ని మీరే పోగుట్టుకోవాలి అందుకే దేవుడి మీద కానీ మేధావుల మీద కానీ ఆధారపడవద్దు స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండి బానిస భావాలు కలిగిన వ్యక్తి కన్నా స్వతంత్ర భావాలున్న బానిస వెయ్యిరెట్లు మేలు ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు రంగుల గోడలు కాదు పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరమైన మౌ' ఊరిలో (ఇప్పటి మధ్యప్రదేశ్ లో) రాంజీ మాలోజీ సాక్పాల్ భీమాబాయి దంపతులకు జన్మించాడు నేటి మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లా వారి స్వస్థలం ఆయన భారత రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, స్వాతంత్ర్యోద్యమ దళిత నాయకుడు, వృత్తి రీత్యా న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి%ౌ% ఆయన 1956 డిసెంబర్ 6న మరణించాడు ఒబామా అమెరికాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ఆయనను మార్టిన్ లూథర్ కింగ్ తో పోల్చాడు. (మార్టిన్ లూథర్ కింగ్ అమెరికాకు చెందిన ప్రముఖ ఆఫ్రికన్-అమెరికన్ పౌరహక్కుల ఉద్యమకారుడు. మానవహక్కుల పరిరక్షణా ప్రతినిధిగా, నోబెల్ శాంతి బహుమతి పొందిన గొప్ప మానవతా వాదిగా ప్రపంచం గుర్తించిన మహా మనిషి అంబేద్కర్ చేత రాజ్యాంగం రాయబడింది ఏకత్వంలో భిన్నత్వం %-% భిన్నత్వంలో ఏకత్వం'గా పరిగణించబడే లౌకిక భావాలను రక్షించాలి. దాదాపు 3వేల కులాలు 25వేల ఉప కులాలుగా మొత్తం 28వేల చీలికలుగా ఉన్న సమాజం మనది%ౌ% దీన్ని మార్చాలంటే ఇంకో అంబేద్కర్ పుట్టాలి ఇంకెవరో రావాలి అని ఎదురు చూడటం కాకుండా మనం ఏం చేయాలి మన తక్షన కర్తవ్యం ఏంమిటి అని ఆలోచించాలి దేశానికి గానీ జాతికి గానీ సంఖ్యాబలమొక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో,ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది' అంటాడు అంబేద్కర్. దీన్ని అలవర్చుకుంటూ తాత్కాలిక లాభసాటి స్వర్ధాలకు లొంగకుండా వ్యవస్థీకృత సమస్యలను సైద్ధాంతిక అవగాహనతో శాశ్వత పరిష్కారం



కోసం పాటుపడాలి. కార్మిక %-% కర్షక వర్గాలను ఏకం చేసి మద్దతును కూడగట్టకుని సమస్లను సాధించాలి%ౌ% అప్పుడే 'సమీకరించు బోధించు పోరాడు' అన్న అంబేద్కర్ నినాదానికి అర్థం చేకూర్చినవారమవుతాం. అంబేద్కర్ కు నిజమైన గౌరవాన్ని అందించిన వారమవుతాం అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రెడ్డిమల్ల రాజనర్స్ దోసల ఉపేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రాజ్ కుమార్ మండల అధ్యక్షులు లక్కం బాబు మల్యాల రాజ్వీర్ ఎగదండి స్వామి కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ఏడ బోయిన ప్రభాకర్ పిట్ల శ్రీధర్ ఎర్రోళ్ల శంకర్ దోసల వికాస్ బాబు బరిగేల అభిలాష్ దోసల సురేందర్ తుమ్మల మల్లయ్య సురేష్ స్వామి ప్రసాద్ లక్కం నాంపల్లి పిట్ల రఘు దోసల శంకర్ పిట్ల శ్రీధర్ ప్రసాద్ రమేష్ రవి నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ ఛానల్స్ అసోసియేషన్ 50 దేశాల విస్తరణ

**తుంగతుర్తి : ప్రతినిధి (తెలంగాణ పత్రిక)డిసెంబర్ 5**. హైద్రాబాద్ ఉప్పల్ రింగ్ రోడ్డు లోని సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్టు జాతీయ ప్రధాన కార్యాలయం లో పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ ముఖ్య సమావేశం నిర్వహించటం జరిగిందనీ పాత కమిటీని రద్దు చేసి అంతర్జాతీయ,జాతీయ,రాష్ట్ర, జిల్లా నూతన కమిటీల ప్రకటించిన పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్,అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి గూడెం మధు గౌడ్,అంతర్జాతీయ గౌరవ సలహాదారు గా హైద్రాబాద్ కు చెందిన సినీ హీరో,నిర్మాత,సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్టు ఛైర్మెన్, నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్,అంతర్జాతీయ గౌరవ సలహాదారు గా డిల్లీకి చెందిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఛైర్మెన్ నేమ్ సింగ్ ప్రేమి,అంతర్జాతీయ గౌరవ సలహాదారు గా లండన్ కు చెందిన ఫిల్మ్ ప్రొడక్షన్ వరల్డ్ ఫైనాన్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ శర్మ,జాతీయ ఉపాధ్యక్షులు గా సత్తిరాజు మల్లికార్జున్ రావు,జాతీయ కార్యదర్శి గా జూకంటి లక్ష్మి,రాష్ట్ర ఉపాధ్యక్షులు గా రెంటాల కరుణ కుమార్, చందాలూరి రాం కుమార్,రాష్ట్ర కార్యదర్శిగా లక్కిరెడ్డి నరసింహ రెడ్డి,రాష్ట్ర ప్రచార కార్యదర్శులు గా మహ్మద్ గఫూర్,ముత్యాల బాలకృష్ణ,నల్లగొండ జిల్లా అధ్యక్షులు గా చిరుమర్తి సైదులు,భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గా చొల్లేటీ బ్రహ్మాచారి,తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గా షేక్ జాని అధికారికంగా నియమించటం జరిగిందనీ టైగర్ పురం సంతోష్ కుమార్ మీడియాకు తెలిపారు.





# భారతరత్న.అంబేద్కర్ జీవితం నేటి తరానికి స్ఫూర్తి




**వాలిగొండ మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 6.** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య ఉద్యమకారుల ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ చౌరస్తా వద్ద ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యువత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్ అన్నారు విద్యార్థి దశ నుంచే దుర్భరమైన వివక్షను, అవమానాలను ఎదుర్కొన్న అంబేద్కర్ కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య హక్కులను అంబేద్కర్ స్ఫూర్తితో నిలబెట్టుకోవాలని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు 250 గజాల ప్లాటు 25 వేల పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య శీలం స్వామి జిల్లా సాంస్కృతిక కన్వీనర్ మల్లం వెంకటేశం మండల ఉపాధ్యక్షుడు పసుకూరి లింగస్వామి కన్నెకంటి శ్రీనివాసాచారి కదిరేని స్వామి కొండూరు సత్తయ్య దండ మల్లికార్జున్ మారగోని నరసింహ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వేములవాడ అంబేద్కర్ అభిమాన ప్రజాసంఘాల నాయకులు

వేములవాడ ,డిసెంబర్ 6.(తెలంగాణ పత్రిక):వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వేములవాడ డివిజన్ అంబేద్కర్ అభిమాన ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భౌతికంగా దూరమై 68 సంవత్సరాలు అవుతున్నప్పటికీ రాజ్యాంగం రూపకంగా నేటికీ జీవిస్తూనే ఉన్నారని, తన తుది శ్వాస వరకు దేశ ప్రజలకు రక్షణ కవచాన్ని అందించాలని లక్ష్యంగా నిరంతరం శ్రమించి దేశానికి రాజ్యాంగం అందించిన ప్రపంచ మేధావి గుర్తు చేసుకున్నారు, అంబేద్కర్ ఆశయాలను సాధించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు, మహనీయుల ఆశయాలను సాధించుకోవడమే వారికి మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, దుమ్మ ఆనంద్, గుండ థామస్, ఆవు నూరి ప్రభాకర్, జింక శ్రీధర్, గుర్రం తిరుపతి, సంటి మహేష్, మూల కిషోర్, సిరిగిరి శ్రీకాంత్, లింగంపల్లి కిరణ్, బొడ్డు రాములు, పిట్టల సతీష్, గుడిసె మనోజ్ కుమార్, న్యాత మహేష్, సంటి రాజేందర్, నేదురి శ్రీకాంత్, లక్కే రవి, లక్కే దినాకర్, మ్యాకల ప్రశాంత్, మ్యాకల రాజు తదితరులు పాల్గొన్నారు





# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల విష్కరణ, నివాళి

## -మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ



పెబ్బేరు,డిసెంబర్ 06 ( తెలంగాణ పత్రిక)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజు స్థానిక మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా పార్కులో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్పర్సన్ కర్ణ శ్రీ, వైస్ చైర్మన్ కర్రె స్వామి కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ యువజన సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు సకాలంలో అందించాలి

**ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చిన్న శంకరంపేట తెలంగాణ మోడల్ స్కూల్, కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**







**(తెలంగాణ పత్రిక )డిసెంబర్ 6** ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో మోడల్ స్కూల్, కేజీబీవీ లలో ఉన్న ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధికి అధికారులు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం చిన్న శంకరం పేటలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ మోడల్ స్కూల్, కేజీబీవీ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వంట గది, భోజన శాల, డార్మెంటరీ లను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్టోర్ రూమ్, కూరగాయల నాణ్యత, పప్పు దినుసులు, విద్యార్థినిలకు వడ్డించే ఆహారపదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థినుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 105 సంక్షేమ, రెసిడెన్షియల్, పాఠశాలలు, వసతిగృహాల్లో ,1000 అంగన్వాడి సెంటర్లు, 921 ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలుకలవని వీటన్నిటిని పట్టిష్ట పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో అదనపు కలెక్టర్, డివిజనల్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి అన్ని సంక్షేమ పాఠశాలలతో పాటు, అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక ప్రొఫార్మాలో పాఠశాలలో ఏర్పడిన సమస్యలను పొందుపరిచి ఆ నివేదికల ఆధారంగా లోటుపాట్లను సవరించుకొని విద్యార్థులకు గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందిస్తున్నామన్నారు. ఆహార పదార్థాలు , కూరగాయలు పప్పు దినుసులు, కాలం చెల్లినవి ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని, అలాంటి వస్తువులు వాడటం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో వంట ఉండే విధానంలో , వడ్డించే విధానంలో సమూల మార్పులు కనపడాలని, వంట వండిన తర్వాత ఆహార పదార్థాలను టెస్టింగ్ చేసిన తర్వాత విద్యార్థులకు వడ్డించాలని ఇలా జరిగిన పక్షంలో ఆహారంలో ఏమైనా నాణ్యత లోపిస్తే ముందుగానే గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. జిల్లాలో అన్ని సంక్షేమ పాఠశాలలు ఉన్నత పాఠశాలలు, అంగనవాడి సెంటర్లలో క్షేత్రస్థాయి పర్యటనలు మెనూ విషయంలో విద్యార్థుల ద్వారా సానుకూల స్పందన కనబడుతుందని , పరిస్థితులన్నీ చక్కదిద్దుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన మెనూ విషయంలో కూడా ఎటువంటి సమస్యలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై రెగ్యులర్ గా చెక్ అప్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయుడిలా మారి పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను కలెక్టర్ పరీక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట ఎమ్మార్వో మాన్నాన్, ఎంపీడీవో సంబంధిత ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకం విద్యుత్ వినియోగదారుల పాలిట వరం కలెక్టర్ రాహుల్ రాజ్



**(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 6** ఉమ్మడి మీద జిల్లా బ్యూరో శుక్రవారం మెదక్ పట్టణం టీఎస్ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఆరో రోజులో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గృహ జ్యోతి పథకం పథకంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1 లక్ష ,26 వేల గృహాలకు 31.36 కోట్ల వరకు గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులు వినియోగించుకున్నారని ,ఇంకను 12,000 మంది గృహ జ్యోతిలో నమోదు కావాల్సి ఉందని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు నియమించి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు 92.72 కోట్లు ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు 3.35 కోట్లు , నాయి బ్రాహ్మణులు, రజకులకు 3.22 విద్యుత్ వినియోగం ద్వారా లబ్ధి చేకూరింది అన్నారు. జిల్లాలో వందశాతం గృహ జ్యోతి పథకం అమలైందని చెప్పారు కరెంటు రైతులకు కోతలు లేకుండా. నిరంతరాయ విద్యుత్ అందించి సమృద్ధిగా పంటలు పండించడం జరిగిందని పంజాబ్, ఆంధ్రప్రదేశ్,రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రేషన్ కార్డు కలిగి కుటుంబాలకు200 యూనిట్ల వరకు జీరో బిల్లు అందిస్తున్నట్టు చెప్పారు. పేదల సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందన్నారు. రజకులకు ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకుగృహ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. జిల్లాలో 8సబ్ స్టేషన్స్ కొత్తగా రావడం జరుగుతుందని 25 కెవి, 63,160 ట్రాన్సఫార్మర్స్ లో వోల్టేజ్ నిర్మూలనకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సమావేశాలలో మాట్లాడిన విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా 500 రూపాయలకు వంటగ్యాస్, ఫ్రీ బస్ గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ ఈ పథకాల ద్వారా ఒక కుటుంబం నెలకు 10,000 ఆదాయం రాయితీపొందుతున్నారని చెప్పారు. కరెంటు కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ అందిస్తూ, విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పునరుద్ధరిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ విద్యుత్ శాఖ యొక్క సేవలు అభినందనీయమని కొనియాడారు. జిల్లాల గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో ఎస్సీ సూపరిండెంట్ డిస్కం శంకర్, డి ఈ ఆపరేషన్ మెదక్ చాన్ షరీఫ్ బాషా, తూప్రాన్ డి. ఈ ఆపరేషన్ గరుత్మంత రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వేములవాడ అంబేద్కర్ అభిమాన ప్రజాసంఘాల నాయకులు**



**వేములవాడ డిసెంబర్ 6**వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వేములవాడ డివిజన్ అంబేద్కర్ అభిమాన ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భౌతికంగా దూరమై 68 సంవత్సరాలు అవుతున్నప్పటికీ రాజ్యాంగం రూపకంగా నేటికీ జీవిస్తూనే ఉన్నారని, తనతుది శ్వాస వరకు దేశ ప్రజలకు రక్షణ కవచాన్ని అందించాలని లక్ష్యంగా నిరంతరం శ్రమించి దేశానికి రాజ్యాంగం అందించిన ప్రపంచ మేధావి గుర్తు చేసుకున్నారు, అంబేద్కర్ ఆశయాలను సాధించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు, మహనీయుల ఆశయాలను సాధించుకోవడమే వారికి మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, దుమ్మ ఆనంద్, గుండ థామస్, ఆవునూరి ప్రభాకర్, జింక శ్రీధర్, గుర్రం తిరుపతి, సంటి మహేష్, మూల కిషోర్, సిరిగిరి శ్రీకాంత్, లింగంపల్లి కిరణ్, బొడ్డు రాములు, పిట్టల సతీష్, గుడిసె మనోజ్ కుమార్, న్యాత మహేష్, సంటి రాజేందర్, నేదురి శ్రీకాంత్, లక్కే రవి, లక్కే దినాకర్, మ్యాకల ప్రశాంత్, మ్యాకల రాజు తదితరులు పాల్గొన్నారు

# అడుగుదీసి అడుగేస్తే అణచివేత...

**నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక)** జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 06–అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులుజై తెలంగాణ అంటే అరెస్టులు. జైళ్ళుఅంబేద్కర్ కు నివాళులర్పించే హక్కు కూడా లేదా..బీఆర్ఎస్ నేతలు. శ్రేణులపై కాంగ్రెస్ సర్కారు దాష్టికాలుఅరాచక చర్యలే ఇందిరమ్మ రాజ్యం ప్రత్యేకతలా. పోలీసు పాలనతో బీఆర్ఎస్ ను అడ్డుకోలేరు..సీఎం రేవంత్ రెడ్డి ఫాసిస్టు చర్యలను అడ్డుకుంటాం..మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిఅడుగుదీసి అడుగేస్తే అణచివేత అమలు చేస్తున్నారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు. మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలోనూ చిట్టినాయుడి పాలనలో జై తెలంగాణ అంటే అరెస్టులు చేసి జైళ్ళపాలు చేస్తున్నారని ఆయన శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు. అంబేద్కర్ గారి వర్ధంతి జరుపుకోవడానికి కూడా ఇన్ని ఆంక్షలా. రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించకుండా నిర్బంధించడాన్ని ప్రజాపాలన అంటారా. ఇందిరమ్మ రాజ్యమంటే ఇంతగా ప్రజలను హింసించడమా? అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతున్న రాహుల్ గాంధీ నోటి వెంట నీతులు, రేవంత్ రెడ్డి నోటివెంట బూతులు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా హక్కులను కాలరాస్తోంది. 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు పంచిన చరిత్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ది అయితే ఆ విగ్రహానికి నివాళులు అర్పించకుండా అంబేద్కర్ ప్రతిష్టను మసకబార్చే పన్నాగం రేవంత్ రెడ్డి ది అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ నేతలు, శ్రేణులను అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లకుండా చేసిన కాంగ్రెస్ సర్కారు దాష్టికాలు, అక్రమ గృహ నిర్బంధాలు, తప్పుడు కేసులు, చట్టవ్యతిరేకమైన అరెస్టులను చూసి తెలంగాణ సమాజం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అసహ్యించుకుంటున్నదని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల హౌస్ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. 'హస్తం' పాలన ప్రశ్నిస్తే లోపలేస్తం అన్నట్టుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే బాసిజం ఫాసిజం అన్నట్టుగా ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్య మంటేనే అణచివేత. అవినీతి మేత. అబద్ధాల రోత అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం




చేస్తున్నారని ఆయన అన్నారు. ఇన్ని అరాచక చర్యలే ఇందిరమ్మ రాజ్యం ప్రత్యేకతలా. అని ఆయన మండిపడ్డారు. పోలీసు పాలనతో బీఆర్ఎస్ ప్రజా ఉద్యమాన్ని అడ్డుకోలేరని ఆయన హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఫాసిస్టు చర్యలను అడ్డుకుంటామని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు

**గంభీరావుపేట మండల పశు వైద్య అధికారిగా రామంజన్ దాసు బాధ్యతలు..**



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 6** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పశు వైద్యాధికారిగా రామఅంజన్ దాస్ భాధ్యతల స్వీకరించారు అనంతరం రమంజన్ దాసు మాట్లాడుతూ మండలంలోని పశు రైతు సోదరులకు అందుబాటులో ఉంటాను మండల పశువు రైతులందరూ నాకు సహకరించాలని కోరుతున్నాను అని అన్నారు

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్టు

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 6** ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సర్వే నిర్వహణ అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం. మెదక్ కలెక్టరేట్ నుండి, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఈడియం సందీప్ ఇతర మండలాల ఎంపీడీవోలతో సెల్ కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూనిరుపేద మహిళలు, వితంతువులు, దివ్యంగులు, వ్యవసాయ కూలీలు, ట్రాన్స్ జెండర్లకు, గిరిజన, దళిత కుటుంబాల వారికి ఇళ్ల మంజూరీలో ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అర్హులైన వారినే లబ్దిదారులుగా ఎంపిక చేసేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సర్వే యాప్ ద్వారా ఎంపిక చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో అధికారులతో కూడిన బృందాలు పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా సర్వే నిర్వహణ ముమ్మరంగ కొనసాగుతుందని గడువు తేదీలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వలన ఆదేశించారు.. కనీసం 400 చదరపు అడుగుల స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకునేలా, ఒక్కో ఇంటికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల చొప్పున నిధులను లబ్దిదారుల ఖాతాలలో నాలుగు విడతలుగా జమ చేస్తుందని అన్నారు. పేద కుటుంబాల వారికి సైతం సామాజిక గౌరవం కల్పిస్తూ వారి సొంతింటి కలను సాకారం చేయాలనే ఉదాత్తమమైన ఆశయంతో ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవంతంగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి...

**- విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అసిస్టెంట్ మేనేజర్ దినేష్**



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక):** విద్యార్థులు కష్టపడి కాకుండా చదువుపై ఇష్టంతో చదివితేనే విజయం సాధిస్తారని బైంసా బ్రాంచ్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అసిస్టెంట్ మేనేజర్ బర్కుంట దినేష్ అన్నారు. శుక్రవారం లోకేష్వరం మండలం పిప్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వేచ్ఛ వాతావరణంలో ఒత్తిడి లేని విద్యను అభ్యసిస్తున్నారని తద్వారా భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి సమ సమాజ అభ్యున్నతికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో అందరూ 100% ఫలితాలను సాధించి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషిచేయాలని మరియు సమాజంలో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని కలగజేయాలని కోరారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుతుంటారు కాబట్టి వారికి స్టడీ మెటీరియల్ను ఉచితంగా అందజేయాలనే ఆలోచన రావటం గొప్ప విషయమని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అసిస్టెంట్ మేనేజర్ దినేష్ ను అభినందిస్తూ ఆయనలాగే విద్యార్థులు కూడా ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కొండూరి రవీందర్ రావు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 6** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఆయన వెంట మాజీ జెడ్పిటిసి కోమిరిశెట్టి విజయ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్ తోపాటు ఇతరులు పాల్గొన్నారు



# మాజీ మంత్రులు హరీష్ రావు,జగదీష్ రెడ్డి ల అక్రమ అరెస్టు ను ఖండిస్తున్నాం

**తుంగతుర్తి: ప్రతినిధి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 6.** తాటికొండ సీతయ్య శుక్రవారం రోజున బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ. రాష్ట్రం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్బంధ పాలన కొనసాగిస్తుందని. పోలీసులను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులు. మాజీ మంత్రివర్యులు. జగదీష్ రెడ్డి. హరీష్ రావులను అక్రమ అరెస్ట్ చేసి. వేరు. వేరు స్టేషన్ లలో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్ర సాధన లో కెసిఆర్ అడుగు జాడలో నడిచి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఒక ఎమ్మెల్యే మీద అక్రమ కేసు పెడితే వారిని పరామర్శించడానికి సంఘీభావంగా వారింటికి వెళుతున్న మాజీ మంత్రులు. ఎమ్మెల్యేలు. ఎమ్మెల్సీలు సహచర ఉద్యమ నాయకులు వెళుతుంటే వారిని అరెస్ట్ చేయడమనేది ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమేనని అన్నారు. ఈ సమావేశం మాజీ సర్పంచ్ లు యాకోనాయక్, కుంటపల్లి సుధాకర్,రవినాయక్. పాల్గొన్నారు.



# గులాబీ "గుబాళించేనా"..!?

**- మండల ఏర్పాటు సాధకులు ఎక్కడ..!?**
**- మండలం ఇచ్చిన పార్టీకి ప్రజలు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేరా..!?- క్యాడర్ ని కాపాడే లీడర్ ఎవరు.!?**
**సీనియర్లంతా "స్క్రిప్ట్" రాస్తున్నారా.!?**
**- గులాబీల "గుంపు" వ్యూహంతో ఉందా..!?**
**వలసల ప్రభావం పార్టీ పై ఉందా..!?**

కుకునూరుపల్లి, డిసెంబర్ 06,(తెలంగాణ పత్రిక): ఒకప్పుడు కుకునూరుపల్లి మేజర్ గ్రామపంచాయతీ గ్రామం, నేడు కుకునూరుపల్లి మండల కేంద్రగా ఏర్పడింది. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం మేజర్ గ్రామ పంచాయతీగా ఉండబడే ఈ గ్రామం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ఇటీవల నూతన మండల కేంద్రంగా ఏర్పడింది.

**- మండల ఏర్పాటు సాధకులు ఎక్కడ..!?**

"అడగందే అమ్మ అయినా అన్నం పెట్టదు" అన్న నానుడి తెలంగాణ ప్రాంతంలో ఉంది. అలాంటి పరిణామాలే ఈ మండలం ఏర్పాటు ప్రక్రియలో చోటు చేసుకున్నాయి. కుకునూరుపల్లి మండలం ఏర్పాటు అనేది ఇక్కడి ప్రజల చిరకాల వాంచ. ప్రజల ఆకాంక్షల మేరకు ఇక్కడి నాయకులు కొందరు ఆనాటి సిఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లి మండల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. మండలం ఏర్పాటు కోసం అన్ని గ్రామాల ప్రజలు, వివిధ సంఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు తమ నిరసనను ప్రభుత్వానికి తెలిసేలా చేసారు. ఇది ఒక్కరి చొరవతో ఏర్పాటు ఐన మండలం కాదు. ఎవరు కూడా తమ వ్యక్తిగత ఖాతాలో వేస్కునే ప్రయత్నం చేసిన అది పొరపాటే అవుతుంది. అందులో కీలక పాత్ర పోషించిన నాయకులు కొందరు ఇప్పటికి కూడా బిఆర్ఎస్ పార్టీని పట్టుకొని ఉండడం విశేషం. మండల ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, ఆనాటి మంత్రి హరీష్ రావుకి అనుంగు అనుచరులుగా ఉన్న వ్యక్తులు పార్టీ ఓటమితో పెద్దగా కనిపించడంలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం గతంలో రవాణా సౌకర్యం లేని కొండపాక మండలానికి వెళ్తుండేవారు. అలాంటి సుదీర్ఘ కాలం సమస్యను నాటి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఆ నాయకులను ఈ మండల ప్రజలు గుర్తు చేసుకోవడం చిత్తశుద్ధితో నాయకులు ప్రజలకు చేసే సేవను సూచించే తార్కణం.

**- క్యాడర్ ని కాపాడే లీడర్ ఎవరు.!?**

కుకునూరుపల్లి మండలం ఏర్పడ్డాక మండలంలో ఉన్న అన్ని పార్టీలు మండల కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. ఉద్యమ పార్టీ, పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ హయాంలో మండలం ఏర్పాటుకు కృషి చేసిన పార్టీకి మండల కమిటీ లేకపోవడంతో ఇతర పార్టీల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. పక్క మండల నాయకుల ఆధ్వర్యంలోనే ఇక్కడి పార్టీ వ్యవహారాలు కొనసాగడంతో కార్యకర్తలు నిరుత్సాహ పడుతున్నారు. రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న తరుణంలో మండల పార్టీ కమిటీ ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలు అభిప్రాయడుతున్నారు. మండలంలో సీనియర్లుగా ఉన్న నాయకులు నూతన మండల కమిటీ ఏర్పాటుకు ఎలాంటి చొరవ చూపుతారో, మండలం పార్టీ బాధ్యతలు మోసే నాయకుడు ఎవరో భవిష్యత్తులో బిఆర్ఎస్ నాయకుల నిర్ణయమే సమాధానం చెప్పాలి.

**- సీనియర్లంతా "స్క్రిప్ట్ "రాస్తున్నారా..!?**

ఉమ్మడి కొండపాక మండలంలో ఉన్న కుకునూరుపల్లి నూతన మండలంగా ఏర్పడింది, ఐనా బిఆర్ఎస్ పార్టీకి ఈ ప్రాంతంలో నాయకుల, కార్యకర్తల కొదవ లేదు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసింది. ఇక్కడి శాసనసభ్యుడు, నాటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ కావడం గమనార్హం. అధికారంలో ఉన్నప్పుడు ఒక వెలుగు వెలిగిన సీనియర్లను పార్టీ ఓటమి నిరాశపర్చింది. ఎంపీటీసీగా, ఎన్ ఆర్ఈజీఎస్ నామినేటెడ్ పదవిలో పనిచేస్తూ, బిఆర్ఎస్ మహిళా నాయకురాలుగా ఉన్న కోల సద్గుణ అధికారంలో ఉన్నప్పుడు ఆనాటి మంత్రి హరీష్ రావు సహకారంతో పేద ప్రజలకు వైద్య సేవలు అందించే క్రమంలో చాలా కృషి చేసారు. సిఎంఆర్ఎఫ్ చెక్కుల వ్యవహారంలో నిరంతరం శ్రమించి, పేద ప్రజలకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులకు పంపి వైద్యం చేయించడంలో కృతకృత్యులు అయ్యారు. మరో సీనియర్ నాయకుడు దేవిరవీందర్ దళిత ఉద్యమాలతో రాజకీయాలలోకి వచ్చి, పేద ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో వైస్ఎంపీపీగా కీలకంగా వ్యవహరించి ప్రజా సమస్యల పరిష్కారంలో కృషి చేశారు. హరీష్ రావుకి సన్నిహితంగా ఉండే వీరిద్దరూ పార్టీ ఓటమితో పెద్దగా ప్రజల్లోకి వెళ్లడం లేదు. రాజకీయంగా వీరు సైలెంట్ అయ్యారని కొందరు అంటుంటే, లేదు రానున్న స్థానిక ఎన్నికలకు సంబందించి "స్క్రిప్ట్" రెడీ చేస్తున్నారని వీరికి సన్నిహితంగా ఉండే కొందరు అంటున్నారు. వీరు ఎలాంటి స్క్రిప్ట్ తో ముందుకు వస్తున్నారో తెలియాలంటే మరి కొన్నిరోజులు వేచి చూడాల్సిందే.

**- గులాబీల "గుంపు "వ్యూహంతో ఉందా.!? వలసల ప్రభావం పార్టీపై ఉందా.!?**

పార్టీని నాయకులు వదులుకోవడం సహజం, కానీ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని చెప్పుకోవడానికి కుకునూరుపల్లి మండల బిఆర్ఎస్ "బలగమే" ప్రత్యక్ష సాక్ష్యం. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హంగు, ఆర్భాటం చేసిన నాయకులు కొందరు పార్టీ ఓటమి అనంతరం పార్టీ ఫిరాయించారు. స్వరాష్ట్రంలో జరిగిన తొలి పంచాయతీ ఎన్నికల్లో పార్టీ పేరుతో గెలిచి, ఐదేళ్లు ఒక వెలుగు వెలిగి పార్టీ ఫిరాయించారని కార్యకర్తలు, ప్రజలు చర్చించుకుంటున్నారు . నాయకులు వెళ్లినంత మాత్రాన కార్యకర్తలు పార్టీ మారరన్న దానికి ఇక్కడ బిఆరెస్ పార్టీకి ఉన్న కార్యకర్తల బలమే నిదర్శనం. రానున్న ఎన్నికల్లో ఈ పార్టీపై ఏ పార్టీ కూడా పోటీ కాదని మరొక్కసారి తమ బలాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో చూపడానికి కార్యకర్తలు రంగం సిద్ధం చేసుకున్నట్టు కనిపిస్తుంది. ఈ పార్టీలో ఉన్న నాయకులకు అంగ, అర్ధ బలాలు కూడా తక్కువేమీలేవు. అధికారం అనుభవించిన వారు పార్టీని వదిలి వెళ్లినా ఇప్పుడున్న నాయకులు పార్టీపై ఉన్న ప్రేమతో అలాగే పార్టీలో కొనసాగుతున్నారు. నాయకులు పార్టీని వదిలి వెళ్లడం సహజమని, వారు పోతే నాయకులను తిరిగి ఎలా తయారు చేయాలో ఉద్యమ పార్టీకి తెలుసని పార్టీ కార్యకర్తలు బాహాటంగానే చెపుతున్నారు. వలసల ప్రభావం ఈ పార్టీపై పెద్దగా లేనట్టుగా కనిపిస్తుందన్న వాదన వినిపిస్తుంది.




**- మండలం ఏర్పాటు చేసిన పార్టీకి ప్రజలు రిటర్న్ గిఫ్ట్ ఇస్తారా.!?**

బిఆర్ఎస్ హయాంలో కుకునూరుపల్లి మండలంను ఏర్పాటు చేసినా.. ఇక్కడి ప్రజలు రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ స్థానాన్ని బిఆర్ఎస్ కు కట్టబెడతారా.. లేదా అన్న ప్రశ్న కూడా ఉత్పన్నం అవుతుంది. రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పట్ల కృతజ్ఞత చూపెట్టుకుంటారా లేదా అనేది చూడాలి. ఇక్కడ పార్టీ బలంగా ఉంది, అయితే ఇక్కడ చాలా మంది పెద్ద నాయకులు ఉన్నా కారు పార్టీని నడిపే డ్రైవర్ లేడు. ఒకవేళ కారు పార్టీ లీడర్లు ఏకతాటిపై వచ్చి మండల కమిటీని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తే మాత్రం, బలం లేని అధికార పార్టీకి గడ్డు పరిస్థితిలు తప్పవు అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. బిఆర్ఎస్ భవిష్యత్ కార్యాచరణ కాలమే నిర్ణయం చేయాలి.

# కామారెడ్డి అభివృద్ధికి 27 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించాను

**- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6:కామారెడ్డి అభివృద్ధికి 27 కోట్ల రూపాయల నిధులను ముఖ్యమంత్రి తో ప్రత్యేకంగా మాట్లాడి మంజూరు చేయించాను అని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియం ఆధునీకరణ కోసం 8 కోట్ల రూపాయలు, పట్టణ అభివృద్ధి కోసం టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 12 కోట్లు, ప్రత్యేకంగా టి యు ఎఫ్ ఐ డి సి 3.5. కోట్లు రూపాయలు. గ్రామీణ అభివృద్ధి కొరకు 4.50 కోట్లుఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు సీసీ రోడ్ల గురించి మంజూరు చేయించడం జరిగిందన్నారు. నేను మాటలతో అభివృద్ధి చేయను చేతలతో అభివృద్ధి చేసి చూపిస్తా అని, రాష్ట్ర ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు.మరో 50,000 ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా మా ప్రభుత్వం ఉందన్నారు. బిజెపి నాయకులు మాటలు చెబుతారు గాని అభివృద్ధి చేయరన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఎన్ని ఇచ్చాడు, ప్రతి ఖాతాలో 15 లక్షలు నల్లధనం వేస్తానని ఎంతమందికి వేశాడు, దేశాన్ని దోపిడీ చేసి పారిపోయిన ఎగవేత దారులను దేశానికి తిరిగి తెప్పిస్తానని ఎంతమందిని తీసుకొచ్చావు, దేశాన్ని దోచి ఆదాని, అంబానీలకు పెడుతున్నావ్ అన్నారు. ప్రపంచం మొత్తం అదాని డిఫాల్టర్ అంటుంటే నీవు నోరు ఎందుకు మెదపడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రాన్నిగా మార్చి 8 లక్షల కోట్లు అప్పు చేశారు. ఈ రోజు రైతులకు రుణమాఫీ కాలేదు అంటూ గగ్గోలు పెడుతున్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాల్లో రుణమాఫీ ఎంత చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేసి 21వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేసాం మిగతా వారికి చేయడం జరుగుతుందన్నారు. సంక్రాంతి కి రైతు భరోసా కూడా అందజేస్తాం అని, ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లును సాంక్షన్ చేసిందని, రాష్ట్రం మొత్తం 25 లక్షల నిరుపేదలకు ఇల్లు అందిస్తున్నము అన్నారు. అందుకోసం 12వేల 500 కోట్లు నిధులు విడుదల చేస్తున్నాం అని పేర్కొన్నారు. దానికోసం ప్రత్యేకమైన యాప్ ను విడుదల చేయడం జరుగుతుందని, అర్హులైన అందరూ దాంట్లోనే అప్లై చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, ఆరు గ్యారెంటీల్లో అన్ని అమలు చేసాం, ఎన్నికల్లో హామీ ఇచ్చిన దానికంటే ఎక్కువగానే అమలు చేసాం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, బిబిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐరని సందీప్, గంగాధర్, భూమా గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు



**గజ్వేల్ ప్రతినిధి, డిసెంబర్ 06, (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, గజ్వేల్ మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య దళిత సంఘాల నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు తదితరులున్నారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశంలోని అన్ని వర్గాలకు మేలుచేసిందని ప్రశంసించారు.

# అంబేద్కర్ మన స్ఫూర్తి ప్రదాత

**- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**

**తొగుట, డిసెంబర్ 06, (తెలంగాణ పత్రిక):**ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాతగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిలిచిపోయారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా తొగుటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప విజ్ఞాని అని, ఎన్నో గ్రంధాలను చదివారని, ప్రపంచలోని రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, భారత దేశానికి సరిపడా రాజ్యాంగం నిర్మించడం జరిగిందన్నారు. మహానీయుడు అంబేద్కర్ ను దేశ విదేశాల్లో స్మరించుకోవడం జరుగుతుందని, అతన్ని ఒక కులానికి, మతానికి సంబంధం లేకుండా భావి తరానికి స్ఫూర్తి ప్రదాతగా భావించాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికి ఆదర్శంగా తెలంగాణను ముందు వరుసలో నిలపడం జరిగిందన్నారు. చిన్న రాష్టాల ఏర్పాటు అంశాన్ని రాజ్యాంగం లో పొందు పరచడం మూలంగానే, నేడు మనం స్వరాష్టాన్ని సాకారం చేసుకోవడం జరిగిందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో సీఎం కేసీఆర్ గారు సచివాలయం కు అంబేద్కర్ నామకరణం చేయడం జరిగిందన్నారు. పార్లమెంటు కు సైతం అంబేద్కర్ పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై, నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రశ్నించే అంబేద్కర్ స్ఫూర్తికి, రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కలిగిస్తున్నరన్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, నందారం నరేందర్ గౌడ్, పబ్బతి వెంకట్ రెడ్డి, మంగ యాదగిరి, బోయిని శ్రీనివాస్, సురేష్ గౌడ్, అల్వాల రాజిరెడ్డి, స్వామి రెడ్డి, మాదాసు అరుణ్ కుమార్, పులిగారి శివయ్య, నరేష్ కుమార్, నరేందర్, జహంగీర్, స్వామి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వెంకట్రావుపేటలో సైతం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళి అర్పించారు.



# సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**గంగాధర తెలంగాణ పత్రిక డిసెంబర్ 6:**గంగాధర మండలం సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ రోజు ఎంపీడీఓ కార్యాలయం ముందు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలియజేయడం జరిగింది.సర్పంచుల జేఏసి జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం(సాగర్).మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక సర్పంచులు అప్పుల పాలయ్యారు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అప్పులు తీర్చలేక కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు సర్పంచులు అప్పుల్లో ఉన్నారు మేము గెలిస్తే పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామి ఇచ్చారు ముఖ్యమంత్రి అయి సంవత్సరం గడుస్తున్న ఇప్పటి వరకు సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.శాంతియుతంగా బిల్లులు ఇవ్వాలని అడిగితే అరెస్ట్ లు చేసి ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.ప్రభుత్వం పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని లేకుంటే రాబోయే రోజుల్లో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చించారు. ఈ నెల 9న,సోమవారం నుండి కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్షలు చేపడతామని అధిక సంఖ్యలో జిల్లాలోని సర్పంచులు పాల్గొని విజయంతం చేయాలని కోరారు.అనంతరం ఎంపీడీఓ దమ్మని రాము కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జేఏసి గౌరవ అధ్యక్షుడు మెచినేని నవీన్ రావు.మడ్లపెల్లి గంగాధర్. ఎండి నజీర్.వేముల దామోదర్.రామిడి సురేందర్.వడ్లూరి ఆదిమల్లు.రెండ్ల శ్రీనివాస్.బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి.అముదాల రమణరెడ్డి.రాసూరి మల్లేశం. కొంకటి శంకర్. పొట్టాల కనుకయ్య.తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రంలో దుర్యోధన పాలన సాగుతుంది!

**- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్**

**చిన్నకోడూర్/సిద్దిపేట, డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్రాన్ని నిర్బంధపు ధృతరాష్ట్ర దుర్యోధన పాలనగా సీఎం రేవంత్ రెడ్డి మార్చాడని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పిఎసిఎసి చెర్మాన్ ములకల కనకరాజు, వైస్ యంపిపి కీసరి పాపయ్యలతో కలసి క ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి అయిననాటి నుండి అక్రమ అరెస్టులు నిర్బంధపు కాండ కొనసాగిస్తున్నాడని ప్రజల శ్రేయస్సును గాలికి వదిలి కేవలం ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ పైన, ఆ పార్టీ అధినాయకుల పైన ముఖ్యంగా హరీష్ రావు పైన కక్ష సాధింపు చర్యలు చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డికి ఓట్లు వేసి మోసపోయామని కాంగ్రెస్ ముసుగులో ఉన్న తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని గ్రహించలేకపోయామని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల గొంతుక హరీష్ రావు రెండు రోజుల నుండి అక్రమంగా నిర్బంధిస్తున్నారని నిన్న అక్రమా అరెస్ట్ నేడు హౌస్ అరెస్ట్ చేస్తూ గొంతు నొక్కాలని చూస్తున్నాడని మండిపడ్డారు. ఇది సరైనది కాదని రేవంత్ రెడ్డి పంత మార్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గురుకుల విద్యార్థుల పైన దృష్టి పెట్టి పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు.



# పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్06(తెలంగాణ పత్రిక):**దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం బేగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ దేవాలయంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో శుక్రవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్,నాయకులు బాల్తే వెంకటేశం, పద్మారెడ్డి, సురేందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం సభ్యులు పంజా రవి, మహేందర్, బాబు, భూపాల్ రెడ్డి, షేర్ పల్లి స్వామి,నరేష్, చందు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆలోచన విధానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకం: ఎస్.కె సాబీర్ పాషా

## రామవరం అంబేద్కర్ భవన్లో ఘనంగా 68వ వర్ధంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక కొత్తగూడెం:** భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రం రామవరం పట్టణంలోని మాదిగ సంక్షేమ సంఘం(అంబేద్కర్ భవన్) ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా నాయకులు సావిటి స్వామి అధ్యక్షత వహించగా అంబేద్కర్ చిత్రపటానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కె సాబీర్ పాషా పూలమాల తో ఘన నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సాబీర్ పాషా మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ప్రపంచానికి, భారత దేశానికి స్ఫూర్తిదాయకమని ఆయన రచించిన భారత రాజ్యాంగం లోని సెక్యులరిజం ని మనందరం కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిసెంబర్ 6, 1956 లో మరణించడం జరిగిందని ఆయన మరణం యావత్ భారతదేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లకు తీరని లోటు అని అన్నారు. అనంతరం సాబీర్ పాషా ను సంఘ సభ్యులు ఘనంగా శాలువా తో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్, జిల్లా నాయకులు మాటేటి గోపాల్, మాతాంగి లింగయ్య, గంటాడి కోటేశ్వరరావు, కూరగాయల శ్రీనివాస్, కొత్తూరు మదనయ్య, కంపెల్లి దుర్గయ్య, చెనిగారపు కుమారస్వామి, సిద్ధల రవి, కొత్తూరు చుక్కయ్య, మాటేటి అంజయ్య, చాట్ల రామారావు,కొత్తూరు రవి, గొర్రె బాబురావు, మద్దికుంట గణేష్, ఇల్లందుల పోచయ్య, ఆవులూరి చంద్రయ్య, జంగం కృష్ణ, పెరిక కిరణ్, నమిల్ల మధు,కె నర్సయ్య,నమిల్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం రూపంలో అంబేద్కర్ జీవించే ఉంటాడు...

## -మాల మహానాడు ఆధ్వర్యంలో నివాళులు





**నంగునూరు, డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక):** భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రూపంలో జీవించే ఉంటాడని మాల మహానాడు సిద్దిపేట జిల్లా కన్వీనర్లు బాల పోచయ్య , అల్లిబిల్లి నర్సింగరావు అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతిని నంగునూరు మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా కన్వీనర్లు బాల పోచయ్య , అల్లిబిల్లి నర్సింగరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు మరణం లేదని, రాజ్యాంగం రూపంలో ఎప్పటికి జీవించి ఉంటాడు అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేశారని చెప్పారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా మాల మహానాడు నడుస్తుందని చెప్పారు. మాల మహానాడు మండల అధ్యక్షుడు దాసరి రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమ న్యాయ ఆలోచన విధానమే తమకు ఆదర్శం అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ఎల్లవేళలా కృషి చేస్తామని, భారత రాజ్యాంగము వర్ధిల్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బడే రాజయ్య, సోషల్ మీడియా నంగునూరు అధ్యక్షుడు రాగుల కృష్ణ, రావుల రాజన్న, పులి రవి, ఎండి ఇమ్రాన్, జెల్ల మహేందర్, నీల రాకేష్, సాయి శ్యామ్, బడే సాంబయ్య, వెంకన్న, బోజు రమేష్, బడే ప్రశాంత్, బడే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

## - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కర్రోల్ల నవజీవన్
## - బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు గ్రహీత కర్రోల్ల అన్నమ్మ



**చేర్యాల ప్రతినిధి, డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కర్రోల్ల నవజీవన్, బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు గ్రహీత కర్రోల్ల అన్నమ్మ కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అన్నమ్మ నవజీవన్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్" గా గుర్తించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూమ్ గార్డ్ రైసింగ్ డే వేడుకలు




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6:** జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూంగార్డ్ రైసింగ్ డే వేడుకల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి పాల్గొని హెూంగార్డులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హెూమ్ గార్డు సంస్థ యందు జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ సేవలు చేసినందులకు గాను ప్రశంసా పత్రములు ఇచ్చి ప్రశంసించరు. ఈ సందర్భంగా జిల్లా ఎఆర్ డిఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డ్స్ పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ... హెూంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ , చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలు నిబద్ధతతో నిర్వహించారని అన్నారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హెూంగార్డుల సంక్షేమానికి జిల్లా యస్ పి సూచనలు, సలహాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు మహేష్ , చంద్రశేకర్, జిల్లాలోని వివిద పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిసున్న హెూమ్ గార్డ్ లు పాల్గొన్నారు.

# కారు బోల్తా బాలుడి మృతి...ఒకరికి గాయాలు....






**నంగునూరు, డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక):** కారు అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడడంతో కారులో ప్రయాణిస్తున్న బాలుడు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ శివారులో జరిగింది. హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ కు చెందిన శివరాత్రి రంజిత్ తో పాటు కారులో శివరాత్రి శివ చరణ్ (10) హుస్నాబాద్ నుండి సిద్దిపేట కు ఏపీ09 సీ ఎన్ 2303 నంబర్ గల కారులో వస్తున్న క్రమంలో బద్దిపడగ శివారులో మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొలాలు లో బోల్తా పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న శివరాత్రి శివ చరణ్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో 108కు ఫోన్ చేయడంతో అందుబాటులో ఉన్న హుస్నాబాద్ 108 అంబులెన్స్ లో టెక్నీషియన్ రాజు ప్రథమ చికిత్స నిర్వహించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స చేస్తున్న క్రమంలో శివ చరణ్ మృతి చెందినట్లు తెలిపారు. కారులో శివ చరణ్ తో పాటు బాబాయి రంజిత్ కారు నడుపుతూ ప్రయాణిస్తుండగా రంజిత్ కు గాయాలైనట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు

## డీఈఓ ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి పాఠశాలలను ఆకస్మిక తనిఖీ







**నంగునూరు, డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక):** విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని హుస్నేన్ నగర్, బీసీకాలనీ, ఘనపురం ప్రాథమిక పాఠశాలలు, కొండంరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధన తీరును తనిఖీ చేశారు. విద్యార్థులు చదవడం రాయడం వంటి అంశాలను నేరుగా పరిశీలించారు. ఘనపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని అన్నారు, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించి ఎటువంటి అవాంతరాలు లేకుండా చూడాలని ఆదేశించారు. తాజా కూరగాయలతో పౌష్టికాహారం కలిగిన భోజనం పెట్టాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి రుచికరమైన వంటలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల సముదాయ (కాంప్లెక్స్) ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగన్ని కాపాడుకుందాం

## కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున



**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 06:** మనువాదులు నిమ్న జాతులకు రక్షణ కల్పించే భారత రాజ్యాంగన్ని నిర్వీర్యం చేసే కుట్రలనుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందమని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. నల్గొండ లోని స్థానిక భాస్కర్ టాకీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికీ పూలమాలంకరణ చేయడం జరిగింది. ఈ సందర్బంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతు స్వాత్రంత్ర%శీ% వచ్చి 76 ఏండ్లు దాటినా నేటికీ రాజ్యంగా ఫలాలు దళిత గిరిజిన నిమ్న జాతులకు అందలేదని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేసిందని రిజర్వేషన్ లేకుండా చేసిందని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ కల్పించుటకు ఉద్యమాలు చేయాలన్నారు. దళితులపైన దాడులు అత్యాచారాలు పెరిగి పోయాయాని ఆవేదనా వ్యక్తం చేశారు. సామజిక ఉద్యమాలలో ప్రజలు ప్రజాతంత్ర వదులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ నాయకులు పోలె సత్యనారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడి మృతి



**కొండపాక, డిసెంబర్ 6, (తెలంగాణ పత్రిక):** ఉరివేసుకొని ఓ యువకుడు మృతిచెందాడు. వివరాలు ఇలా వున్నాయి. కొండపాక మండలం సిర్సినగండ్ల గ్రామానికి చెందిన చెంది భాను (22) ) అనే యువకుడు గత మూడు నెలల నుండి ఏమి పని చేయకుండా తిరుగుతూ డబ్బుల కోసం తన తల్లిదండ్రులను ఇబ్బంది పెడుచున్నాడు. వారి ఆర్థిక స్థోమత బాగలేక మృతుని తల్లిదండ్రులు చెంది భూమయ్య, యాదవ్వలు తన కూతురు కార్తీక (18)ని మేనరికానికి ఇచ్చి పెళ్లి చేయడానికి నిర్ణయించినారు. అందుకు భాను చెల్లెలును మేనరికానికి ఇవ్వవద్దనీ విభేదిస్తూ ఇంట్లో గొడవలు చేస్తుండడంతో సర్దిచెప్పిన వినలేదు లేదు. ఈ క్రమంలో గురువారం తల్లిదండ్రులు, చెల్లె కూలిపనికి వెళ్ళగా భాను ఇంటి వద్దే ఉన్నాడు. కూలిపని ముగించుకొని ఇంటికి వచ్చేసరికి ఇంట్లో చీరతో ఉరి వేసుకోని చనిపోయినాడు. మృతుడి తల్లి యాదవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక



**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్06(తెలంగాణ పత్రిక):** దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల మాజీ ఎంపీపీ, దుబ్బాక మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి కుమారునీ వివాహ వేడుకలో కామారెడ్డిలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నార్సింగి మాజీ జెడ్పిటిసి మల్లేశం గౌడ్, సంఘం ప్రభాకర్, మహేందర్ గౌడ్, మాజి కో ఆప్షన్ సభ్యులు హైమద్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

## - రాజ్యాంగం వల్లనే సమాన హక్కులు కల్పించబడినవి



**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్06(తెలంగాణ పత్రిక):** ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతిని శుక్రవారం దుబ్బాక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశానికి చేసినటువంటి సేవలను, ఆయన ఆలోచన విధానాన్ని, భారత రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరి జీవితంలో మార్పు కారణం డా.అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ జి.కనకరాజు, స్టాఫ్ వెంకట వెంకట రమణ , పీరాజి ,రాజు మరియు స్టాఫ్ , విద్యార్థి , విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా టీచర్ కొలువు ఎంపిక ప్రియాంక సన్మానించిన నాయకులు



**జహీరాబాద్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 06** నూతనంగా టీచర్ జాబ్ వచ్చిన సందర్భంగా శంశోద్దీన్ పూర్ సంఘం తరపున షాపూర్ పాస్టర్ ప్రభాకర్ కూతురు ప్రియాంక కి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో శంశోద్దీన్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ప్రకాష్ నల్లంపల్లి సొసైటీ డైరెక్టర్ సుభాష్ , మాల మహానాడు సంఘం సభ్యులు సంగమేశ్, సుభాష్, నర్సింలు, డీలర్ రవి ,నాయకులు డేవిడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ విద్యార్థి ముచ్చ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధన్



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6:** భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించరు. ఈ కార్యక్రమంలో బివిఎం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, బాంసేపు రాష్ట్ర నాయకులు దుబాసి నరేందర్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు గంగారం తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన కౌన్సిలర్ గోలి మహేశ్



వేములవాడ,డిసెంబర్06తెలంగాణ దినపత్రికవేములవాడ పట్టణానికి చెందిన 27వ వార్డు కౌన్సిలర్ గోలి మహేశ్ ఏకంగా 35 సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. చిన్ననాటి నుండే ఎదుటివారికి కష్టం వస్తే తోడుగా నిలిచే మనస్తత్వం.. చాలామందికి రక్తదానం చేసి ప్రాణదాతగా పేరు తెచ్చుకున్నారు. 2010 సంవత్సరం నుంచి 2024 వరకు 35 సార్లు ఏ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి ఇతరుల ప్రాణం కాపాడి ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి సామూహిక అభిషేకాలు

### - 23 వ రోజుకు చేరుకున్న అన్నప్రసాద కార్యక్రమం

నర్సంపేట డిసెంబర్ 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామికి ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా సాముహిక అభిషేకాలు నిర్వహించారు.శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా దేవాలయంలో అభిషేకం,పడిపూజ దాత వంగేటి పద్మావతి గోవర్ధన్ అయ్యప్పస్వామికి అష్టభిషేకాలు చేశారు.దాత గోవర్ధన్ గుప్తా సూచన మేరకు ఆలయ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా హాజరైన మాలదారులు,భక్తులు,మహిళలతో అభిషేకాలు చేయడానికి ప్రకటించడంతో సామూహిక అష్టాభిషేకాలు కన్నుల పండుగగా చేపట్టారు.ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా ఆలయ ట్రస్టు బాధ్యులు దాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల పూజల మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న మహా అన్నప్రసాద కార్యక్రమం శుక్రవారం నాటికి 23 వ రోజుకు చేరుకున్నది.కాగా అన్నప్రసాద దాతలుగా వంగేటి పద్మావతి గోవర్ధన్,మట్టపల్లి అమృతమ్మ జగ్గారావు,జంగాల పద్మ విశ్వనాధం, భూక్య రజిత రమేష్,బగ్గి అనూష రాజు, బానోతు అనూష రవి లు ఉన్నారు.అయ్యప్పస్వామికి అభిషేకాలు జరుగుతున్న నేపథ్యంలో బజన మండలి బాధ్యులు మంచోజు కళ్యాణరాముడు,సురేష్ ఆధ్వర్యంలో ఆలపించిన అయ్యప్పస్వామి భజనలు భక్తులను,మాలాదారులను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,ఆర్గనైజింగ్ సెక్రటరీలు,శ్రీరాముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ వజినపెల్లి శ్రీనివాస్,ముఖ్య సలహాదారులు మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య,భూపతి లక్ష్మీనారాయణలు,ఆకుల ప్రభాకర్,దొడ్డ వేణు,మల్యాల రాజు,సింగిరికొండ వేణుగోపాల్,రావుల సతీష్,పిన్నం రామనాథం,ఇరుకుల వీరలింగం,శ్రీరాముల కార్తీక్,ప్రచార కమిటీ



బాధ్యులు భీరం నాగిరెడ్డి,రాజేంద్రప్రసాద్ రెడ్డి,కందుల శ్రీనివాస్ గౌడ్,మల్యాల వినయ్ కుమార్,గురుస్వాములు సంజీవరావు,యాదగిరి,భరత్ కుమార్,పూల శ్రీదర్,భీరం రవీందర్ రెడ్డి,ఆలయ సిబ్బంది దేశి రాము,మర్రి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# జనసభకు తరలి వెళ్లిన లిబరేషన్ కార్యకర్తలు

పాలకుర్తి,డిసెంబర్ 06(తెలంగాణ పత్రిక):తెలంగాణలో చారిత్రాత్మకమైన వరంగల్ నగరంలో మొదటిసారిగా నిర్వహిస్తున్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన సభకు పాలకుర్తి నుండి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు ఈ సందర్భంగా లిబరేషన్ నాయకులు జీడి సోమయ్య తాళ్లపల్లి మల్లయ్య కొనకటి కళింగ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు ప్రజల ఓట్లతో గెలిచి పూటకు వాగ్దానాలను ఇచ్చి ఎన్నికలు అయిపోయినాక ప్రజలను మోసం చేస్తూ పరిపాలన చేస్తున్నారని వారన్నారు రాజ్యాంగం సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని ప్రమాణం చేసిన పాలకులు ఇవాళ రాజ్యాంగాన్ని ఆ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని వారి ద్వంద్వ నీతిని ప్రజలకు వివరించి చెప్పేందుకై వరంగల్లో జన సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ జన సభకు జాతీయ నాయకులు కామ్రేడ్ దీపాంకర్ భట్టాచార్య బీహార్ నుండి ఎంపీలు కమ్యూనిస్టు నేతలు కార్మిక సంఘాల నాయకులు హాజరై కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలను ఈ జనసభ ద్వారా ప్రజలకు వివరించనున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల



సాంబయ్య జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పార్టీ రాష్ట్ర నాయకులు అనంతరాజు రజిత అబ్బోజు సోమన్న పన్నీరు రాజు గాదపాక ప్రవీణ్ గుమ్మడి రాజుల క్రాంతి గ్యార రాజు శివసాగర్ గాదపాక విష్ణు మస్తాన్ గ్యార సంతోష్ మామిండ్ల సత్తెమ్మ మామిళ్ల జయమ్మ శేరు మల్లమ్మ సుజాత తదితరులు జన సభకు తరలి వెళ్లారు

# ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు

నర్సంపేట డిసెంబర్ 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఎం నెక్కొండ, చెన్నారావుపేట,పర్వతగిరి ఏరియా కమిటీ సభ్యుల సమావేశం పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఈసంపల్లి బాబు హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తా అని హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆయన అన్నారు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, బస్సులను పెంచడంలో విఫలమైందని అన్నారు, మిగతా నాలుగు గ్యారెంటీలు నామమాత్రంగానే ఉన్నాయని ఆయన అన్నారు, ప్రజా సమస్యలు



పరిష్కరించంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయాని అన్నారు, ప్రజా పోరాటాలకు కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోఏరియా కార్యదర్శి నమిండ్ల స్వామి, కమిటీ సభ్యులు మొగలోజు శారద, మాదాసి యాకూబ్, మొగిలి జనార్దన్ రెడ్డి, ఏనుగుతల నరేష్, జిల్లా రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అసమర్థ, ప్రజా కంఠక పాలనకు చరమగీతం తథ్యం...

### -పోరుసభలో భాజపా నాయకులు

పాలకుర్తి,డిసెంబర్ 06(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ఏడాది పాలనా వైఫల్యాలపై బీజేపీ ఆధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్ చౌరస్తా నుండి జనగామ రోడ్డు, గుడివాడ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షత వహించగా బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణా కమిటీ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కి ఏడాది కావస్తున్నా ఈనాటికీ హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని, అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకొని అభాసుపాలు అవుతోందని ఎద్దేవాచేశారు.పించన్లు ,నిరుద్యోగ భృతి,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు 2500/, రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు 12000/,యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు వంటి అనేక ఉచిత హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు అని తెలిపారు.ప్రజా పాలనా కాదు ఇది ముమ్మాటికీ ప్రజా కంఠక పాలనా అని,6గ్యారెంటీలు-66 మోసాలు పేరుతో బీజేపీ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఛార్జిషీట్,నిరసన ర్యాలీలు, బహిరంగ సభ లు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. అన్ని నియోజక వర్గాల్లో ఒక్కరే ఎమ్మెల్యే ఉంటే పాలకుర్తి లో ఇద్దరు ఎమ్మెల్యేలు రాజ్యమేలు తున్నారని,ఇద్దరూ కూడా పెత్తనం కోసం ఆరాటం తప్పితే



ప్రజల గోడును పట్టించుకునే పరిస్థితి లేదు అని తెలిపారు.బీజేపి ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పట్టబోతుంది అని తెలిపారు.ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, రంగు రాములు, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,జిల్లా కార్యదర్శులు రచ్చ కుమార్,మోడపల్లి సోమన్న, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్,నిరంజన్ రెడ్డి, ,సృజన్, నవీన్ రెడ్డి,మండల అధ్యక్షులు దుంపల సంపత్, పల్లె కుమార్,పులిగిల్ల ఉపేందర్, నూనె అనిల్, సుధాకర్, కాసాని సత్తయ్య,మారం రవి, రామారావు, సంతోష్, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, ఈర్ల రాజు,లాకవతు రవి గోనె అమరేందర్, ఘనాఘన రాజు, పూజారి మహేష్, సమ్మయ్య చారీ, భాస్కర్ కోడిశాల యాదగిరి, గుగ్గిళ్ల ముకద్ద%శీ%, బోనగిరి శ్రీను, మామిండ్ల వెంకన్న, చిక్కుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 7న గర్రెపల్లి పి.హెచ్.సి లో నిక్షయ్ శిబిరం ప్రారంభం

### -జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-06 (తెలంగాణ పత్రిక):డిసెంబర్ 7న గర్రెపల్లి పి.హెచ్.సి లో నిక్షయ్ శిబిరం ప్రారంభిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిక్షయ్ శిబిరం కార్యక్రమం 100 రోజుల పాటు జరుగుతుందని, టీబి పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించి,హాని కలిగే అవకాశం గల ప్రజలకు పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి కేసులను నిర్ధారిస్తామని, పోషకాహారం సహాయంతో



వివిధ రకాల సేవలు అమలు చేస్తూ క్షయ వ్యాధి గ్రస్తుల మరణాలను తగ్గించడం, క్షయ వ్యాధి గ్రస్తుల కుటుంబీకులకు, హెచ్.ఐ.వి కలవారికి, హాని కలిగే సమూహం లోని ప్రజలకు ముందస్తు టి.బి. చికిత్స అందించి క్షయ వ్యాధిని నివారించేందుకు నిక్షయ్ శిబిరం కార్యక్రమం దృష్టి సారిస్తుందని అన్నారు.టి.బి. వ్యాధికి కేవలం దగ్గు ఒక్కటే లక్షణం కాదని, తెమడతో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, చాతీలో నొప్పి, జ్వరం,బరువు తగ్గడం, ఏదైనా శరీర బాగంలో గుల్లలు (వాపు రావడం),రాత్రిపూట చెమటలు, అలసట/నీరసం, గతంలో ఏదైనా ఆరోగ్య సమస్యలు, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పు వంటి పలు లక్షణాలు ఉంటాయని తెలిపారు.ఇదివరకు టి.బి. సోకి తగ్గిన వారు, క్షయ వ్యాది సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు,మధు మేహం గల వారు,హెచ్.ఐ.వి సోకిన వారు, 60 సంవత్సరాల పైబడిన వయస్సు గల వారు క్షయ వ్యాధి సోకేందుకు హై రిస్క్ గ్రూపులుగా గుర్తిస్తామని తెలిపారు. నిక్షయ శిబిరంలో హై రిస్క్ సమూహాలను 100 శాతం ఎక్స్-రే, నాట్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.జిల్లాలో హెచ్. ఐ.వి., అసాంక్రామిక వ్యాదులు, పొగాకు అలవాటు మాను వారు, క్యాన్సర్,మధు మేహం, లాంటి వారికి పరీక్షించే ప్రత్యేకమైన అవుట్ పెషెంట్ లకు వంద శాతం టి.బి. పరీక్షలు నిర్వహిస్తామని, గ్రా వా ల వారిగా తిరుగుతూ టి.బి. లక్షణాలు గల వారికి తెమడ పరీక్షలు నిర్వహిస్తామని,అవసరమైన వారికి ఎక్స్-రే ద్వారా టి.బి. వ్యాదిని నిర్ధారించి మందులు పంపిణీ చేస్తామని, ప్రతి సామాజిక ఆరోగ్యకేంద్రాలలో, ఏరియా ఆసుపత్రి,జిల్లా ఆసుపత్రిలలో, మెడికల్ కళాశాలలో ఒ.పి.లో 10 శాతం టి.బి. పరీక్షలు నిర్వహించబడును, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఒ.పి.డి.లో 5 శాతం టి.బి. పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమములో టి.బి. చాంపియన్స్, స్వచ్ఛంద సంస్థలు, నిక్షయ్ మిత్రలు పాల్గొనడం జరుగుతుందని,ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు, ప్రజలు బాగసౌమ్యులై టి.బి. రహిత జిల్లాను చేయుటకు సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆ ప్రకటనలో కోరారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు బన్నాల,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 6 ( తెలంగాణ పత్రిక)అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు.శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా హాబ్సిగూడ %శ% రోడ్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, అణగారినవర్గాల హక్కులకోసం, సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని మహిళాహక్కులకోసం పదవిని త్యాగం చేశారు అంబేద్కర్...ఆమహానుభావునికి నివాళులర్పిస్తోంది.. అంబేద్కర్ చేసిన కృషిని సేవలను కొనియాడుతూ విద్య, రాజకీయ అంశాలు అభివృద్ధికి రెండు చిహ్నాలు అని గుర్తించిన మొదటి వ్యక్తి అంబేద్కర్ అని అతని యొక్క ఆశయాలను సాధించడములో ముందుండి దేశ భవిష్యత్తు లో మమేకం అయినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళి



అవుతుంది అని ప్రతి భారతీయుని బాధ్యతలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కంచర్ల సోమిరెడ్డి, లక్ష్మీనారాయణ, సుక్క కిరణ్ ,యాదగిరి, కైలాసపతి, మనోహర్, వీరేందర్, సంజయ్ జైన్, దినేష్ చెట్టుకూరి,నాని,మెహబూబి, నరేందర్ రాజు , చంద్రశేఖర్ , కాలేరు నవీన్ , యాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునికి, జిల్లా కార్యదర్శికి ఘన సన్మానం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6: ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సర్దార్ నాయక్ ను మరియు జిల్లా కాంగ్రెస్ యూత్ కార్యదర్శిగా ఎన్నికైన అన్వేష్ రావును శుక్రవారం ఘనంగా సన్మానించారు. హైదరాబాదులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ను పార్టీ కార్యకర్తలతో కలిశారు. అనంతరం కొత్తగా ఎన్నికైన తమను ఎన్నికవ్వడానికి కృషిచేసిన ప్రతి కార్యకర్తకు నియోజకవర్గ అధ్యక్షుడు మరియు జిల్లా కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి యూత్ ప్రెసిడెంట్ అఖిల్ రావు , ఎన్ ఎస్ యు ఐ తాడ్వాయి మండలం ప్రెసిడెంట్ వరుణ్ రావ్ , నాయకులు తాటిపాముల ప్రశాంత్ గౌడ్ వేణు రెడ్డి,సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు...

వేములవాడ,డిసెంబర్ 06 తెలంగాణ దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్, రూరల్ మండలాల బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం ఉదయం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు



అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తారన్న సమాచారంతో బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అరెస్టు చేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అరెస్టును ఖండించారు.

# టారో పంపుల పై రైతులకు అవగాహన

పాలకుర్తి,డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక):మండల కేంద్రంలోని రైతు వేదిక లో180మంది రైతుతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సేల్స్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా టారో టెక్సమో పంప్స్ కొత్త టెక్నాలజీ తో ఉత్పత్తులు ఉపయోగిస్తా మన్నారు.రైతులకు వ్యవసాయ రుణాలు కోపరేటివ్ బ్యాంకు వారు



ఇస్తున్నారు, రెండు సంవత్సరాల చింతలేని వారెంటితో 15 సంవత్సరాల పాటు అందుబాటులో ఉండే విడిభాగాలు, మోటార్స్ కు ఏమైనా ఇబ్బంది కలిగినచో 48 గంటలలో సర్వీస్ చేయడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో ఈ కంపెనీ డీలర్ (సోమేశ్వర ట్రెడర్స్) బక్కెర రవి జిల్లా సెల్స్ ఆఫీసర్ మల్లికార్జున స్వామి కంపెనీ సర్వీస్ ఇంజనీరింగ్ ఆఫీసర్స్ రాజేష్, కృష్ణ మోహన్, కంపెనీ ట్రైనింగ్ ఆఫీసర్స్ రవి రామంజారెడ్డి, వివిధ గ్రామాల మెకానిక్స్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# గృహ జ్యోతి పథకం విద్యుత్ వినియోగదారుల వరం

### - కలెక్టర్ రాహుల్ రాజ్.

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06: తెలంగాణ పత్రిక శుక్రవారం మెదక్ పట్టణంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఆరో రోజులో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గృహ జ్యోతి పథకం పథకంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో 1 లక్ష ,26 వేల గృహాలకు 31.36 కోట్ల వరకు గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులు వినియోగించుకున్నారని ,ఇంకను 12,000 మంది గృహ జ్యోతిలో నమోదు కావాల్సి ఉందని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు నియమించి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు 92.72 కోట్లు ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు 3.35 కోట్లు , నాయి బ్రాహ్మణులు, రజకులకు 3.22 విద్యుత్ వినియోగం ద్వారా లబ్ధి చేకూరింది అన్నారు.జిల్లాలో వందశాతం గృహ జ్యోతి పథకం అమలైందని చెప్పారు కరెంటు రైతులకు కోతలు లేకుండా. నిరంతరాయ విద్యుత్ అందించి సమృద్ధిగా పంటలు పండించడం జరిగిందని పంజాబ్, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రేషన్ కార్డు కలిగి కుటుంబాలకు200 యూనిట్ల వరకు జీరో బిల్లు అందిస్తున్నట్టు



చెప్పారు. పేదల సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందన్నారు.రజకులకు ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు గృహ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు.జిల్లాలో 8 సబ్ స్టేషన్స్ కొత్తగా రావడం జరుగుతుందని 25 కెవి, 63, 160 ట్రాన్స్ఫార్మర్స్ లో వోల్టేజ్ నిర్మూలనకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సమావేశాలలో మాట్లాడిన విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా 500 రూపాయలకు వంటగ్యాస్, ఫ్రీ బస్ గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ ఈ పథకాల ద్వారా ఒక కుటుంబం



నెలకు 10,000 ఆదాయం రాయితీపొందుతున్నారని చెప్పారు.కరెంటు కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ అందిస్తూ, విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పునరుద్ధరిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ విద్యుత్ శాఖ యొక్క సేవలు అభినందనీయమని కొనియాడారు. జిల్లాల గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సూపరిండెంట్ శంకర్, డి ఈ ఆపరేషన్ మెదక్ చాన్ షరీఫ్ బాషా, తూప్రాన్ డిఈ విద్యుత్ శాఖ సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయాలి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 6) పోలీస్ నాగమణిని హత్య చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలి దళిత ఉద్యమ నాయకులుజిల్లా కో కన్వీనర పేరం మల్లయ్య డిమాండ్ ఖమ్మం నగరం కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయాలని రంగారెడ్డి జిల్లా రాయపోలు గ్రామంలో పోలీస్ నాగమణిని హత్య చేసిన దుండగుడిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్యానేరం కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పేరం మల్లయ్య మాట్లాడుతూ శాస్త్ర సాంకేతికంగా ఎంతైతే అభివృద్ధి అవుతుందో అంతకంటే ఎక్కువగా దేశంలో కులవివక్ష దాడులు కుల దురహంకార హత్యలు మహిళలపైన మానభంగాలు పెరిగి పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పరువు పేరుతో స్వంత రక్త సంబంధాలు మరిచి చాలా క్రూరంగా హత్యలు చేయడం దుర్మార్గమన్నారు దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వాలు పోలీసులు కాపాడాలని కోరారు కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం దళితులకిచ్చిన హామీలను అమలు చేయకుండా దళితులకు మోసగిస్తూ నిర్లక్ష్యం చేస్తుందని వారు దుయ్యబట్టారు. విద్యార్థులకు స్కాలర్ షిప్స్, రియంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తలారి రాధాకృష్ణ, దోతుల వెంకన్న, కొప్పుల ఉపేందర్, కాశీమల్ల వెంకటేశ్వర్లు తదితరులు డిమాండ్ చేశారు

# అంబేడ్కర్ అడుగుజాడల్లో మోది జి పాలన...

### -ఆయన కలల సాకారం కోసం బీజేపీ పాటు పడుతుంది
### -రాజ్యంగ నిర్మాణంలో అబేడ్కర్ గారి పాత్ర వేళ కట్టలేనిది
### - కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6:భారతీయ జనతా పార్టీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో మోది జి పాలన కొనసాగుతుందని, ఆయన కలల సాకారం కోసం బీజేపీ పాటు పడుతుందనీ అన్నారు. ఎన్నో అవమానాలు,మరెన్నో ఛీత్కారాలు ఎదుర్కొన్న ఆయనకు అవే జీవిత పాఠాలు, అవరోధాలనే అందలం గా మార్చుకున్న మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ అని, భారతదేశాన్ని గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైనదనీ, ఎంతమంది ఎన్ని రకాలుగా ప్రలోభపెట్టినా విదేశీ మతాల వైపు కన్నెత్తి చూడని నిజమైన



భారతీయతకు ఆయన నిలువెత్తు రూపం ఆయన అని అన్నారు.

# శ్రీశ్రీ మద్ది దొరసానమ్మ విగ్రహం ప్రతిష్టాపన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 6 ( తెలంగాణ పత్రిక)శ్రీ శ్రీ మద్ధి దోరసానమ్మ విగ్రహా ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇంటి కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముళ్ల పరమేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు యం.డి.రఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆకారపు అరుణ్ కుమార్, మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ నామ్ రాజి రెడ్డి, నామ్ బుచ్చి రెడ్డి, నామ్ సత్తి రెడ్డి, కాసర్ల. శేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, బాలకృష్ణ రెడ్డి, సురేందర్ రెడ్డి,జెలంధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ యాదవ్,సాయి, సురం శంకర్, నాంచారయ్య, తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

### - విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి.
### - గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చెయాలి.
### - వార్షిక తనిఖీల్లో భాగంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

ముస్తాబాద్ డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక)ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తు విలేజ్ పోలీస్ అధికారులు విధిగా గ్రామాల్లో పర్యటించలని జిల్లా ఎస్పీ సూచించారు. శుక్రవారం రోజున వార్షిక తనిఖీ లో భాగంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు,5%ం% అమలు తీరు రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు.పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేసి,పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి పలు సూచనలు చేసి పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేసుల నమోదు,శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించే విధంగా విధులు నిర్వర్థించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థులపై నిఘా ఉంచలని,నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు గంజాయి వలన కలుగు అనర్థాలు,మహిళ చట్టాలు, సైబర్ నేరాలు, మొదలగు వాటిపై అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు, వ్యాలరస్థులకు సీసీ కెమెరాల ఉపయోగం, నేర నియాత్రణలో సీసీ కెమెరాల ప్రముఖ్యాత గురించి అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.పోలీస్ శాఖ




నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలోని వృద్ధులకు, మహిళలకు దుప్పట్లు,మరియు యువతకు స్పోర్ట్స్ టిషార్ట్స్ అందించిన జిల్లా ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి, ఎస్.ఐ గణేష్, సిబ్బంది ఉన్నారు.

# అంబేద్కర్ దార్శనికత మహెూన్నతం



### - నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సునార్కర్ రాంబాబు నేతకాని

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక):అంబేద్కర్ దార్శనికత మహెూన్నతమని నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సునార్కర్ రాంబాబు అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత,.ారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సునార్కార్ రాంబాబు జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని స్మరించుకోవాలని, దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని, ఆర్థిక,సామాజిక, రాజకీయ, సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహెూన్నతమైనదని కొనియాడారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06: తెలంగాణ పత్రిక: ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సర్వే నిర్వహణ అర్హులైన లబ్దిదారుల గుర్తింపు కోసం. మెదక్ కలెక్టరేట్ నుండి, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఈడియం సందీప్, జిల్లాలోని మండలాల ఎంపీడీవోలతో సెల్ కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... నిరుపేద మహిళలు, వితంతువులు, దివ్యంగులు, వ్యవసాయ కూలీలు, ట్రాన్స్ జెండర్లకు, గిరిజన, దళిత కుటుంబాల వారికి ఇళ్ల మంజూరీలో ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అర్హులైన వారినే లబ్దిదారులుగా ఎంపిక చేసేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సర్వే యాప్ ద్వారా ఎంపిక చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో అధికారులతో కూడిన బృందాలు పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా సర్వే నిర్వహణ ముమ్మరంగా కొనసాగుతుందని



గడువు తేదీలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.. కనీసం 400 చదరపు అడుగుల స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకునేలా, ఒక్కో ఇంటికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల చొప్పున నిధులను లబ్దిదారుల ఖాతాలలో నాలుగు విడతలుగా జమ చేస్తుందని అన్నారు. పేద కుటుంబాల వారికి సైతం సామాజిక గౌరవం కల్పిస్తూ ప్రజల సొంతింటి కలను సాకారం



చేయాలనే ఉదాత్తమమైన ఆశయంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవంతంగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కామారెడ్డి జిల్లాలో మంత్రి జూపల్లి పర్యటన...

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6:పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కె. మదన్ మోహన్ రావు తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**పర్యటన వివరాలు..**

ఉదయం 8.30 గంటలకు మద్నూర్ మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారుఅనంతరం మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారుఉదయం 11 గంటలకు కౌలాస్ పూర్ కోటను సందర్శిస్తారుమధ్యాహ్నం 12.15 గంటలకు నిజాంసాగర్ ప్రాజెక్ట్ ను



సందర్శిస్తారుమధ్యాహ్నం 1.15 గంటలకు లింగంపేటలో నాగన్న బావిని సందర్శిస్తారుమధ్యాహ్నం 3. 20 గంటలకు నాగిరెడ్డిపేట మండలం తాండూర్ గ్రామంలో త్రిలింగ రామేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారుసాయంత్రం 4 గంటలకు పోచారం ప్రాజెక్ట్ ను సందర్శిస్తారు.

## దాదన్న విట్టల్ రావు మాజీ జడ్పీ చైర్మన్ ( హౌస్ అరెస్ట్ )



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక జిల్లా) ప్రతినిధి డిసెంబర్ 06– మాజీ మంత్రి. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టులకు నిరసనగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళుతుండగా ముందస్తు అక్రమంగా అరెస్టు చేశారని దాదన్న విట్టల్ రావు తెలిపారు.. అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కక్ష సాధింపు చేస్తుందని మండిపడ్డారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 6 ( తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఇది నీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దం. ఒకవైపు ప్రజా పాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించావు.మీ అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డ పై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నడు.అదుపులోకి తీసుకున్న మా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## అంబేద్కర్ ఆలోచన విధానం వర్ధిల్లాలి



**-యువజన నాయకుడు ఆరేపల్లి రఘు**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక) :అంబేద్కర్ ఆలోచన విధానాలు వర్ధిల్లాలని ఆరేపల్లి రఘు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి మండలంలోని హనుమంతునిపేట గ్రామంలో అంబేద్కర్ యువజన విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతని యువజన నాయకుడు ఆరేపల్లి రఘు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్, దేశ స్వేచ్ఛ సంపాదకీయుడు పల్లె శాంతిరాజు, ఆరెపల్లి సుమన్, అరెపల్లి తిరుపతి, చలిగంటి శ్రీను, అక్షయ్, లక్ష్మణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక)వరంగల్ పశ్చిమ నియోజక వర్గ పరిధిలోని 60 వ డివిజన్ వడ్డేపల్లిలో శుక్రవారం దాదాపు 6.43 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి రూ.కోటి నలభై మూడు లక్షలతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం, ఐదు కోట్లతో నిధులతో డివిజన్ అంతర్గత రోడ్ల నిర్మాణం,సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఒకే రోజు దాదాపు ఆరు కోట్ల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలు మరిన్ని చేపడుతామని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యాకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారెంటీ అబద్ధాల తో ఏడాది దాటవేసిన కాంగ్రెస్ సర్కార్..!

**-తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన పై బిజెపి హనుమకొండ జిల్లా ఛార్జ్ షీట్ విడుదల!**

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక)గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ల పేరుతో మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడుతామని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని వేద ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఛార్జ్ షీట్ విడుదల చేసిన బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, బిజెపి నేతలు. అనంతరం రావు పద్మా రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలు ఎంతో ఆరాటపడి, పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదేండ్లు గత ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబమయం అయ్యిందని, కుటుంబ పాలన పోవాలని, కేసీఆర్ అవినీతి పోవాలని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే...వాళ్లు కూడా బీఆర్ఎస్ పార్టీ అడుగుజాడల్లోనే నడుస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో చూసిన అహంకారం, నియంతృత్వం, అవినీతి, వైఫల్యాలను కన్నా ఎక్కువగా కాంగ్రెస్ ప్రభుత్వంలో చూస్తున్నామని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రానున్న రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం అండగా నిలబడుతోందని, జాతీయ రహదారులు, రైల్వేల అభివృద్ధి కోసం కేంద్రం అనేక సహకారాలు అందిస్తోందని, రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని, అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు పెడతామని, రానున్న రోజుల్లో ప్రజల తరుపున ఉద్యమాలు చేస్తాం. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల ఆశ చూపెట్టి సంవత్సరం క్రితం అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని, అదే కాకుండా వరంగల్లో రైతు డిక్లరేషన్ ప్రకటించిన రైతులకు మొండిచేయి చూపిందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలన ప్రజలను వంచనకు గురి చేసిందని, ఇక హనుమకొండ జిల్లా విషయానికి వస్తే.. ఏ ఒక పని కూడా ఈ సంవత్సరం కాలంలో చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కట్టిన కాళోజి కళా క్షేత్రం, గతంలో స్మార్ట్ సిటీ నిధులతో మంజూరైన నయింనగర్ బ్రిడ్జి ని ప్రారంభోత్సవాలు చేసి తన జబ్బలను తాను చరుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎంజిఎం, కేంద్ర ప్రభుత్వం నిర్మించిన సూపర్ స్పెషలిటీ హాస్పిటల్లో సరిపడా డాక్టర్లు, సిబ్బంది, సరిపోయే మందులు సరఫరా లేక పేద ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ నగరానికి వచ్చి ఒక ప్రైవేట్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ను ప్రారంభించడం పేద ప్రజల ఆరోగ్యాల మీద వారికీ ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని విమర్శించారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల కొరకై స్థాపించిన కాకతీయ విశ్వవిద్యాలయంలో నాలుగోవ వంతు కూడా లేని భోదన సిబ్బందితో దీన స్థితిలో నడుస్తు విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా కోనసాగుతుంటే... ఈ సంవత్సర కాంగ్రెస్ పాలనలో చక్కదిద్దే చర్యలు శూన్యమన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఆగిపోయిన కాజీపేట్ ఫాతిమా నగర్ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఇప్పటికి పూర్తి కాలేదని, ఇందిరమ్మ ఇండ్లని రోజు బాకా ఊదే ముఖ్యమంత్రి హనుమకొండ జిల్లాలో కొత్త ఇండ్ల నిర్మాణం కొరకు ఎటువంటి చర్యలు లేవని, గతంలో కట్టిన ఇండ్ల కేటాయింపులు లేవని,చిన్నపాటి వర్షానికే జలమయం అవుతున్న అనేక నివాస ప్రాంతాలు, హనుమకొండ బస్టాండ్ ప్రాంగణమని, ప్రభుత్వం దీనికి నివారణ చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణకు రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తామని, ఇక్కడి కాంగ్రెస్ నాయకులూ పత్రిక ప్రకటనలకే పరిమితం అవుతున్నారే తప్ప, ఏడాది కాలంలో ఒక్క అభివృధి పని కనబడుటలేదని విమర్శించారు. దేశ విదేశాలు తీరుగుతు హైదరాబాద్ చుట్టూర, కొడంగల్లో పరిశ్రమలు స్థాపన కొరకు ఎం ఓ యు లు చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇక్కడికి ఏ ఒక్క ప్రరిశ్రమను తీసుకొనిరాలేకపోయారని, ఇది ఇక్కడి ప్రజా ప్రతినిధుల అసమర్థతకు నిదర్శనం అన్నారు. నగరంలో ఒక వైపు గంజాయి విక్రయం విచ్చలవిడిగా జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి చర్యలు లేక, వీటి పై ఉక్కుపాదం మోపుతాం అని ప్రకటించడం విడ్డురంగా ఉందని, విజన్ 2051 తో వరంగల్ మాస్టర్ ప్లాన్ ఆవిష్కరించి, అభివృద్ధి చేస్తామని ప్రజలను మభ్యపెట్టి 10 సంవత్సరాల క్రితమే తయారైన 2041 మాస్టర్ ప్లాన్ ను ఆవిష్కరించడం వీరి చేతకాని తనానికి, చిత్తశుద్ధికి నిదర్శనమని,





హనుమకొండ హైదరాబాద్ ను అనుసంధానం చేస్తూ నిర్మించిన జాతీయ రహదారికి ఇరువైపులా ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి చర్యలు శూన్యమని దుయ్యబట్టారు. నగరంలో రోజురోజుకి పెరుగుతున్న కుక్కలు, కోతుల, దోమల బెడద, అట్టకెక్కిన పరిశుభ్రత... అని, వరంగల్ టెక్స్టైల్ పార్క్ లో పాతవి తప్ప ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాకపోవడం మీ సంవత్సర పాలనకు నిదర్శనమని, తెలంగాణ రైసింగ్ నినాదంతో పాత అప్పులకు కొత్త అప్పులను చేరుస్తు అప్పులను రైసింగ్ చేస్తున్న వీరి ఏడాది దగా పాలనకు నిదర్శనమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మరావు, బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళీప్రసాద్, రావుల కిషన్, గుజ్జ సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, పరకాల కౌన్సిలర్ ఆర్.పి. జయంత్ లాల్, జిల్లా నాయకులు డి.అమర్నాథ్ రెడ్డి, నర్మెట్ట శ్రీనివాస్ రావు, బైరి శ్రావణ్ కుమార్, రత్న లక్ష్మి, సంద్ర మధు, చాంద్ పాషా, కందగట్ల సత్యనారాయణ, చొల్లేటి కృష్ణమచారి, తదితరులు పాల్గొన్నారు.

# పూరి గుట్టలోని బస్తీ దావకాన మరియు జిఎంహెచ్ లోని వెల్నెస్ సెంటర్ల తనిఖీ

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6(తెలంగాణ పత్రిక)హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య పూరిగుట్టలోని బస్తీ దావకాన మరియు జిఎంహెచ్ లోని వెల్నెస్ సెంటర్లను తనిఖీ చేశారు.పూరిగుట్ట బస్తి దావకానలో ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించి చికిత్స కోసం వచ్చిన వారితో మాట్లాడటం జరిగింది. పట్టణ పరిధిలోని స్లమ్మిరియాలలో ప్రజలకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో ప్రారంభించిన బస్తీ దావకాన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని మందుల కొరత లేకుండా చూడాలని అలాగే ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన కూడా వారికి కలిగించాలన్నారు. అలాగే సాయి సేవ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న ఓల్డ్ ఏజ్ హెూం సందర్శించి అక్కడ ఉన్న వృద్ధులతో మాట్లాడి వారికి అవసరమైనటువంటి సేవలు అందించాలని వైద్యాధికారికి సూచించారు.హనుమకొండ ప్రసూతి ఆస్పత్రి ఆవరణలో ఉన్న ఎంప్లాయిస్ అండ్ జర్నలిస్ట్ వెల్నెస్ సెంటర్ ను సందర్శించి అక్కడ ప్రతి విభాగాన్ని పరిశీలించారు .ఓపిలో అందుతున్న సేవలను అలాగే ఫార్మసీలో అందుబాటులో ఉన్న మందులను స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మందుల కొరత లేదని గైనకాలజీ డెంటల్ రేడియాలజీ కార్డియాలజీ సేవలు అందిస్తున్నారని, ముగ్గురు మెడికల్ ఆఫీసర్ల లో ఒకరు ప్రసూతి సెలవులో ఉండగా ఇద్దరు ఉద్యోగానికి రిజైన్ చేశారని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఒక మెడికల్ ఆఫీసర్ని తాత్కాలికంగా డిప్యుటేషన్ పై పంపించడం జరిగిందని ఈహెచ్ఎస్



నియామాలకు అనుగుణంగా ఇద్దరు మెడికల్ ఆఫీసర్ల ను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులు జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులతో మర్యాదగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన సేవలు మరియు ఫాలోప్ సేవలు అందించాలని డాక్టర్లు మరియు సిబ్బందిని ఆయన ఆదేశించారు.

# నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళులర్పిస్తూన్నా ఎమ్మార్పియస్, యం. యస్. పి- ములుగు జిల్లా కమిటి

తెలంగాణ పత్రిక దిశంబర్ 6(ములుగు జిల్లా ప్రతినిధి )బాబా సాయబ్ అంబేద్కర్ ఎంతకాలం బ్రతికామన్నది ముఖ్యం కాదు ఎంత గొప్పగా బ్రతికామన్నది ముఖ్యంరాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి డిసెంబర్. 6 సందర్భంగా..ములుగు జిల్లా ములుగుపట్టణకేంద్రంలో.ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు కోతి కార్తీక్ మాదిగ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి.ముఖ్య అతిథులుగాఎమ్మారియస్ పార్టీ జాతీయ నాయకులు చతిస్గడ్ రాష్ట్ర ఇంచార్జి ఇరుగు పైడి మాదిగ,మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ హాజరైవారుమాట్లాడుతూప్రపంచ మేధావి పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. ఆయన మరణం అన్నగారిన వర్గాలకు తీరనిలోటు ఆయన రాసిన భారత రాజ్యాంగ ప్రకారమే ఈరోజు సమాజంలోని అడుగు వర్గాలకు వార్డ్ నెంబర్ నుంచి పార్లమెంట్ మెంబర్ దాకా అటెండర్ నుంచి ఐఏఎస్ ఐపీఎస్ వరకు ఉన్నత చదువులు మరియు అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఆయన చేసిన పోరాట కృషి ఫలితమే నేడు అట్టడుగు పేద ప్రజలు లబ్ధి



పొందుతున్నారని కొనియాడారు ఆయన మరణం సమస్త పేద ప్రజలకు తీరం లోటుగా భావిస్తూ...విశ్వమంతటి ఖ్యాతిని గడించిన సామాజిక వైతాళికుడిగా.. చరిత్ర గతిని, గమనాన్ని మార్చిన తాత్వికుడిగా .. సమ సమాజపు స్వాప్నికుడిగా , ఆకాశమంతటి ఆశయ శిఖరంగా వారిని స్మరిస్తూ ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల వునరేంద్ర మాదిగ ఎమ్మార్పియస్ మొదటి



తరం సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ సాగర్ మాదిగ, (మాజీ సర్పంచ్)మరాఠి రవీందర్ మాదిగ, యం యస్ పి, జిల్లా పాధ్యాక్షలు,నాయకులు,బోడరఘుమాదిగ,ఎమ్మార్పియస్ సీనియర్ నాయకుడు, కడారి రమేష్,ఎమ్మార్పియస్,మండలనాయకులు, శుషాత్ మలుగుజిల్లాకళాకారులబృందంబుచ్చన్న,ఎమ్మార్పియస్. యం. యస్. పి నాయకులు పాల్గొన్నారు,

# రైతుల పక్షపాతి మన కాంగ్రెస్ పార్టీ-డీసీసీ

**- సంక్షేమ పథకాలు ప్రతీఒక్కరికి అందుతాయి**

నిర్మల జిల్లా ప్రతినిధి–డిసెంబర్ 6–ట్3తెలంగాణ ప్రతినిధి:– కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, దేశానికి అన్నం పెట్టే రైతన్న సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో ప్రజా రంజక పాలన సాగిస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. దిలావర్పూర్ మండలం న్యూ లోలం మరియు నర్సాపూర్ (జి) మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రైతు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం జరిపారు. అనంతరం మాట్లాడుతూ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ 500 కే గ్యాస్, రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ పథకాలను అమలు చేసి, ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ 2500 ఆర్థిక సహాయం అమలుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓరవలేక బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కల్లబొల్లి కబుర్లు చెబుతూ పార్టీపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి, సమత సుదేర్శన్, కొట్టే శేకర్,ఉమామహేశ్వర్, కొండ్ర రమేష్, గోవింద్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆయిటి మల్లేష్, గంగారెడ్డి, బాబు రఫీ, కాల్వ రఘు, గజ్జరాం, రాము, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



(తెలంగాణ పత్రిక) వెంకటాపురం డిసెంబర్ 6 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ . సెంటర్లోని శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు యాస%శీ% మహేష్ మరియు మాదిగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు యాసం రమేష్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. కాంగ్రెస్ పార్టీ కిరణ్ కుమార్ వర్మ పాల్గొని. మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి భారతదేశంలో అన్ని సామాజిక వర్గాలకు సమానంగా హక్కులు కల్పించారు. అంబేద్కర్ ఆశయాలను ఆలోచనలను మన భావితర్యాలకు తెలియజేసే దిశగా మనమందరం కృషి చేయాలని అంబేద్కర్ మనందరికీ దిక్సూచిగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో తిప్పనపల్లి రాంబాబు. తోకల అంజి బాబు. కోకిల మల్లికార్జున. చెన్నం నరేష్. కోకిల సాయి. తోకల శివ,సువ్వ వెంకటేష్ కోకిల లక్ష్మీనారాయణ,కోకిల మాణిక్యం,బంటు నరసింహారావు,గుద్దేటి చంటి,కంపెల సురేష్. తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ అందరివాడు....

**- అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి.**

**- ఘనంగా 68వ వర్ధంతి వేడుకలు**

వాజేడు తెలంగాణ పత్రిక డిసెంబర్ 6:మండల పరిధిలోని అయ్యవారిపేట పంచాయతీ ముందు అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఎమ్మార్పీఎస్, కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దళిత ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68 వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు. కాపెడ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది. పాఠశాల ఉపాధ్యాయులు, దళిత సంఘాల నాయకులు. అంబేద్కర్ వాదులు. పాల్గొని అంబేద్కర్ గారికి నివాళులర్పించిన సీనియర్ నాయకులు బలుసుపాటి రాజు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్నం స్వామి,ఎమ్మార్పీ ఎస్ మండల ఉపాధ్యక్షులు లేగల.రవి, ప్రధాన కార్యదర్శి చిట్యాల రాకేష్, మండల కోశాధికారి కీసరి.రాజు,ఏం ఎస్ పి. మండల పేట సమ్మలు, కార్న్ ఓంకార్,కాపేడు యానిమేటర్, కేసరి.ప్రసాద్, కాపేడు మండల కోఆర్డినేటర్,గౌంది.కామేష్, రమాదేవి, ధర్మవరం ఎం పి యు పి ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్,స్వరూప తదితరులు పాల్గొని.అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాధికార పోరాటం చేయాలి అన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి. వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయునికి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కుల వ్యవస్థ, అంటరానితనం, అస్పృశ్యత కోట్లాది ప్రజల జీవితాలకు మానవీయ హుందాను నిరాకరించాయి. ఇలాంటి వివక్షపూరిత సమాజంలో పుట్టిన ధ్రువతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. దళిత జాతులను కులం పేరుతో మంచినీటికి దూరం చేసిన అగ్రకుల సమాజానికి వ్యతిరేకంగా మహారాష్ట్రలోని నాసిక్ పట్టణంలో 'మహాద్ చెరువు' పోరాటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది భారతదేశంలోనే మొదటి మానవ హక్కుల ఉద్యమం.దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక కుట్రల వలన అవి ఆచరణ సాధ్యం కానప్పటికీ నేటి రిజర్వేషన్ వ్యవస్థకు మూలమైనవి. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారత్' అనే పత్రికలో తిలక్ అంటరానివాడిగా పుట్టి ఉంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అనేవాడు కాదు, అస్పృశ్యతా నివారణ నా ధ్యేయం, నా జన్మ హక్కు అని నినదించేవాడని రాశారు. అంబేద్కర్ రాకతో అణచివేతపై దిగువ కులాల పోరాట ఉద్యమాలు ప్రాంతీయ పరిధిని దాటి జాతీయస్థాయికి విస్తరించాయి. అవి 'బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో అందరిని సంఘటితం చేశాయి. అస్పృశ్యత, అంటరానితనం వంటి సమస్యల పరిష్కారంలో గాంధీతో అంబేద్కర్ విభేదించారు. అంటరాని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా బలపడనిదే వారి సమస్యలకు పరిష్కారం దొరకదని భావించారు. అందుకే వీరికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను పొందుపరిచారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షత వహించారు. మన దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రాశారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను అందులో చేర్చి 'భారత రాజ్యాంగ పిత'గా వెలు గొందాడు. పీడనకు గురైన వర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్స్ కల్పించాడు. అగ్రకులాల కుట్రలు వేదించి అందిరికీ ఓటు హక్కును కల్పించి, రాజకీయ సమానత్వం సాధించాడు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా స్త్రీల ఆస్తి హక్కు కొరకు పోరాడారు ఆయన అన్ని వర్గాల ప్రజల సమస్యలకు సబబైన పరిష్కారం చూపారు జీవిత చరమాంకంలో అంబేద్కర్ 'నా పుట్టుక నా చేతిలో లేదు కానీ, నా చావు నా చేతిలో ఉంది' అని ప్రకటించి హిందూ కూడిన బౌద్ధాన్ని స్వీకరించారు. 1956 డిసెంబర్ మతాన్ని వీడి మానవీయ విలువలతో 6న తుది శ్వాస విడిచారు.నేడు ప్రతి వ్యక్తికి అమ్మ జన్మనిస్తే. అంబేద్కర్ రాజ్యాంగం జీవితాన్ని ప్రసాదిస్తుంది. ఆయన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంతరాలపై లక్ష పేజీల సాహిత్యాన్ని మనకు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు అందుకే ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ను ప్రపంచ మేధావిగా గుర్తించిది. ఆయన జయంతిని 'ప్రపంచ చెప్పక విజ్ఞాన దినోత్సవం'గా ప్రకటించడం మనందరికీ గర్వించ దగ్గ విషయం కానీ, ఇప్పటికి ఆయనను దళిత నాయకుడుగా మాత్రమే సమాజం కీర్తించడం బాధాకరం. అన్ని వర్గాలకు హక్కులు కల్పించిన విశ్వమానవుడు. నేడు మనమంతా రాజ్యాంగం – వ్యవస్థ కల్పించిన హక్కులతో విలాస జీవితాలు అనుభవిస్తున్నాము తప్ప, ఆయన ఉద్యమ రథాన్ని ముందుకు తీసుకెళ్లడంలో విఫలమవుతున్నాము,



అయినప్పటికీ అగ్రకుల పార్టీలు ఆర్థికంగా బలహీన వర్గాలకు 10శాతం ఈడబ్ల్యూఎస్, రిజర్వేషన్లు కల్పించుకొన్నాయి. ఇది వారి జనాభా కన్నా అధికం. అయినప్పటికీ వెనకడిన వర్గాలు ఈ విషయాన్నీ ప్రశ్నించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో దేశంలో మెజార్టీ జనాభా గల బీసీ, ఎస్సీ, ఎస్టీలు చేయాల్సింది రాజ్యాధికార యుద్ధం తప్ప మరోటి కాదు.నేడు అన్నివర్గాల ఆత్మఘోషను వినిపించే భారత రాజ్యాంగ ఉనికికే ప్రమాదం పొంచి ఉంది. అగ్రకుల పార్టీలు ఒకటై రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంలో ఉన్నాయి. రాజ్యాంగ రక్షకులు ఒకవైపు రాజ్యాంగాన్ని మార్చేందుకు సంకల్పించిన శక్తులు మరొకవైపుగా దేశ రాజకీయ యుద్ధం జరుగుతుంది. కావున ఎన్నికల్లో అగ్రకుల ఆధిపత్య పార్టీలకు వ్యతిరేకంగా ఓటు అనే ఆయుధంతో బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికార యుద్ధం చేయాలి. అప్పుడే సామాజిక, ఆర్థిక సమానత్వం సాదించబడుతుంది. స్వేచ్ఛ, పన్న సమానత్వం, సోదర భావం అనే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగుతుంది. అంబేద్కర్ కోరుకున్నది కూడా అదే. అన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బల్స్ పార్టీ రాజు,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు లేగల.రవి, ప్రధాన కార్యదర్శి చిట్యాల రాకేష్, మండల కోశాధికారి కీసరి.రాజు,మండల ఎంఎస్ పీ. పేట సమ్మలు, కార్న్ ఓంకార్,కాఫెడ్ యానిమేటర్,కేసరి.ప్రసాద్, కాఫెడ్ మండల కోఆర్డినేటర్,గౌంది.కామేష్,కాఫెడ్ యానిమేటర్ పి స్వరూప రమాదేవి, ధర్మవరం ఎం పి యు పి ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు, శ్రీనివాస్,స్వరూప, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తూ అరెస్ట్ ను ఖండించిన, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల

మంగపేట,డిసెంబర్,06(తెలంగాణ పత్రిక)బిఆర్ఎస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణని స్థానిక పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు నిన్న హరీష్ రావు, పాడి కౌశిక్ రెడ్డి , పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,అరెస్టుల నేపథ్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలకు పిలుపునిచ్చాయి. దీంతో అలర్ట్ అయిన పోలీసులు ముందస్తు చర్యలలో బాగంగా మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణని, మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి , మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి కమలాపురం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బీస్ సాంబయ్య ను ముందస్తూ అరెస్టు చేసారు..



# హనుమంతుని పేటలో ఉచిత వైద్య శిబిరం

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక) :నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు, ప్రభువు చెప్పిన మాటను ఆధారం చేసుకుని క్రిస్మస్ మాస సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు యజ్ఞ ఎన్లైట్స్ సొసైటీ వ్యవస్థాపకుడు పల్లె శాంతిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దపల్లి మండలం హనుమంతుని పేటలోని ఆరవ వార్డు ప్రజల కోసం ఉచిత వైద్య



శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు పియోరినా రోగులను పరిశీలించి, వైద్య పరీక్షలు చేసి తగిన మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుమలత, హెలెనా, ఆర్పన, అక్షయ, దేవమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల

మంగపేట,డిసెంబర్,06(తెలంగాణ పత్రిక) మంగపేట మండలంలోని బుచ్చంపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిగొండ యకంతం వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది అదేవిధంగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, ములుగు జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు,హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండ్ల జగన్ మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్రెడ్డి,సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి వీరస్వామి,బాసరికారి హరికృష్ణ, కొండల్ రెడ్డి, రాచకొండ సోమయ్య, మండల యూత్



అధ్యక్షులు జంగం భానుచందర్,పల్లె శోభన్ బాబు,యుగంధర్ రెడ్డి, నక్క శీను,తదితరులు పాల్గొన్నారు..

# డా,, బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**- మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్**

హుజురాబాద్ డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక)భారత రాజ్యాంగ నిర్మాత,అట్టడుగు వర్గాల భాగ్యవిధాత యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రధాత,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ దళిత సంఘ నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన ,మహానేత,ప్రతీ ఒక్కరికీ ఆదర్శం ఆయన చూపిన బాటలో మనందరం ముందుకు నడవాలని



అన్నారు.ఈ కార్యక్రమంలో ఖాలీద్,రాజ్ కుమార్,ప్రభాకర్, శ్రీధర్ పలువురు సంఘనాయకులు ఉన్నారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6(తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని హాసనపర్తి గ్రామంలో వినియోగ దారులకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడీఇ అశోక్ తెలిపారు. చెట్ల కొమ్మలు నరికివేయుట పనుల కారణం గా విద్యుత్తు నిలిపి వేయడం జరుగుతుంది కావున వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏడీఇ అశోక్ తెలిపారు.



# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

హుజురాబాద్ డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక) డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ అధ్యక్షతన బార్ అసోసియేషన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు అంబేద్కర్ సేవలను, ఆయన ఔన్నత్యాన్ని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని అందరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, ఏపీపీ రాం ఉపేందర్, ఏజీపీ గుర్రం శ్రీనివాస్, పలువురు సీనియర్ మరియు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ గణిత ప్రతిభ పోటీలు



హుజురాబాద్ డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక) గణితాన్ని నేర్చుకోవడం ద్వారా ప్రపంచ విజ్ఞానవంతులు కావచ్చునని, గణిత శాస్త్రాన్ని అధ్యాయనము చేయడం పిల్లలు అలవాటుగా చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే బోధన కొనసాగుతున్నదని ఉపాధ్యాయుల సూచనలు అనుసరించి విద్యార్థులు చక్కటి ఫలితాలు సాధించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జమ్మికుంట మండల విద్యాధికారి శ్రీమతి హేమలత విద్యార్థులకు పిలుపునిచ్చారు. గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గంగిశెట్టి జగదీశ్వర్ నిర్వహణలో, చిటికెన వేణు, సమన్వయముతో జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు గణిత ప్రతిభ పాటవ పోటీలను నిర్వహించగా జమ్మికుంట మండలం నుండి జె ఆశ్లేష, సిహెచ్ చందన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్నారు. ఇల్లంతకుంట మండలం నుండి ఓ.గణేష్ ఇల్లంతకుంట.ఏ.హాసిని సిరిసేడు. ప్రథమ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. ఉభయ మండలాల నుండి ఎస్. పవన్ కుమార్ వావిలాల. ఎండి ముష్కన్ బాయ్స్ జమ్మికుంట ప్రథమ ద్వితీయ బహుమతులు అందుకొనగ పి.పద్మారామ కేజీబీవీ ఇల్లంతకుంట, సి.హెచ్ ఈశ్వర్ గర్ల్స్ జమ్మికుంట. కె చందన కోరపల్లి,బిహాసిని కోరపల్లి, జి స్పందన కోరపల్లి, ఈ ఆకాంక్ష రాచపల్లి, బి అమర్నాథ్ కొత్తపల్లి విద్యార్థిని విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు) ప్రధానోపాధ్యాయులు ఎన్.సదానందం,మర్రి అవినాష్, రావికంటి రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, వివిధ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ మరియు విద్య ,మరియు వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన ప్రభుత్వ విప్






### - విద్యార్థుల్లో ప్రతిభతకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం.

వేములవాడ, డిసెంబర్ 06 తెలంగాణ దినపత్రికవిద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహదపడుతాయని ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇన్స్పైర్ మరియు విద్యా వైజ్ఞానిక ప్రదర్శను ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో 68 ఇన్స్పైర్ ప్రాజెక్టులు మరియు 400కు పైగా నమూనా ప్రదర్శనలు ప్రదర్శించారు. జిల్లావ్యాప్తంగా 13 మండలాల నుండి దాదాపు 800 లకు పైగా విద్యార్థిని విద్యార్థులు, 250 మందికి పైగా టీచర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యంత తెలివైన అద్భుతమైన ప్రాజెక్టులను తీసుకురావడం అభినందనీయం అన్నారు. గతంలో కూడా ఇలాంటి ప్రదర్శనల నుండే రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు తమ ప్రదర్శనలను కూడా రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. జిల్లా విద్యాశాఖ కోరిక మేరకు సైన్స్ మ్యూజియం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా విద్యాధికారి బి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 400కు పైగా నమూనా ప్రాజెక్టులు తీసుకురావడం, ఇన్స్పైర్లో 68 ప్రాజెక్టులు తీసుకురావడంలో విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహం అభినందనీయమని అన్నారు. జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమిష్టి కృషితో మొదటి రోజు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మధ్యాహ్న భోజనంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించామని, శనివారం నాడు ప్రదర్శన కొనసాగుతుందని, ఆసక్తి గల విద్యార్థులు ఈ ప్రదర్శనను మధ్యాహ్నం లోపు వీక్షించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మునిసిపాలిటీ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ దైత కుమార్, ఖమ్మం గణేష్, మాజీ కౌన్సిలర్ లు మరియు ప్రజా ప్రతినిధులు అన్నారం శ్రీనివాస్, పులి రాంబాబు, సాగరం వెంకటస్వామి, పుల్కం రాజు, కొక్కుల రాజు, అన్ని మండలాల విద్యాధికారులు, అన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా ఘన నివాళులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6తెలంగాణ పత్రిక)ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ చేసినటువంటి సేవలు ప్రతి ఒక్కరు గుర్తించి వారి ఆశయాలకోసం పని చేయాలనీ అలాగే ఈ దేశం లో ఉన్న బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో త్యాగాలు చేసి మహిళల హక్కుల కోసం ఎన్నో చట్టాలను రూపొందించి చట్ట సభల్లో అవకాశాలు కల్పించిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న దళిత సీనియర్ నాయకులు కనకం యాదగిరి, ఎమ్మార్పీఎస్ మొదటి ఉద్యమ సీనియర్ నాయకులు బోడ యుగంధర్, ఏమ్మెస్పీ నాయకులు రాజరాపు బిక్షపతి, మొదటి సీనియర్ నాయకులు మేకల రమేష్, మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు తాళ్ల రమేష్, మేకల హరిశంకర్, మేకల సదానందం, ఇమ్మడి రాజేందర్, పుల్ల నరేష్, జన్ను కిషన్, ఆరెపల్లి శ్రావణ్, మేకల శోభన్, మట్టెడ వెంకట్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులంటూ గగ్గోలు పెట్టడం సిగ్గుచేటు

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోని)



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 06 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే ప్రతిపక్షంగా మీకు గౌరవం ఉంటుందని ప్రజల పక్షాన పోరాటం చేయకపోగా అక్రమ అరెస్టులంటూ గగోలు పెట్టడం సిగ్గుచేటని గతంలో మీరు చేసిన తప్పులకు శిక్షలు పడుతుంటే అక్రమ అరెస్ట్ అనడం విడ్డూరంగా ఉందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడిన మాటలపై గత మీ ప్రభుత్వంలో ప్రజా సొమ్మును దోచుకుని దోపిడీ రాజకీయాలు ఎలా చేశారో అందరికీ తెలుసు అని ఇప్పుడు దోచుకోవడానికి వీలు లేకపోయి ప్రభుత్వ పై లేనిపోని అబండాలు వేయడం సరికాదు అని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇక్కడ ప్రాంతం దోపిడికి గురైందని కాబట్టి ఈ ప్రాంతం అభివృద్ధికి కొరకు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కృషి చేస్తున్నారని చాలామంది పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామని నిరుపేదలకు అండగా గూడు కల్పించామని ఇందిరమ్మ ఇచ్చిన ప్రభుత్వం మాట నెరవేర్చుకుంటూ మరిన్ని ఇందిరమ్మ గృహాలు ఇవ్వడానికి ప్రత్యేక పథకాలు తీసుకొచ్చామని మీ ప్రభుత్వంలో నిజమైన వారికి గుర్తించకుండా మీ నాయకుడు లక్షల్లో డబ్బులు తీసుకున్నది వాస్తవం కాదా, రేపు కేసీఆర్ కాలనీ మీ బిఆర్ఎస్ నాయకత్వాన్ని తీసుకొని రండి ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలపై ప్రజా సమస్య కోణం పై వినిపిస్తే మీకు గౌరవం ఉంటుందా, కానీ మీ నాయకుల్ని అరెస్టు చేస్తున్నారని గగోలు పెట్టడం కరెక్ట్ కాదు అని ప్రజా సమస్యలపై పోరాటం చేసిన మాపై పదుల సంఖ్యలో అక్రమ కేసులు పెట్టిన ఘనత మీది అని మీ ప్రభుత్వ ఆయాంలో వృద్యాప పింఛన్లు సైతం దొంగ పాసుబుక్కులు సృష్టించి ప్రజల సొమ్మును దోసుకుంది మీరు కాదా మరోసారి కాంగ్రెస్ నాయకులపై నాయకత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ముసుగులో ప్రతిపక్షాలపై దాడి
# అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

### - రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు మాట్ల మధు

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 06 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల మాజీ సర్పంచ్ మాట్ల మధుమాట్లాడుతూ.. అధికారం ఉంది కదా అని మాపై దాడులు చేయడం సరికాదని ప్రజల పాలన ముసుగులో ప్రతిపక్షాల మీద దాడి చేయడం కరెక్ట్ కాదు అని మీరు ఎన్ని పార్టీలు మారి ఎక్కడ ఉన్నారో ప్రజలకు తెలుసునని బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసుడు మానుకోవాలని సిరిసిల్ల తంగళ్ళపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం చేస్తున్నారు కేకే మహేందర్ రెడ్డి తెలుసుకోవాలని కేకే అనుచరులు దళిత నాయకులపై సోషల్ మీడియా నాయకుల పై ఇష్టానికి అనుసారంగా బెదిరింపులకు గురి చేస్తున్నారని నన్ను కూడా నాతో తిరిగే నాయకులు పై బెదిరింపులకు గురి చేస్తున్నారని నాపై నా కుటుంబానికి సంబంధించిన వ్యక్తులపై బెదిరింపులకు గురి చేస్తూ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ప్రజాక్షేత్రంలో గెలవని వ్యక్తులు మమ్మల్ని తిట్టడం సిగ్గుచేటు అని మీ నాయకుడు లాగా మాకు కేటీఆర్ బూతులు సంస్కృతి నేర్పలేదు అనిమా నాయకుడు సంస్కారం నేర్పిండు అని ప్రజల ద్వారా గెలిచిండు అని ప్రజలకు అండగా ఉండడం నేర్చుకున్నామని ముందు మా పార్టీలో ఉండి మా నాయకుల సంకలు నాకి ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు తీసుకొని మీ పార్టీలకు వచ్చే నాయకుడు గురించి పదిమందికి తెలుసునని నాలుగు పార్టీల మారిన నీకే ఇంతగానం ఉంటే ఒకే పార్టీలో ఉండి ప్రజలకు సేవ చేస్తున్న మాకు ఎంత ఉండాలి అని ప్రజలను ఎలా ఇబ్బంది పెడుతున్నారు నీ వల్ల మీ నాయకులు ఎలా ఇబ్బంది పడుతున్నారో బయట ప్రజలకు గురించి తెలుసుకో అంటూ మరొకసారి వ్యక్తిగత ఆరోపణలు దిగితే మిమ్మల్ని ముట్టడిస్తామని ఈ



సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆపన్న హస్తం కాదు – భాస్మాసుర హస్తం...

### - అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక) జిల్లాప్రతినిధి: డిసెంబర్–06. కాంగ్రెస్ ఆరు అబద్దలు అరవై ఆరు మోసలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆర్ఆర్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గారు పాల్గొనడం జరిగిందిఅనంతరం ఎన్టీఆర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన భహిరంగ సభలో ఎమ్మెల్యే ధన్ పాల్ గారు మాట్లాడుతు..గత ప్రభుత్వం బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో ప్రజలు గోస పడి మార్పు కోసం అని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే అధికారం లోకి రాగానే 100 రోజుల్లో అమలు చేస్తానన్న గ్యారంటీలు, హామీలు ఏడాది పాలన పూర్తి అవుతున్న ఒక్క గ్యారంటీ పూర్తిగా అమలు చేసిన పాపాన పోలేదన్నారు.కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి, నియంతల వ్యవహారించి దశబ్ది ఉత్సవాలు జరిపితేనే ప్రజలు తగిన బుద్ది చెప్పి ఫామ్ హౌస్ కి పరిమితం చేసిౖరు అని ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి పోయినోడి జుట్లనుండి తెలిండని ఏడాదికే విజయోత్సవాలు అని ప్రజాధనం వృధా చేయడం మొదలు పెట్టిండు అన్నారు దశబ్ది ఉత్సవాలకు సారూను, కారును ఇంటికి పంపిన ప్రజలు , ఈ విజయోత్సవాలకు మీద ,రేవంత్ ను హస్తం పార్టీని బొంద పెట్టడం ఖాయం అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉన్న హిందూ దేవుళ్ళ పై ప్రమాణం చేసి ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలలో మీరు 100 రోజుల్లో అమలు చేస్తానన్నా గ్యారంటీలు,హామీలు ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని,ఏడాది పాలన తెలంగాణ భవితవ్యం అంధకారంలో నెట్టపడిందని అన్నారువిజయోత్సవాలు ఎవరి కోసం నిర్వహిస్తున్నారో , ఏ వర్గం ప్రజలు ఉత్సవలలో పాల్గొనాలో . ప్రజా ధనన్ని ఎందుకు వృధా చేస్తున్నారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు 15 వేలు. రైతు కూలీలకు 12 వేలు.ఎకరానికి 15000.ఎక కాలంలో 2



లక్షల రుణమాఫీ కాలేదని రైతులు ఉత్సవాలు చేయాలా అని ప్రశ్నించారు.మహిళలకు 2500, కల్యాణ లక్ష్మీ / షాది ముబారక్ ఆడబిడ్డలకు తులం బంగారం.చదువుకునే ఆడపిల్లలకు ఎలక్ట్రిక్ స్కూటి ఇవ్వలేదని ఉత్సవాలలో పాల్గొనలా ప్రశ్నించారు.అవ్వ.తాతలకు 4 వేల పెన్షన్, నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి.ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చారని యువత ఉత్సవాలు చేయాలా అని నిలదీశారు.ఇందిరమ్మ ఇండ్లు. యువ వికాసం.అంబేద్కర్ అభయ హస్తం కింద %ఎ ర్% లకు 12 లక్షలు.జర్నలిస్ట్ సోదరుల సంక్షేమానికి 100 కోట్ల నీది లేదు, వారికీ ఇండ్ల స్థలాల కేటాయింపు లేదని పండగలు చేసుకోవాలా అని ప్రభుత్వాన్ని నిలదీశారు.గత రెండు రోజుల కింద కాంగ్రెస్ మోసలకు నిరసనగా 28 రోజుల విజయోత్సవాలకు 28 ప్రశ్నలతో భహిరంగ లేఖ రాస్తే ముఖ్యమంత్రి సమాధానం లేదని కాని ఇక్కడ ఉన్న స్థానిక నాయకుల పాయంట్లు తడుస్తున్నాయన్నారు.దమ్ముంటే ముఖ్యమంత్రి రేవంత్ వస్తాడో. ఇంచార్జ్ మంత్రి వస్తాడో చర్చకు రమ్మని ఎమ్మెల్యే గా తను కాంగ్రెస్ ఏడాది పాలన 6 అబద్దాలు 66 మోసాలను బయట పెట్టడానికి సిద్ధం ఉన్నానని సవాల్ చేసాడు..అర్బన్ ఎమ్మెల్యే



గా ఉన్నన్ని రోజులు కాంగ్రెస్ నాయకుల అవినీతి అక్రమాలు సాగవు,సాగనివ్వను అని హెచ్చరించారు.నియోజకవర్గం అభివృద్ధికి తను ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని దానికోసమే నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు కేంద్ర సహాయ, సహకారంతోనే రాబోయే రోజుల్లో నిజామాబాద్ ను.స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు...కాంగ్రెస్ నాయకత్వం గల్లీ నుండి ఢిల్లీ వరకు అయోమయంలో పడ్డారని మోదీ నాయకత్వంలో బిజెపి హావకు హస్తం నేతలు ఆగం అయితుండ్రు అని దానికి మొన్న జరిగిన మహారాష్ట్రలో ఎన్నికలే ఉదాహరణ అన్నారు...కాంగ్రెస్ అంటే ఆపన్న హస్తం కాదు అది భాస్మాసుర హస్తం అని ప్రజలు తెలుసుకుంటుండ్రు అని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీని స్థానిక, కార్పొరేషన్ ఎన్నికల్లో బొంద పెట్టడం ఖాయం అన్నారు...కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా సోయి తెచ్చుకొని పాలన పైన దృష్టి పెట్టాలని ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.లేదంటే కెసిఆర్ కి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు కార్పొరేటర్లు. %దీజీవీ% నాయకులు, కార్యకర్తలు.తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ హై స్కూల్లో ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శన

హుజురాబాద్ డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక) విద్యార్థులలో సృజనాత్మకమైన ఆలోచనలు నైపుణ్యాలను వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శన చాలా దోహదపడుతుందని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్ కుమార్ తెలియజేశారు. సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో జరిగిన వైజ్ఞానికి ప్రదర్శనలో సునీల్ కుమార్ విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను ఎంతగానో వారి కృషిని కొనియాడారు.జమ్మికుంట లోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్లో నేడు వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రదర్శన తిలకించి ఎంతో ఆనందించి పిల్లల యొక్క ప్రదర్శనను కొనియాడారు. ఈ ప్రదర్శనలో తెలుగు భాష పై పదజాలం,నెలలు,వారాలు, తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు.అంతేకాక గణితం మరియు సైన్స్ విభాగాలలో ట్రయాంగిల్స్ అండ్ ప్రాపర్టీస్,వర్కింగ్



మోడల్ ఆఫ్ ది ఇంటీరియర్స్ యాంగిల్స్ ఆఫ్ పొలిగొన్, నెంబర్ సిస్టం ఆడిషన్స్ న్యూ మెథడ్స్ ఆఫ్ నేపియర్ స్ట్రిప్స్,మొదలైనవి మరియు హ్యూమన్ బాడీ బ్లడ్ సర్కులేషన్ అండ్ గ్లోబలైజేషన్, పొల్యూషన్ అండ్ ప్లాంట్స్, ఇంపార్టెన్స్ ఆఫ్ ప్లాంట్స్, వాటర్ ప్యూరిఫికేషన్ మొదలైనవి అలాగే సాంఘిక శాస్త్ర విభాగంలో



నాగార్జునసాగర్ డ్యాం మరియు అనేక మోడల్స్ ని ప్రదర్శించి వాటిని చక్కగా పిల్లలు వివరించి చెప్పడం జరిగింది. అంతేకాక ఇంగ్లీషు,హిందీ భాషల్లో పదజాలం వాటి యొక్క విశిష్టత వాటి ని వివిధ పద్ధతుల్లో ఎలా ఉపయోగించాలి అనే విషయాలపై చక్కగా పిల్లలు ప్రదర్శించి విశ్లేషణ చేయడం జరిగింది.

## పూరి జగన్నాథ్

# కొత్త పాడ్ కాస్ట్

టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరీ జగన్నాథ్ మరో కొత్త పాడ్ కాస్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. పూరీ సినిమాలను తెరకెక్కించడమే కాకుండా అప్పుడప్పుడు సోషల్ మీడియాలో ఫిలాసఫీ పేరిటా పాడ్ కాస్ట్‌లు చేస్తాడన్న విషయం తెలిసిందే. పూరి మ్యూజింగ్స్ అనే? పేరుతో పూరీ తన భావాలను వివిధ అంశాలపై మాట్లాడుతుంటాడు. ఈ విషయాలను యూట్యూబ్ వేదికగా అప్లోడ్ చేస్తూ ఉంటాడు. దీనికి ప్రేక్షకుల నుంచి కూడా మంచి ఆదరణ ఉంది. ఈ వారం పవర్ ఫిలాసఫీ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. పవర్ అంటే ఏంటి.. నాకు అది కావాలి ఇది కావాలి అని కోరుకోవడం పవర్ కాదు. అవి నాకు వద్దు అనుకోవడం పవర్. జీవితంలో కొన్ని కొన్ని వదులుకునే సత్తా ఉండటం పవర్. చెయ్యి చాచటం పవర్ కాదు దానం చేయటం పవర్. అంత చలిలో నీ ఒంటి మీద ఉన్న శాలువ తీసి పక్కవాడికి కప్పడం పవర్. దాచుకోవడం పవర్ కాదు. పదిమందికి పంచడం పవర్.



## విద్యార్థి నాయకుడి నుండి

# రాష్ట్ర నాయకుడిగా ఎదిగిన విక్కీ యాదవ్..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05:** నిజామాబాద్ జిల్లాలో విద్యార్థి నాయకుడి నుండి రాష్ట్ర నాయకుడిగా యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో సత్తా చాటిన తాజా మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల విఘ్నేష్ యాదవ్‌రాష్ట్రంలోనే (26500)పై చిలుకు ఓట్లతో 4వ స్థానంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి కైవసం చేసుకున్న జక్కుల విగ్నేష్ యాదవ్(విక్కీ). చిన్న తండ్రి క్రీ.శే జక్కుల శ్రీనివాస్ యాదవ్ (మాజీ కార్పొరేటర్) అడుగుజాడల్లో నడుస్తూ, కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా పేదలకు బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ,తనకు తోచిన సహాయం చేస్తూ చిన్నతనం నుండి వారి చిన్న తండ్రి దగ్గర నుండి కొన్ని రాజకీయ ఆశయా లు,కొన్ని విద్యలు నేర్చుకొని అంచలు అంచెలుగా ఎదిగినాడు.గల్లీ స్థానం నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగి,కాంగ్రెస్ పార్టీలో తాను చేసిన పనులు చూసి రాష్ట్ర పార్టీ కార్యవర్గం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయ కులు. తాను పడిన శ్రమను చూసి ఈ బుధవారం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పదవి కైవసం చేసుకున్నారు.తన విజయానికి తోడ్పడిన పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ కార్యకర్తలకు, తోటి సహచరులకు, మిత్రలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి



శాలువాతో ఘనంగా సన్మానించారు.కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటానని తెలిపారు.

# ఐదేళ్ల తర్వాత బాలీవుడ్‌లోకి..

గ్లోబల్‌స్టార్ ప్రియాంక చోప్రా ప్రస్తుతం హాలీవుడ్ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉంది. 'ది స్కై ఈజ్ పింక్' (2019) తర్వాత ఆమె మరే హిందీ సినిమాలో నటించలేదు. ప్రియాంకచోప్రా ఇక పూర్తిగా బాలీవుడ్‌కు దూరం కానుందనే వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ పత్రికకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో హిందీ చిత్రసీమలోకి పునరాగమనంపై ప్రియాంక చోప్రా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. 'వచ్చే ఏడాది తప్పకుండా బాలీవుడ్ సినిమా చేయబోతున్నా. ఖాళీ సమయాల్లో ముంబయికి విచ్చేసి ఇక్కడి దర్శకుల స్క్రిప్ట్స్ వింటున్నా. మంచి కథతో హిందీ ప్రేక్షకుల్ని పలకరిస్తా' అని ప్రియాంకచోప్రా పేర్కొంది. ఇదిలా వుండగా ప్రియాంకచోప్రా, అలియాభట్, కత్రినాకైఫ్ ప్రధాన పాత్రల్లో ఫరాన్‌అక్తర్ దర్శకత్వంలో 'జీలే జరా..' చిత్రం మూడేళ్ల క్రితం మొదలై మధ్యలో ఆగిపోయింది. ప్రియాంక చోప్రా హాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉండటం వల్ల డేట్స్ ఇష్యూస్‌తో ఆ సినిమా ఆగిపోయిందని బాలీవుడ్‌లో ప్రచారం జరిగింది. ఈ వార్తలపై ప్రియాంకచోప్రా స్పందిస్తూ 'వాటిలో ఏమాత్రం నిజం లేదు. ఆ సినిమా ఎందుకు ఆగిపోయిందో మీరు నిర్మాణ సంస్థను అడిగితే బాగుంటుంది' అని సమాధానమిచ్చింది. దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రియాంకచోప్రా బాలీవుడ్ సినిమా సన్నాహాల్లో ఉండటం ఆసక్తికరంగా మారింది.





# 'యుఫోరియా'లో భూమిక

నూతనతారాగణంతో దర్శకుడు రూపొందిస్తున్నయూత్‌ఫుల్ సోషల్‌డ్రామా 'యుఫోరియా'. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న బర్నింగ్ ఇష్యూస్‌ను దర్శకుడు గుణశేఖర్ ఈ సినిమాలో చర్చిస్తున్నారు. ఇటీవలే సెకండ్ షెడ్యూల్‌ను మొదలుపెట్టారు. ఈ సినిమాలో సీనియర్ కథానాయిక భూమిక కీలక పాత్రను పోషిస్తున్నది. 20 ఏండ్ల క్రితం మహేష్‌బాబు హీరోగా గుణశేఖర్ దర్శకత్వంలో వచ్చిన 'ఒక్కడు' చిత్రంలో భూమిక నాయికగా నటించిన విషయం తెలిసిందే. సుదీర్ఘ విరామం తర్వాత వీరిద్దరూ కలిసి పనిచేస్తుండటం విశేషం. ఈసందర్భంగా వీడియో గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో భూమిక శక్తివంతమైన పాత్రలో కనిపిస్తుందని, ఆమె పాత్ర విషయంలో దర్శకుడు గుణశేఖర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చిత్ర బృందం పేర్కొంది. సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లికితా యలమంచిలి తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ పతాకంపై నీలిమ గుణ నిర్మిస్తున్నారు. కాలభైరవ సంగీతాన్నందిస్తున్నారు.

# పుష్ప- ది రూల్ : అల్లు అర్జున్ మాస్ జాతర




గత కొద్ది వారాలుగా దేశం మొత్తం, అన్ని భాషల్లో ఎక్కడ చూసినా 'పుష్ప -2' చర్చనే నడుస్తున్నది.. 'పుష్ప అంటే ఫైర్ అనుకుంటివా.. కాదు వైల్డ్ ఫైర్' అని ట్రైలర్‌లో చూపించిన డైలాగ్ తరహాలోనే పుష్పరాజ్ మేనియా ఓ దావానంలా వ్యాపించింది.. అందుక్కారణం పార్ట్-1లో పుష్పరాజ్ పాత్ర క్రియేట్ చేసిన ఇంపాక్ట్ అని చెప్పొచ్చు.. ముఖ్యంగా మాస్ ఆడియన్స్‌కి పుష్పరాజ్ బాగా చేరువయ్యాడు.. దీనితోపాటు 'పుష్ప' బాక్సఫీస్ వద్ద అద్భుత విజయం సాధించటం, అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు గెలుచుకోవడంతో 'పుష్ప -2'పై అంచనాలు ఆకాశాన్నంటాయి. పాట్నా మొదలుకొని మొన్నటి హైదరాబాద్ ప్రీ రిలీజ్ ఈవెంట్ వరకు చిత్ర బృందం దూకుడుగా చేసిన ప్రమోషనల్ కార్యక్రమాలు సినిమాపై మరింత క్రేజ్‌ని పెంచాయి.. ఇక విడుదలకు ముందే అనేక రికార్డులు బద్దలుకొట్టింది పుష్ప 2. ప్రీ రిలీజ్, ప్రీ బుకింగ్స్ లో కొత్త రికార్డులు నెలకొల్పింది. ఆరు భాషల్లో 12 వేలకిపైగా థియేటర్లలో విడుదలైన ఏకైక తెలుగు సినిమాగా నిలిచింది.. మరి ఇన్ని భారీ అంచనాల మధ్య విడుదలైన 'పుష్ప 2' అంచనాలను అందుకున్నాడా? బాక్సాఫీసు బరిలో పుష్ప దూకుడు ఎలా ఉండబోతున్నది ? మూడేళ్ల అభిమానుల నిరీక్షణకు తగిన ప్రతి ఫలం దక్కిందా? ఇవన్నీ తెలుసుకోవాలంటే రివ్యూ లోకి వెళ్లాల్సిందే. కథ గురించి..: ఎర్రచందనం సిండికేట్‌కు తిరుగులేని నాయకుడిగా ఎదిగిన పుష్ప రాజ్ (అల్లు అర్జున్) భార్య శ్రీవల్లి (రష్మిక మందన)తో కలసి హాయిగా జీవితం సాగిస్తుంటాడు.. ఓ రోజు తన ఊర్లోకి ముఖ్యమంత్రి పర్యటనకు వస్తాడు. సీఎంని కలవడానికి వెళ్తున్న పుష్పని ఆయనతో ఓ ఫోటో దిగమని కోరుతుంది శ్రీవల్లి. అయితే అక్కడ పుష్పరాజ్‌కి అవమానం ఎదురవుతుంది.. ఒక స్మగ్లర్‌తో ఫోటో దిగడమా? అని సీఎం హేళన చేస్తాడు. దీంతో ఈగో హర్ట్ అయిన పుష్పరాజ్ మఖ్యమంత్రినే మార్చేయాలని గట్టి నిర్ణయించుకుంటాడు. అయితే దానికి చాలా డబ్బు కావాలి. అందుకోసం ఎన్నో వ్యూహాలను రచించాల్సి ఉంటుంది.. మరి ఆ డబ్బు కోసం పుష్పరాజ్ ఏం చేశాడు? అతని ప్రయత్నాలను పోలీస్ ఆఫీసర్ షెకావత్ (ఫాహాద్ ఫాజిల్) ఎలా అడ్డుకున్నాడు? తన ఇంటి పేరు కోసం పోరాడుతున్న పుష్పకి ఆ పేరు దక్కిందా? చివరకు పుష్పరాజ్ తన లక్ష్యాన్ని నెరవేర్చుకునే క్రమంలో వేసిన ఎత్తుగడలు ఏమిటి? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.. ఇక దాన్ని తెరపై చూడాల్సిందే.. కథా విశ్లేషణ: ఎర్రచందనం కూలీ నుంచి స్మగ్లింగ్ సిండికేట్‌కు లీడర్‌గా పుష్ప ఎదిగిన వైనాన్ని పుష్ప ది రైజ్‌లో చూశాం. సిండికేట్‌కు లీడర్ అయ్యాక పుష్పరాజ్ ఆధిపత్యం ఎలా సాగిందనే అంశాన్ని ఈ రెండో భాగంలో ఆవిష్కరించారు.. జపాన్ పోర్ట్ యాక్షన్ సీక్వెన్స్‌తో కథ మొదలౌతుంది. ఫ్యాన్స్ ఎలాంటి ఎంట్రీ కోరుకుంటారో అంతలా మాస్ ని మెస్మరైజ్ చేస్తూ పుష్ప తెరపైకి రావడం అలరిస్తుంది. ఫస్ట్ హాఫ్ ఎక్కువగా హీరో రైజ్ పై ద్రుష్టి పెడుతూ, హీరోయిజాన్ని హైలట్ చేస్తూ ముందుకు సాగుతోంది. సీఎం ఫోటో ఎపిసోడ్ బాగా కుదిరింది. ఫస్ట్ హాఫ్‌లో ఎక్కువ శాతం పుష్ప క్యారెక్టర్ చుట్టూ డ్రామాని అల్లుకున్నాడు దర్శకుడు. అయితే డ్రామా ఎక్కడా బోర్ కొట్టకుండా ఎంగేజింగ్‌గా అనిపిస్తుంది. దీనికి కారణం.. అల్లు అర్జున్ పవర్ ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్. పుష్ప క్యారెక్టర్‌ని డిజైన్ చేసిన తీరు అంత బాగా కుదిరింది.




ఇంటర్వెల్‌లో అసలు సిసలు కాన్‌ఫ్లిక్ట్ పాయింట్ తెరపైకి వస్తుంది . పుష్పరాజ్, పోలీస్ ఆఫీసర్ షెఖావత్ పాత్రల మధ్య వచ్చే సవాల్ సెకండ్ హాఫ్‌పై అంచనాలు పెంచుతుంది. చేజ్ సీక్వెన్స్‌తో మొదలైన సెకండ్ హాఫ్ తర్వాత వచ్చే జాతర ఎపిసోడ్‌తో పుష్ప ఇచ్చే అడ్రినలిన్ రష్ పతాక స్థాయికి చేరుతుంది. ఇక జాతర ఎపిసోడ్ హైలైట్‌గా చెప్పొచ్చు. ఇందులో యాక్షన్, డ్యాన్స్ అభిమానులు పండగ చేసుకునేలా వుంటుంది. టోటల్‌గా ఎపిసోడ్‌ని డిజైన్ చేసిన తీరు అద్భుతం అనిపిస్తుంది.. హై ఇంటెన్సిటీ యాక్షన్, ఎమోషన్స్‌తో ఆ ఎపిసోడ్ ఇంపాక్ట్‌ని క్రియేట్ చేసింది. అయితే ఒక దశలో కథ కాస్త పక్కకు జరిగి ఎపిసోడ్స్ పైనే కథనాన్ని నడిపిస్తున్న భావన కలుగుతుంది. అయితే సుకుమార్ ఇక్కడే తన స్క్రీన్ రైటింగ్‌తో మేజిక్ చేశారు.. పుష్పలోని మరో కోణాన్ని చూపిస్తూ హీరోయిజాన్ని నెక్స్ట్ లెవల్‌లో ఎలివేట్ చేయడానికి ప్రయత్నించాడు. ఈ ఎపిసోడ్స్, మాస్ ఎలివేషన్స్ పక్కా కమర్షియల్ కొలతల్లో అమరాయి. ఇవన్నీ ఒక ఎత్తుఅయితే పుష్ప ర్యాంపేజ్ క్లిప్ హ్యాంగర్ మూడో భాగంపై ఆసక్తిని పెంచింది. నటీనటుల పనితీరు: పుష్ప క్యారెక్టర్ అల్లు అర్జున్ కెరీర్‌లో ఓ మైల్ స్టోన్. తొలి పార్ట్‌లో నటనకు జాతీయ అవార్డ్ అందుకున్న బన్నీ.. ఇప్పుడు పుష్ప ది రూల్ లో తన నట విశ్వరూపం చూపించాడు. తెరపై పుష్ప తప్పితే మరో క్యారెక్టర్ కనపడదు.. అంతటి స్క్రీన్ ప్రజెన్స్ తో అల్లు అర్జున్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ కనబరిచాడు. మాస్ ఎలివేషన్స్, డైలాగ్ డిక్షన్స్, యాక్షన్, డ్యాన్స్ ఇలా అన్నిట్లో అభిమానులను మెప్పించాడు.. నిజంగానే పుష్ప అంటే వైల్డ్ ఫైర్ అనిపించాడు. జాతర ఎపిసోడ్‌లో బన్నీ నటన పతాక స్థాయికి చేరింది. రష్మిక తనదైన అభినయంతో అలరించింది. పుష్పరాజ్, శ్రీవల్లి మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఓ సందర్భంలో రష్మిక చెప్పే నాన్ స్టాప్ డైలాగ్ ఆకట్టుకునేలా వుంటుంది. ఫాహాద్ ఫాజిల్ మరోసారి తన నేచురల్ పెర్ఫార్మెన్స్‌తో కట్టిపడేశాడు. పుష్ప, ఫాహద్ మధ్య వచ్చే సీన్స్ అద్భుతంగా కుదిరాయి. జగపతి బాబు, రావు రమేష్, సునీల్, అనసూయ భరద్వాజ్ తమ పరిధుల మేరకు న్యాయం చేశారు. ఇక శ్రీలీల కిస్సిక్ డ్యాన్స్ నెంబర్ ఆడియన్స్‌కి బోనస్. బన్నీతో పోటీపడి మరీ డ్యాన్స్‌తో అదరగొట్టింది.సాంకేతికంగా సినిమా అత్యున్నతంగా వుంది. ప్రతి క్రాఫ్ట్ లో రిచ్ నెస్ కనిపించింది. దేవిశ్రీ ప్రసాద్ పాటలు వినడానికి చూడటానికి విజువల్ ఫీస్ట్‌లా వున్నాయి. కిస్సిక్, పీలింగ్స్ పాటలకు థియేటర్స్‌లో విజిల్స్ మోత మోగించాయి. జాతర సాంగ్ గూస్ బంప్స్ తెప్పిస్తుంది. ఆ సాంగ్‌లో బన్నీ డ్యాన్సులు వేరే లెవల్. నేపథ్య సంగీతం కొన్ని చోట్ల పూనకం తెప్పించేలా వుంది. క్యూబా కెమెరా పనితనం నెక్స్ట్ లెవల్‌లో వుంది. పుష్ప ప్రపంచాన్ని మరింత గ్రాండియర్‌గా చూపించాడు. ఎడిటింగ్ కాస్త షార్ప్‌గా ఉండాల్సింది. కొన్ని సాగదీత సన్నివేశాలు వున్నాయి. ఎస్. రామకృష్ణ మోనికా నిగోత్రే ప్రొడక్షన్ డిజైన్ టాప్ క్లాస్‌లో తెరపై కనిపించింది. సుకుమార్‌లో డైలాగ్ రైటర్ చాలా చోట్ల మెరుస్తాడు. 'పుష్ప అంటే నేషనల్ అనుకుంటిరా.. ఇంటర్నేషనల్', 'పుష్ప అంటే ఫైర్ కాదు వైల్డ్ ఫైర్' డైలాగ్స్ ప్లేస్‌మెంట్ బాగా కుదిరింది. మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడక్షన్ వాల్యూస్ తెలుగు సినిమా స్థాయిని మరో మెట్టు పెంచేలా అనిపించాయి.. ఇప్పటికే నెలకొన్న హైప్ దృష్ట్యా పుష్పరాజ్ బాక్సఫీస్ జైత్రయాత్రకు ఇక ఎదురు ఉండదనే అనిపిస్తున్నది.. ఈ లాంగ్ వీకెండ్ లో రికార్డు స్థాయిలో కలెక్షన్స్ రాబట్టే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

చందుర్తి ,డిసెంబర్ 06.(తెలంగాణ పత్రిక):చందుర్తి మండలంలోని కిష్టంపేట గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు, నాయకులు,అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించడం జరిగింది అన్నారు. అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి “సింబల్ ఆఫ్ నాలెడ్జ్”గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో



గ్రామస్తులు, నాయకులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా మాజీద్ ఖాన్

సిరిసిల్ల, డిసెంబర్ 06.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం యువజన కాంగ్రెస్ కి జరిగిన ఎన్నికల్లో సిరిసిల్ల కి చెందిన మాజిద్ ఖాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పోటీ పడి ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోనే అత్యధిక ఓట్లతో (22,020) భారీ విజయం సాధించారు. ఈ సందర్భంగా మాజిద్ మాట్లాడుతూ తన మీద నమ్మకం తో ఇన్ని ఓట్లు వేసి గెలిపించిన రాష్ట్ర యువత కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. 2008 లో ప్రారంభం ఐన తన రాజకీయ జీవితంలో %చీూఖ×% లో వివిధ



హోదాలలో జిల్లా కార్యదర్శిగా, సిరిసిల్ల అధ్యక్షునిగా, తర్వాత యువజన కాంగ్రెస్ అసెంబ్లీ సిరిసిల్ల అధ్యక్షునిగా, 2021 -22 మధ్య రాష్ట్ర కార్యదర్శిగా , 2022-24 వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవంతో ఇపుడు మరింత ముందుకు పోతానని అన్నారు. తన విజయానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ, తనతో పాటు గెలిచిన అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# సూర్యాపేటలో సామాన్యులు బతికే పరిస్థితి లేదు

### -30 ఏళ్లుగా నివాసం ఉంటున్న మా ఇంటి నెంబర్ రద్దుచేసి నల్లా కనెక్షన్ కట్ చేస్తామంటున్నారు
### -మా కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవడం తప్ప మాకు వేరే దారి లేదు
### -అక్రమార్కులకు కొమ్ముకాస్తూ అవినీతికి సహకరిస్తున్న మున్సిపల్ అధికారులు



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 06

30 ఏళ్లుగా నివాసం ఉంటున్న మా సొంత స్థలంలో ఇల్లు కట్టుకొని తీసుకున్న ఇంటి నెంబర్ను రద్దు చేయడంతో పాటు ఇప్పుడు నల్ల కనెక్షన్ తొలగిస్తామని మున్సిపల్ అధికారులు వచ్చారని వారు పెట్టే ఇబ్బందులతో మా కుటుంబం మొత్తం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డకు చెందిన రాచకొండ సాయిబాబా రమణ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారి నివాసం వద్ద విలేకరులకు తమ గోడ్ వెల్లబోసుకున్నారు. తాము 1998లో తాళ్లగడ్డలోని సర్వేనెంబర్ 780లో మూడు గుంటల జాగాను గోపగాని వెంకటేశం నుంచి కొనుగోలు చేశామని అందుకు సంబంధించిన అన్ని రకాల డాక్యుమెంట్ల తమ వద్ద ఉన్నాయన్నారు. కాగా 2012లో దొంగ పహానితో కట్టెకోల నరసింహారావు నుంచి కొనుగోలు చేసినట్లు పాలడుగు పరశురాములు అనే వ్యక్తి తాము గదులు నిర్మిస్తుండగా తమ వద్దకు వచ్చి గొడవ చేయడంతో తాము కోర్టుకు వెళ్ళామన్నారు. కేసు కోర్టులో నడుస్తుండగా 2024లో మా డాక్యుమెంట్లు అన్ని మున్సిపల్ అధికారులకు సమర్పించి ఇంటి నెంబర్ 1-1-43/3/3 తీసుకున్నామన్నారు. మా స్థలం పంచాయతీ కోర్టులో ఉండగా తాము కోర్టు సూచనల మేరకు మున్సిపల్ అధికారులకు నా వద్ద ఉన్న అన్ని రకాల లింక్ డాక్యుమెంట్లను చూపించాను కానీ పాలడుగు పరుశురాములు అనే వ్యక్తి తన వద్ద ఉన్న డాక్యుమెంట్లను నేటి వరకు చూపించలేదన్నారు. గత 30 సంవత్సరాలుగా మేము అసలైన భూమి యజమాని వద్దనే భూమి కొనుగోలు చేసి ఉంటున్నామని తెలిపారు. ఈ చుట్టుపక్కల ఉన్న వారంతా వెంకటేశం దగ్గర కొనుగోలు చేసిన వారేనని ఒక్క పాలడుగు పరశురాములు మాత్రం కట్టెకోల నరసింహారావు వద్ద ఎలా కొనుగోలు చేశారని ఆయన ఎలా అమ్మడని ప్రశ్నించారు. కటకోల నరసింహారావు ది కాని భూమి పాలడుగు పరశురాములకు అమ్మినట్లు దొంగ పత్రాలు సృష్టించి మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. పాలడుగు పరశురాములు కు మున్సిపల్ అధికారులు అండగా ఉంటూ మా ఇంటి నెంబర్ను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం నల్ల కనెక్షన్ తొలగించేందుకు వచ్చారని మేము ఇంట్లో ఎలా ఉండాలని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి నా పత్రాలు పాలడుగు పరుశురాములు పత్రాలు చూసి ఎవరివి దొంగ పత్రాలో గుర్తించి నాకు తగిన న్యాయం చేయాలన్నారూ. 30 సంవత్సరాలుగా నివాసముంటున్న స్థలాన్ని కబ్జా చేయాలనుకుంటున్నారని అందుకు అధికారులు సహకరిస్తున్నారని నిరుపేద వాడినైనా నేను నా వద్ద న్యాయంగా అన్ని పత్రాలు ఉన్నప్పటికీ కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా ఎంతో నష్టపోయానని కుటుంబంతో సహా ఆత్మహత్య తప్ప నాకు వేరే శరణ్యం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి ఆ డాక్యుమెంట్లను పరిశీలించి చుట్టుపక్కల స్థానికులను అడిగి తెలుసుకుని నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# డా.బాబా సాహెబ్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన - సూర్యాపేట జిల్లా కమిటి

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 06

భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ ర్ధంతి మహా పరి నిర్వాణ్ దివస్ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక %ుజీూ% ప్రెస్ క్లబ్ నందు %ుజీూ% జిల్లా కమిటీ సభ్యులు నవాబ్ జాని, బయ్యారపు రవీంద్ర, నందిగామ నాగేందర్, కొత్తపల్లి మధు,కొల్లోజు నాగేంద్రా చారి, కొత్తపల్లి కుమార్ తదితరులు మహనీయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06: తెలంగాణ పత్రిక

శుక్రవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు కౌన్సిలర్లు, కో కన్వీనర్ కృష్ణ గౌడ్,నాయకులు కలసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం, అసమానతలు, వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ సృష్టికర్త, న్యాయ కోవిదుడు, రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు అని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వంజరి. జయరాజ్, ఆర్కే.శ్రీనివాస్ భీమరి కిషోర్,మాజీ కౌన్సిలర్లు సోహెల్, పట్టణ కోకన్వీనర్. జుబేర్ అహ్మద్, నాయకులు మహమ్మద్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో డా.. బి ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక)6హనుమకొండలోని న్యూ లయోలా హై స్కూల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి నిర్వహించడం జరిగింది, అంబేద్కర్ చిత్రపటానికి స్కూల్ క రెస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ ప్రిన్సిపల్ కర్రే చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ కృషి వల్ల ఈనాడు



బలుగు బలహీన వర్గాల ప్రజలు చదువు ఉద్యోగ రాజకీయాల్లో రాణిస్తున్నారని సామాజిక న్యాయం వైపు ప్రయాణానికి ఆయన రాసిన రాజ్యాంగమే దిక్సూచిగా మారిందని ప్రపంచంలోనే గొప్ప మేధావిగా గుర్తింపు లభించినటువంటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అలాంటి మహనీయుని అడుగుజాడల్లో అందరూ నడవాలని వారి ఆశయాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం%ణతీ.దీ.=% అంబేద్కర్ గారి ఆశయాలను కొన సాధిద్దాం

%జూవీ% నగర కార్యదర్శి గుడికందుల సత్యంకరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06, తెలంగాణ పత్రిక: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా ఈరోజు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వ్యవహరిస్తుందని అన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా కార్మిక హక్కుల చట్టాలను నిర్వీర్యం చేస్తుందని, రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి కార్పోరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తుందని అన్నారు. ఒకపక్క దేశం కోసం ధర్మం కోసం సూక్తులు చెబుతూ దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా అమ్మి వేస్తుందని అన్నారు. బేటి బచావో బేటి పడావో అంటూనే, దేశంలో మహిళలపై ఆగాయిత్యాలు పెరగడానికి బిజెపి విధానాలు దోహదం చేస్తున్నాయని అన్నారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించిన నరేంద్ర మోడీ కళ్ళు తెరవలేదని అన్నారు. భారతదేశానికి బంగారు పథకాలు అందించిన మహిళా



రెజ్లర్ల పై బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ లైంగికంగా వేధించిన క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదని అన్నారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే మతోన్మాద శక్తులను ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీలు ప్రజలంతా ఐక్యమై ఎదుర్కో కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంపల్లి శ్రీనివాస్, సదానందం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుడి నుండి రాష్ట్ర నాయకుడిగా ఎదిగిన:విక్కీ యాదవ్....





నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06...నిజామాబాద్ జిల్లాలో విద్యార్థి నాయకుడి నుండి రాష్ట్ర నాయకుడిగా యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో సత్తా చాటిన తాజా మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల విఘ్నేష్ యాదవ్ రాష్ట్రంలోనే (26500) పై చిలుకు ఓట్లతో 4వ స్థానం లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి కైవసం చేసుకున్న జక్కుల విగ్నేష్ యాదవ్(విక్కీ). చిన్న తండ్రి శ్రీ.శే జక్కుల శ్రీనివాస్ యాదవ్ (మాజీ కార్పొరేటర్) అడుగుజాడల్లో నడుస్తూ, కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా పేదలకు బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ,తనకు తోచిన సహాయం చేస్తూ చిన్నతనం నుండి వారి చిన్న తండ్రి దగ్గర నుండి కొన్ని రాజకీయ ఆశయాలు,కొన్ని విద్యలు నేర్చుకొని అంచలు అంచెలుగా ఎదిగినాడు. గల్లీ స్థానం నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగి,కాంగ్రెస్ పార్టీలో తాను చేసిన పనులు చూసి రాష్ట్ర పార్టీ కార్యవర్గం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు. తాను పడిన శ్రమను చూసి ఈ బుధవారం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పదవి కైవసం చేసుకున్నారు. తన విజయానికి తోడ్పడిన పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ కార్యకర్తలకు, తోటిసహచరులకు,మిత్రలందరికీధన్యవాదాలు రేవంత్‌రెడ్డినిబుధవారంమర్యాదపూర్వకంగాకలిసిశాలువాతోఘ నంగాసన్మానించారు. కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటానని తెలిపారు.

# జ్ఞానానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తి అంబేద్కర్ - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ .





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధిడిసెంబర్ 06: డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు పాల్గొని మొదట పులంగ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది, అనంతరం బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి నాయకులు కర్తకర్తలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ గారు మాట్లాడుతు..అంబేద్కర్ గారు ఒక జాతికి నాయకుడు కాదని అంతర్జాతీయ నాయకుడిగా ఈ రోజు ప్రపంచ దేశాలు సైతం గౌరవించే ఒక శక్తిగా అంబేద్కర్ గారు ఏదగడం భారతీయులుగా మనం గర్వించదగ్గ విషయం అన్నారు ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి జ్ఞానానికి ప్రతికగా నిలిచిన వ్యక్తి అంబేద్కర్ గారని అటువంటి మహనీయున్ని స్వయంగా ఐక్యరాజ్య సమితి సింబల్ ఆఫ్ నాలెడ్జ్ గా గుర్తించడం జరిగిందన్నారు అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగమే తమకు పవిత్ర గ్రంధం అని అంబేద్కర్ గారు కల్పించిన హక్కుతోనే తను ఎమ్మెల్యే గా సేవచేయడం జరుగుతుందని,ఆ హక్కులతోనే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ గారి పేరు, ప్రతిష్టలు ప్రపంచదేశాలకు విస్తరించే విదంగా పంచాతిర్ధల పేరుతో అతని పుట్టుక దగ్గర నుండి ఆయన గడిపిన ప్రదేశలన్ని పంచతీర్ధల పేరుతో ఐదు క్షేత్రాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు అంబేద్కర్ గారు కలలు కన్నట్లు వారి ఆశయాలకు అనుగుణంగా బిజెపి అధికారంలోకి వచ్చాక బడుగు బలహీన వర్గాలకు సమూచిత న్యాయం కల్పించడం జరుగుతుందని అందులో భాగంగా ఒక మైనారిటీ వ్యక్తి అబుల్ కలామ్ గారిని, దళిత సామజిక వర్గం నుండి రామ్ నాథ్ కోవిద్ గారిని, గిరిజన సామజిక వర్గం నుండి ద్రౌపతి మూర్మ్ గారిని రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపిదని అన్నారు అంబేద్కర్ గారి ఆశయాలకు, ఆకాంక్షాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు పోతుందని ప్రతి పౌరుడు అంబేద్కర్ గారిని వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించాఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోగాలతో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

నిజామాబాద్. (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి.డిసెంబర్06.. సైన్స్.గణితంలో ప్రయోగాలతో ఉన్నత లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో జిల్లాస్థాయి ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మోడీ హయాంలో దేశం వైజ్ఞానిక పరంగా ప్రపంచానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఇందుకు చంద్రయాన్-2 విజయమే ఉదాహరణ అన్నారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. ఫెయిల్యూర్ అనేది సక్సెస్ కు తొలిమెట్టు అన్నారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్. డీఈవో అశోక్. డీఐఈవో రవికుమార్.డైట్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్. ఏడీ నాగజ్యోతి.అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష. కార్యదర్శులు, స్థానిక కార్పొరేటర్ పాల్గొన్నారు.

# 47 డివిజన్ లో అంబేద్కర్ కి ఘన నివాళులు

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6(తెలంగాణ పత్రికపశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ బోడ గుట్టలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మహనీయునికి పూలమాల వేసి నివాళులర్పించిన 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్ గంగుల రాజి రెడ్డి సత్యవరం మధుకర్ అశోక్ ఇమ్మడి నాగరాజు సురేందర్ యాదగిరి దేవర రమేష్ వంశి శ్రీకాంత్ సదానందం మరియు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 68వ వర్ధంతి ఘనంగా నివాళులు

## -ఎం జె ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 06 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి 68 వర్ధంతి ఘన నివాళులు అర్పించి అనంతరం మాటలు వారు మాట్లాడుతూ అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి. అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత. భారత రాజ్యాంగ నిర్మాత, ఒక భారతీయ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్త మరియు సంఘ సంస్కర్త, రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించిన మరియు భారతదేశం యొక్క చట్టం మరియు న్యాయానికి మొదటి మంత్రి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను న్యాయ మంత్రిగా ఎంచుకున్నారు ఎందుకంటే ఆయనకు న్యాయశాస్త్రంలో నైపుణ్యం మరియు సామాజిక న్యాయం పట్ల ఆయనకున్న నిబద్ధత కారణంగా . అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషి ఆయనను తగిన అభ్యర్థిని చేసింది. అని కొనియాడారు పేదలపాలిటఆశాజ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి, అసమానతలనే చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగుల వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క, కుల, మత, వర్గ, వైషమ్యాలు లేని జాతికోసం అహర్నిశలు శ్రమించిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. ప్రతి దళితుడి పుస్తకంలో ఆయనో అక్షరం. భారత జాతికి దిక్సూచిగా నిలిచి కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలనా దక్షుడు, అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకాలను రెపరెపలాడించిన ధన్యజీవి అంబేద్కర్.ప్రపంచ రాజ్యాంగ చరిత్రలన్నింటినీ అవలోకించి భారతదేశానికి అత్యుత్తమంగా రాజ్యాంగ చరిత్రను రచించిన ప్రపంచం గర్వించదగిన మేధావి అంబేద్కర్. తాత్వికుడు, మహావిద్యావేత్త, అన్నింటినీ మించి గొప్ప దేశభక్తుడు. తన పోరాటంలో అంబేద్కర్ అనేకమందికి బద్ధశత్రువైనప్పటికీ అణగారిన వర్గాల హక్కుల సాధనకోసం అలుపెరుగక పోరాడిన యోధుడు. చట్ట సభల్లో దళితుల స్వరాన్ని వినిపించిన పార్లమెంటేరియన్. 'నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు, జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావ్' అని చెప్పే అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదు, అతీత శక్తి. ఒక ఉద్యమం, సామాజిక సమానత్వం కోసం ఉద్యమం సాగించిన రథసారథి. క్యాస్ట్ లెస్, క్లాస్ సొసైటీ సాధనే ధ్యేయంగా పోరాడిన ప్రభంజనం.అంటరానితనం అనే మహమ్మారిని భారత సమాజం నుండి పారద్రోలడానికి తీవ్రకృషి కల్పించిన మహనీయులలో ప్రముఖులు డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్భారతదేశ స్వాతంత్ర్య ప్రచారం మరియు చర్చలలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యం తరువాత, అతను భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీకి ఛైర్మన్ అయ్యాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, అతను మొదటి చట్టం మరియు న్యాయ మంత్రి మరియు భారత రాజ్యాంగ రూపశిల్పిగా పరిగణించబడ్డాడు. తెలిపారు. హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నందిగామ నాగేందర్, కొత్తపల్లి మధుసూదన్, కొమ్ము మహేష్, కొత్తపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

## -జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక):- పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుండి లక్షెట్టిపేట మండలం ఉత్కూరు చౌరస్తా వరకు జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ, జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి బీసీల చిరకాల ఆకాంక్ష నెరవేర్చాలని అన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న బీసీ డిమాండ్లు పరిష్కారం కాకపోవడం అంటే బాధాకరమని, ప్రజాస్వామ్యం దేశమని గొప్పగా చెప్పుకుంటున్న దేశంలో బీసీలు, విద్యా, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాల్లో పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని, దేశంలో, రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ ఈ దేశ జనాభాలో 10 శాతం తో రాష్ట్ర జనాభాలో 7 శాతం ఉన్న అగ్రవర్ణాలు, అగ్రకుల చేతిలో ఉన్న పార్టీలే దేశాన్ని, రాష్ట్రాన్ని గత 78 సంవత్సరాలుగా పాలిస్తున్నాయని తెలిపారు. దేశ జనాభాలో 60 శాతం, రాష్ట్ర జనాభాలో56 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారానికి ఆమడ దూరంలో ఉన్నారని ఇదేనా ప్రజాస్వామ్యం, ఇదేనా సామాజిక న్యాయం అని ప్రశ్నించారు. అలాగే పార్లమెంట్లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీలు నుండి 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ల బిల్లు అనుకూలంగా ఉన్నాయని, తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ బిల్లు పెట్టకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా బీసీల న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ అంశాన్ని బీసీ సమాజం దృష్టికి తీసుకెళ్లి, బీసీ సమాజం ముందు బిజెపి ప్రభుత్వాన్ని దోషిగా నిలబడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు నైనెల్ల నరసయ్య, శాఖపూరి భీంసేన్, శాఖపురం కోటేశ్వరరావు, గుమ్మల లింగయ్య, వడ్డేపల్లి మనోహర్, గుండోజు రమేష్, కీర్తి బిక్షపతి, రాసమల్ల రాజేశ్వరి, అంకం సతీష్, రామగిరి రాజన్న చారి, ఆరే వెంకటస్వామి, నగునూరి లక్ష్మణ్, బండా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక):- జిల్లా కేంద్రంలోని సాంఘిక, సంక్షేమ బాలుర వసతి గృహంలో శుక్రవారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టివియువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే పార్లమెంట్ లో బిల్లు పాస్ ఆయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందనే విషయాన్ని ఎవరు మర్చిపోకూడని అన్నారు. అంతేకాకుండా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతి గొప్పదైన రాజ్యాంగాన్ని మనకు అందించడం జరిగిందని, కులమత బేధాలు లేకుండా సమానత్వంతో కూడిన సమాజం కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప మనిషి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకు దళిత గిరిజనులకు, మహిళలకు అనేక హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని, అంబేద్కర్ కలలుగన్న సమాజం కోసం ఆయన ఆశయ సాధన కోసం ప్రజలందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సుదర్శన్, ప్రభాకర్, రాజ్ కుమార్, పవన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నియామక పత్రాన్ని అందుకున్న తూర్పు రమేష్

## -శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా మైనార్టీ సంఘాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మంసమాజంలో జరుగుతున్న అన్యాయలపై ప్రశ్నిస్తూ నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపించే తూర్పు రమేష్ యొక్క సేవ భావాన్ని సమాజం పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని గుర్తించి తూర్పు రమేష్ కు ఆల్ ఇండియా బిసి.ఎస్సి. ఎస్టి మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందచేసినా అల్ ఇండియా బిసి .ఎస్సి. ఎస్టి మైనారిటీ సంక్షేమ సంఘము అధ్యక్షుడు కొత్త విజయ్ భాస్కర్. ఈసందర్భంగా తూర్పు రమేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకం తో ఇంత పెద్ద బాధ్యత నాకు అప్పగించిన ఆల్ ఇండియా బిసి. ఎస్సి .ఎస్టి. మైనారిటీ సంక్షేమ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నీతి నిజాయతీగా పని చేస్తానని తెలియచేశారు .

# సిసిసి టౌన్ షిప్ లో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



నస్పూర్, డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సిసిసి టౌన్ షిప్ లో అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి కోన లింగయ్య శుక్రవారం అంబేద్కర్ సంఘం, ఎంఆర్పిఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా కోంద్ర లింగయ్య మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి మౌలిక హక్కులు అందాయి. ఈ హక్కులను రిజర్వేషన్లను కాపాడటం మనందరి బాధ్యత అంతేకాకుండా వారి ఆశయ సాధనకు అందరం కట్టుబడి ఉండి రాజ్యాంగాంలో పొందపరచిన హక్కులను సాధించుకునే అంతవరకు బలహీన వర్గాలు ఒకటిగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి కోన లింగయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గద్దల బాలయ్య, మాది హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుంచు శంకర్ వర్మ, మాదిగ 14వ వార్డ్ కౌన్సిలర్ ప్రకాష్ రెడ్డి అంబేద్కర్ సంఘం నాయకులు చిప్పకుర్తి వెంకటేష్, చంద్రగిరి నరేష్, విద్యార్థి నాయకులు కొప్పర్తి రాజం, ఇరికిల్ల పురుషోత్తం, తిరుపతి, సోషల్ మీడియా బొడ్డు ప్రభాకర్, ఓదెల్, వెంకటేష్, కొయ్యమాడుగుల మహేష్, గుడిసెల రాజు, కొర్లపాటి దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లకుర్తి పాఠశాల విద్యార్థులు రాష్ట్ర కబడ్డీ పోటీలకు ఎంపిక



టేక్మాల్ డిసెంబర్ తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ బాలికల సెలక్షన్ లో భాగంగా రాష్ట్రస్థాయిలో ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర కబడ్డీ పోటీలకు టేక్మాల్ మండలం ఎల్లకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు బాలికలు, పి.నికిత, జి రాధిక, జి. లికిత లను సీనియర్ విభాగంలో జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, పిడి శ్రీవిద్య ఉపాధ్యాయ బృందం అభినందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు చదువుతోపాటు తమలో దాగి ఉన్న స్థినాత్మకతను వెలికితీస్తూ అన్ని రంగాలపై అవగాహన పెంచుకుంటూ విజయపథంలో సాగిపోవాలని సూచించారు. మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా టీంలో నుంచి మా పాఠశాల విద్యార్థులను రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం సంతోషకరమైన విషయమని విద్యార్థులను అభినందించారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే ఇలాంటి అవకాశాలు వస్తాయని ప్రతి అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయు బృందం ,విద్యార్థులు ఉన్నారు.

# తీగలపల్లి బీటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

## -పదేళ్ల కోరిక తీరుస్తున్న ప్రభుత్వం. హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

.తెలంగాణ పత్రిక ప్రతినిధి 7 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి గుర్తు కల రోడ్డులో రైతులు గ్రామస్తులు అటు వాహనదారులు ఎన్నో ఇబ్బందులు పడుతూ వస్తున్నారని కొన్ని రోజుల క్రితం తెలంగాణ పత్రిక లో ప్రచురించిన కథనానికి స్పందించిన అధికారులుఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.గత ప్రభుత్వాలు 30 సంవత్సరాల నుండి ఎమ్మెల్యేలకు ఎన్నోసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న నాధుడే లేడు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గ్రామస్తుల కోరిక మేరకు లాక రోడ్డు నుండి తీగలపల్లి వరకు మరియు తీగలపల్లి నుండి కొత్తచిలుక తండ వరకు బిటి రోడ్డు కు ఎమ్మెల్యే అనిల్ రెడ్డి శంకుస్థాపన గురువారం రోజు చేశారు.తీగలపల్లి గ్రామం ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న మా కల నెరవేరింది అనినాలుగు కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు శంకుస్థాపన చేయడం చాలా గర్వంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జక్రాన్ పల్లి విమానాశ్రయ నిర్మాణం.స్థల అనుమతికి తెలంగాణ ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిపాదనలు అందలేదు.

## -లోక్ సభ లో ఎంపీ అర్వింద్ ప్రశ్నకు సహాయ మంత్రి మురళీధర్ మొహెూల్ సమాధానం

## -కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని సైతం కలిసిన ఎంపీ అర్వింద్తై



లంగాణలోని నిజామాబాద్ జిల్లాలో జక్రాన్ పల్లి వద్ద నిర్మించాలన్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ల నిర్మాణానికి స్థల అనుమతి కోరుతూ తెలంగాణ ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహెూల్ తెలిపారు. గురువారం లోక్ సభలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ అడిగిన ప్రశ్నకి ఆయన బదులిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(%ూూ×%) విమానాశ్రయాల నిర్మాణానికి ఆరు చోట్ల ఫ్రీ ఎలిజిబిలిటీ అధ్యయనం నిర్వహించిందని, అందులో భాగంగా వరంగల్,ఆదిలాబాద్ జిల్లాల్లో బ్రౌన్ ఫీల్డ్ , నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లి వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి సాంకేతికంగా వీలున్నట్టు గుర్తించిందని తెలిపారు. ఈ మూడు చోట్ల ఏర్పాట్లు నిర్మించాలంటే అబ్స్టకిల్ లిమిటేషన్ సర్ఫేసెస్ సర్వే (%ూూ%) నిర్వహించి, కేంద్ర పౌర విమానయాన శాఖ , ఇతర రెగ్యులేటరీ, చట్టబద్ధ సంస్థల నుంచి అనుమతులు తీసుకోమని తెలంగాణ ప్రభుత్వానికి ఏఏఐ సూచించిందని మంత్రి పేర్కొన్నారు.

ఇదే అంశంపై ఈరోజు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును, వారి కార్యాలయంలో ఎంపీ అర్వింద్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యి, అనుమతుల జాప్యం పై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు జక్రాన్ పల్లి విమానాశ్రయ నిర్మాణం, అందుకు స్థల అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని, ఏళ్లుగా ఓఎల్ఎస్ సర్వే పెండింగ్లో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మీడియా ప్రకటన విడుదల చేస్తూ ఓఎల్ఎస్ సర్వే చేస్తే ఎయిర్పోర్ట్ పనులు ప్రారంభమవుతాయని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు పంపిన తరువాత అతి త్వరగా జక్రాన్ పల్లి లో విమానాలు దిగే ఆస్కారం ఉందన్నారు. ఏళ్లుగా సర్వే పెండింగ్లో ఉంటే గత సీఎం కెసిఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. విమానాశ్రయ ఏర్పాటు అంశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. సుదర్శన్ రెడ్డి.స్థానిక ఎమ్మెల్యే భూపతి రెడ్డి చొరవ తీసుకొని కేంద్రానికి త్వరగా. ప్రతిపాదనలు పంపాలన్నారు.

# 30 సంవత్సరాల సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరించాముకార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్డిసెంబర్ 6( తెలంగాణ పత్రిక)నాచారం ఓల్డ్ విలేజ్లో 54 లక్షల రూపాయలు వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. నాచారం ఓల్డ్ విలేజ్ కు ఎందరో ప్రజాప్రతినిధులు వచ్చారు కానీ భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేయించలేకపోయారు అలాంటిది కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేకర్ ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు కోటి రూపాయలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేయించినందుకు అలాగే మంచినీటి సమస్యలు లో ప్రెజర్ సమస్యలు అన్నింటిని పరిష్కరించి ఈరోజు 54 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు కూడా వేయిస్తున్నందుకు ఎమ్మెల్యే కు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఈ బాలకృష్ణ ఏ ఈ కీర్తి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ స్థానిక బారాసా నాయకులు కార్యకర్తలు నాచారం ఓల్డ్ విలేజ్ ప్రజలు సీనియర్ సిటిజన్స్ జరిగింది.

# ఉత్తమ హెూంగార్డులకు ప్రశంస పత్రాలు..



నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక )జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 06జిల్లాలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను హెూంగార్డులను సన్మానించారు. శుక్రవారం హెూంగార్డు సంస్థ 75వ రైజింగ్ డే సందర్భంగా సీపీ కార్యాలయంలో అదనపు సీపీ(అడ్మిన్) కోటేశ్వరరావు ఐదుగురు హెూంగార్డులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. స్వామి(ఆర్మూర్) పోతన్న(బోధన్ రూరల్)జీవన్‌సింగ్(ట్రాఫిక్ పీఎస్) రఘువీర్(నిజామాబాద్ 3వ టౌన్) షేక్ ఖాజా(ఏపీసీ కార్యాలయం)ను అభినందించారు. కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్(ఏఆర్) శంకర్ నాయక్.సతీశ్, తిరుపతి. సీఐ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే క్రాంతి కిరణ ప్రజల మధ్య ఘనంగా జరుపుకున్న జన్మదిన వేడుకలు

అందోల్ తెలంగాణ పత్రిక డిసెంబర్. 06 కార్యకర్తల మధ్య జన్మదినాన్ని జరుపుకున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జన్మదినం సందర్భంగా సొంత గ్రామమైన పోతుల 7బోగడలో బి ర్ఎస్ కార్యకర్తల ఆధ్వరంలో కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు అనంతరం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ రన్న రోజుల్లో మంచి రోజులు ఉంటాయని కార్యకర్తలు అధైర్య పడకుండా పార్టీ కోసం ప్రతి గ్రామాల్లో యూనిట్ గా ఉండి ఏవైనా సమస్య ఉంటే నా దృష్టికి తేవాలని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి జయపాల్ రెడ్డి రాహుల్ కిరణ్ ఆందోల్ మాజీఎంపీపీ జోగు బాలయ్య లక్ష్మీకాంత్ రెడ్డి లింగ గౌడ్ కాశీనాథ్ స్వామి వీరారెడ్డి విజయ్ కుమార్ పాలగడ్డ నరసింహులు చాపల వెంకటేశం రవి వినోద్ అశోక్ గౌడ్ సలీం ఆందోల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు నర్సాపూర్ ఎమ్మెల్యేకు లేదు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్





వెల్దుర్తి ప్రతినిధి డిసెంబర్ 06: తెలంగాణ పత్రిక:
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పాలన దినోత్సవాల సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న సందర్భంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజాపాలన ఏడాది గడుస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చ పటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత పది సంవత్సరాలుగా అన్ని వర్గాలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా పాలన నిర్వహిస్తున్న కాంగ్రెస్ పై ఆరోపణ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులకు మొదటిగా ప్రోత్సహించింది బీఆర్ఎస్ ప్రభుత్వమని, మంత్రి పదవులు అనుభవించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పార్టీకి వెన్నుపోటు పొడిచి బీఆర్ఎస్ పార్టీలో చేరారని, నేడు పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్ పార్టీని ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు, మాజీ సొసైటీ చైర్మన్ శేఖ గౌడ్, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, జగ్గ శంకరయ్య గౌడ్, మాసాయిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపి, మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు ముత్తబై, కాంగ్రెస్ పార్టీ వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు మల్లేష్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనంత సాగర్ గ్రామంలో శివాలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు







హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక)
హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో అనంత పద్మనాభ స్వామి, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాల పున నిర్మాణ పనులకు శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు భూమి పూజ చేసి ప్రారంభించారు. అంతకు ముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు పాల్గొని, పరమశివునికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ను, అతిథులను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, మాజీ జడ్పీ చైర్మన్ ధన్వంతి, లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ఏఎంసి వైస్ చైర్మన్ తంగేళ్ళపల్లి తిరుపతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుక కుమార్, బండ చంటి, మడిపెల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ విజయ్, నాయకులు సురేందర్ రెడ్డి, కుమార్, చంటి, దయాకర్, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సమ్మయ్య, నరసయ్య, మాధవరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఐలయ్య, లింగయ్య, హసన్పర్తి మండల, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 5 వ రోజుకు చేరుకున్న దీక్ష



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక)
హనుమకొండ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ మరియు విద్య, వైద్యం, ఇల్లు, భూమి, ఉపాధి సాధన జేఏసీ ఆధ్వర్యంలో పేద మధ్య తరగతి వర్గాలైన ఎస్సి ఎస్టీ బీసీ మరియు ఇబిసి ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సాధన కై చేపడుతున్నా రిలే నిరాహార దీక్షలు 5 వ రోజుకి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా అడ్వకేట్ బండి మొగిలి హాజరై మద్దతు తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ ఐదు డిమాండ్స్ మానవాళి బ్రతడానికి ప్రాథమిక అవసరాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కల్పించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో డి ఎస్ పి సీనియర్ నాయకులు గాదె జితేందర్, దేవయ్య, మరియు జిల్లా అధ్యక్షులు మంద రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్క రత్నాకర్, జిల్లా నాయకులు సలీం, బాబు, యేసేబు రూప, నరేష్, కుమారస్వామి, గట్టు మల్లు, మండల నాయకులు ఎల్లా స్వామి, ప్రతాప్, రాజేందర్, దినేష్, తిరుపతి, దళపతి, రాజు, కుమార్, జయపాల్, సాయి కుమార్, రక్షిత, నందిని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి నివాళులు




తెలంగాణ పత్రిక ప్రతినిధి 7 మహబూబ్నగర్ జిల్లా.
స్థానిక రైల్వే స్టేషన్ చౌరస్తాలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సామాజికవేత్త కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని బలహీనవర్గాల కోసం తన జీవితాన్ని సైతం ఫణంగా పెట్టి రాజ్యాంగాన్ని అందరికీ సమాన హక్కులని ప్రసాదించాడని తన జీవితాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాంగ విలువలని కాపాడిన నాడే ఆయనకు నిజమైన నివాళి అని కొనియాడారు సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు రజక సంఘం నగేష్ కన్న్యూమర్ పురం ఆ కే పోగు ఆడమ్స్ అడ్వకేట్ రాములు అడ్వకేట్ డాక్టర్ నాగయ్య ప్రగతిశీల ప్రజా ఫ్రంట్ నాయకులు పులి జాల రవి కిరణ్ పాలమూరు లేబర్ సంఘం గడ్డమీది గోపాల్ ఎండి రియాజుద్దీన్ , అశోక్,కుమార్,రాములమ్మ ,వడ్ల రాకేష్ శేఖర్ రజక రిజర్వేషన్ సమితి ఎం నగేష్ భరత్ యాదేశ్ కుమార్ ఎస్ రాజు సత్యం యాదయ్య తదిత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డా.. బి ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6( తెలంగాణ పత్రిక)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని శు క్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు మరియు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్దన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య గారు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ , మాజీ జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి లకావత్ ధన్వంతి. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ డిసెంబరు 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగిందని, అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందు పరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు.అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రజా ప్రభుత్వం పరిపాలన దక్షతను చాటుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,రాష్ట్ర,జిల్లా నాయకులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతులకు నివాళులు అర్పించిన దయాకర్ రెడ్డి





(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 6) : వేర్వేరు ఘటనల్లో మృతి చెందిన వారి మృతదేహాలను తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సందర్శించి నివాళు లు అర్పించారు. అమెరికా కాల్పుల్లో మృతిచెందిన రామన్నపేటకు చెందిన నూకరపు సాయితేజ మృతదేహం శుక్రవారం ఖమ్మం చేరుకుంది. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ని ప్రార్థించారు. అదేవిధంగా ఖమ్మంరూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుమలాయపాలెం మండలం పడమటి తండాకు చెందిన గుగులోత్ శివరాజు, మూడు హర్షవర్ధన్ అనే విద్యార్థులు మృతిచెందారు. ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిమిత్తం ఉంచిన వారి మృతదేహాలను కూడా దయాకర్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు ఓదార్చారు.లి

## మార్కెట్ డైరెక్టర్ గా ఎన్నికైన గొల్ల,వెంకటేష్ ను సన్మానించిన గ్రామస్తులు.

### -రైతులకు అండగా ఉండి రైతుబిడ్డగా న్యాయం చేస్తా.



తెలంగాణ పత్రిక ప్రతినిధి 7 మహబూబ్నగర్ జిల్లా నవపేట్ మండల కేంద్రంలోని గ్రామంలో మార్కెట్ డైరెక్టర్ గా నిన్న గురువారం నాడు నవపేట వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో జరిగిన చైర్మన్ ప్రమాణ స్వీకార ఉత్సవంలో రుద్రారం గ్రామానికి చెందిన గొల్ల వెంకటేష్ మార్కెట్ డైరెక్టర్ గా ప్రమాణం చేసిన సందర్భంగా గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు లాలును శాలువాతో సన్మానించి జనంపల్లి దుష్యంత్ రెడ్డి సమక్షంలో అభినందించారు. కార్యక్రమంలో రుద్రారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక)
దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు, స్వేచ్ఛ, సమానత్వం హక్కులను అందించి రక్షణ కల్పించిన మహానుభావుడు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజుతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరే విధంగా హక్కులను కల్పించి ప్రతీ ఒక్కరికి రక్షణ కల్పించారాని తెలిపారు. ఎంతో ముందు చూపుతో రాజ్యాంగంలో అన్ని అంశాలను పొందుపర్చిన గొప్ప జ్ఞానీ అంబేద్కర్ అన్నారు. ఈ రోజు ప్రతీ ఒక్కరం తల ఎత్తుకొని జీవించ గలుగుతున్నాం అంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే అని, అలాంటి రాజ్యాంగంపై ఇప్పుడు దాడి జరుగుతున్నదని అన్నారు. కులాల పేరిట, మతాల పేరిట విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని దానిని మనందరం ఐక్యమత్యంతో సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ బాటలో పయనిస్తూ.. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

### - మండల మాల మహానాడు అధ్యక్షులు మోహన్ కార్యదర్శి దుర్గారావ్

జహీరాబాద్ డిసెంబర్06 ( తెలంగాణ పత్రిక)భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని వారు కొనియాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు అధ్యక్షులు దళిత సంఘాల నాయకులు కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పౌరుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని,యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు.కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ కు ఘన నివాళి

### -ఆ మహనీయుడు బాటలో మనమంతా నడవాలి

### -ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్





బెల్లంపల్లి, డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక):బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సహచర అధ్యాపకులు, సూపరిండెంట్ సీనియర్ అసిస్టెంట్లతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ, స్వతంత్ర భారతావనికి రాజ్యాంగాన్ని రచించిపెట్టిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు దక్కుతుందని అన్నారు. బ్రిటిష్ వారు మనల్ని పట్టిపీడిస్తున్న కాలంలోనే ఎన్నో బానిస సంకెళ్లను తెంచుకొని, ఎన్నెన్నో దేశాలు తిరిగి, ఆయా రాజ్యాంగాలను పరిశీలించి, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని మన దేశానికి అందించారని గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా నేడు అన్ని వర్గాల ప్రజలు సమన్యాయం పొందుతున్నారని తెలిపారు. మానవ సౌభ్రాతృత్వానికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచ దేశాలు సైతం నేడు అంబేద్కర్ ఐడియాలజిని ఆదర్శంగా తీసుకుంటున్నాయని, అనుసరిస్తూ ముందుకు సాగుతున్నాయని వివరించారు. అలాంటి మహనీయుని బాటలో మనమంతా నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఆఫీస్ సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తాటి చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

### -మోకు దెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్



నర్సంపేట డిసెంబర్ 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గట్టికల్ గ్రామంలో తాటి చెట్లు నరికిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట మండలం సర్వాపురం గ్రామంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ గట్టికల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రభుత్వ అనుమతి లేకుండా 30 నుండి 40 తాటి చెట్లు నరికి వేషాడని ఆరోపించారు.గీత కార్మికులకు జీవనాదారమైన తాటి చెట్లు నరికి వేయడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లు, చెరువులు అభివృద్ధి పేరుతో నరివేస్తుంటే, మరో వైపు రియల్ వ్యాపారులు తాటి చెట్లు నరికి వేయడం తో గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా తాటి చెట్లు నరికిన వారిపై చట్టపరమైనా చర్యలు తీసుకొని గీత కార్మికులకు నష్ట పరిహారం చెల్లించాలని, లేని ఎడల వరంగల్ జిల్లా కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున గీత కార్మికులతో ఆందోళనలు చెప్పడతామని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. అనంతరం మోకు దెబ్బ యువజన సంఘం డివిజన్ కమిటీలో బాంజీపేటకు చెందిన ఆరెల్లి నరేష్ గౌడ్ ను, పట్టణ కమిటీ లో గోడిశాల గిరినాద్ గౌడ్, గుండెబోయిన శివ కోటి గౌడ్ ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోకు దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి సాంబయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్,జిల్లా ప్రచార కార్యదర్శి జునూరి నరేష్ గౌడ్,జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్,నర్సంపేట మండలం ఉపాధ్యక్షులు గంధసిరి సాంబరాజు గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారు

### -ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్–06 (తెలంగాణ పత్రిక): భారత దేశానికి డా.బి.ఆర్. అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారని ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ తెలిపారు.శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశానికి రాజ్యాంగం, మహిళలకు ఓటు హక్కు, ఎస్సి, ఎస్టీ వర్గాల వారికి న్యాయం చేసేలా చట్టబద్ధమైన రిజర్వేషన్ వంటి అనేక పనులను చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో రామిల్ల బాపు దళిత లిబరేషన్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్, శ్రీ ఈర్ల సురేందర్ ఎక్స్ ఎంపిటిసి పెరిక రాజేశం అంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ బి వెంకటేశం జూనియర్ అసిస్టెంట్ జే. రాజశేఖర్ వసతి గృహ సంక్షేమ అధికారులు కే శ్రీనివాస్,ఎస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి...





### -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక )అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హాబ్సిగూడ %శ% రోడ్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, అణగారినవర్గాల హక్కులకోసం, సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని మహిళాహక్కులకోసం పదవిని త్యాగం చేశారు అంబేద్కర్ఆమహానుభావునికి నివాళులర్పిస్తోంది.. అంబేద్కర్ చేసిన కృషిని సేవలను కొనియాడుతూ విద్య, రాజకీయ అంశాలు అభివృద్ధికి రెండు చిహ్నాలు అని గుర్తించిన మొదటి వ్యక్తి అంబేద్కర్ అని అతని యొక్క ఆశయాలను సాధించడములో ముందుండి దేశ భవిష్యత్తు లో మమేకం అయినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళి అవుతుంది అని ప్రతి భారతీయుని బాధ్యతలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్కంచర్ల సోమిరెడ్డి, లక్ష్మీనారాయణ, సుక్క కిరణ్ ,యాదగిరి, కైలాసపతి, మనోహర్, వీరేందర్, సంజయ్ జైన్, దినేష్ చెట్టుకూరి , నాని , మెహబూబి, నరేందర్ రాజు , చంద్రశేఖర్ , కాలేరు నవీన్ , యాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### -ఘనంగా అంబేద్కర్ వర్ధంతి.
### -మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు.



సుల్తానాబాద్, డిసెంబర్–06 (తెలంగాణ పత్రిక): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు,ప్రతి ఒక్కరు పాటుపడాలని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా, స్థానిక అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రాజుల లక్ష్మి రాజమల్లు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాలకు ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేయడమే కాకుండా అట్టడుగు ఎస్సీ వర్గాలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి వారి ఎదుగుదలకు కృషి చేశారన్నారు. నేడు చట్టాలు అమలు అవుతున్నాయి అంటే కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అమలవుతున్నాయని స్పష్టం చేశారు. అంబేద్కర్ సంఘం నాయకులు సంకనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు తీసుకోవాలని, అన్ని వర్గాలు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. భారత అత్యున్నత స్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేయాలని ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ కు కట్టుబడి ఉన్నానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంతవరకు పోరాటం చేస్తామని వారు తెలిపారు. అంబేద్కర్ ఏ ఒక్కరి సొత్తు కాదని బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలంతా అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు చిలుక రాజేశం, కల్లేపల్లి దేవేందర్, ఆర్నకొండ నరసయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, మైనారిటీ నాయకులు అబ్దుల్ హకీం, ఎనగందుల నాంపల్లి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది గడిచింది అన్ని శాఖల పని తీరు గాడి తప్పింది

### -పోలీస్ మాఫియా హద్దులు దాటింది
### -మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట డిసెంబర్ 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ..పోలీస్మాఫియాహద్దులుదాటింది.ఏడాది గడిచిందిఅన్నిశాఖలపనితీరుగాడితప్పిందిపోస్టింగులుడబ్బులమూటల ంరాష్ట్రవ్యాప్తంగా తీరు.. ఇక్కడఅదేతీరుఅన్నిశాఖలునిద్రవస్తలో ఉన్నాయి.కాంగ్రెస్ వ్యతిరేకతఉంటే తప్పుడు కేసులు పెడుతున్నారుఅంబేద్కర్ కినివాళులుఅర్పించే స్వేచ్ఛ లేదు హైదరాబాదులోగ్రామీణస్థాయిలోఅరాచకాలు మొదలయ్యాయి తప్పుడు కేసులు పెడితే ఊరుకునేది లేదు.నర్సంపేట లో పోలీస్ అరాచకాల పట్ల సిపి కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాను. విచారణ చేపిస్తా అన్నారు కానీ అరచకాలు పెరిగినాయి.నిన్న నిరసన చేపడితే అరెస్టు చేసి రాస్తారోకో చేసిన అందరి మీద కేసు పెట్టి అర్ధరాత్రి జైలుకు పంపించారు.చట్టాన్ని వ్యతిరేకిస్తే కేసులు పెట్టొచ్చు కానీ అందరిపై కేసు పెట్టడం అన్యాయం 41 సి ఆర్ పి సి కింద నోటీస్ ఇచ్చి విడుదల చేయాల్సి ఉంది కానీ పోలీసుల కుట్రపూరితంగా తప్పుడు కేసులు పెట్టారు. ఏడాదిలో నర్సంపేటకు ఏం వచ్చిందో త్వరలో సమావేశం పెట్టి ప్రజలకు తెలియజేస్తాం..80 ఏళ్ల వ్యక్తిపై కేసు పోలీసులకు చట్టాల పైనా అవగాహన లేదా వ్యవస్థను ఏం చేద్దామని అనుకుంటున్నారు.ఏ వన్ నామాల సత్యనారాయణ ఎలా అవుతాడు . న్యాయవాదులు నవ్వుతున్నారు పోలీస్ ల తీరును చూసికాంగ్రెస్ సంబరాలు ఇవేనా7 ఎండ్లకు శిక్షకు లోబడి ఉంటే స్టేషన్ బెయిల్ ఇవ్వాలి కానీ రిమాండ్ కి ఎలా పంపారు.నర్సంపేట బార్ అసోసియేషన్ కూడా ఈ సంఘటన ఖండించారు. న్యాయవాదులు విధుల బహిష్కరణ చేశారు,లీగల్ గా పోరాడుతాం బాధ్యులపై అధికారులపై కేసులు పెడతాం,మెడికల్ కాలేజ్ ప్రారంభంలో నన్ను అరెస్టు చేసినారు.పరిధిలు దాటారు ప్రతీకారం ఉంటుంది .. ఉద్దేశపూర్వకంగా నాయకత్వాన్ని జైల్లో పెట్టడం ఇదే%శీ%పద్ధతి విజయోత్సవాల సందర్భంగా ఏడాదిగా ఇదే పాలనా ప్రతి కేసు పై కౌంటర్ కేసు వేస్తున్నాం,నర్సంపేటలో జరిగే దందాలో పోలీసులు చైన్ సిస్టం అమలు చేస్తున్నారుఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, మున్సిపల్ వైస్ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, పట్టణ మరియు మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 6 ( తెలంగాణ పత్రిక) బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ క్రాస్ రోడ్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో బాకారం లక్ష్మణ్,బజారు జగన్నాథ్ గౌడ్,లింగంపల్లి రామకృష్ణ లూకాస్ ,ఆకారపు అరుణ్ పటేల్ ,తుమ్మల దేవిరెడ్డి,ఖజా మౌలానా,మార్తాఉపేందర్ండ్డి,అలుగులఅనీల్కుమార్,వెంకటేష్నటు, నాగారంవెంకటేష్,అల్వాలభాస్కర్,భాస్కరెడ్డి,జనగాంరామకృష్ణ,నవీనా ్యదవ్,కుమార్,పాస్తంశ్రీరాములు,జంగయ్య,బీరప్ప,రాములు,చంద్రశేఖర్ రెడ్డి,తోకట రాజు,కంచమిది శ్రీనివాస్,బాకారం అరుణ్,అన్వార్ పాషా,ప్రశాంత్ రెడ్డి,అఫ్జాల్ భాయ్,సుబ్బా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పేరుకే పల్లె దావఖాన...

### - సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న రోగులు



ఎలిగేడు, డిసెంబర్–06 (తెలంగాణ పత్రిక): పల్లె దావఖానాలో ప్రాథమిక వైద్య సేవలు, అత్యవసర సేవలు, ఆరోగ్య అవగాహన వంటి సేవలను తెలంగాణ రాష్ట్రంలో 2021 లో ఏర్పాటు అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు వారి గ్రామాల వద్దనే ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంతో ఏర్పాటు చేసిన పల్లె దావఖానలో గత నాలుగు నెలల నుండి ఎలిగేడు మండలం, ధూళికట్ట గ్రామంలోని పల్లె దావఖానా పరిధిలోని లోక పేట, ముప్పిరితోట, మల్లయ్య పల్లి, దూళికట్ట గ్రామాల ప్రజలకు డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేక రోగులకు సరైన వైద్య సేవలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ధూళికట్ట పల్లె దావఖానాలో విధులు నిర్వహించిన డాక్టర్ శ్రావణి డిప్యూటేషన్ పైన కాల్వ శ్రీరాంపూర్ వెళ్ళగా అప్పటినుండి ఇప్పటివరకు గత నాలుగు నేలలుగా,డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేక రోగులకు సరైన వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.దీనితో వైద్య పరీక్షలు, ప్రాథమిక మందుల సరఫరా, గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేక సేవలు, బాలల టీకా కార్యక్రమాలు, ఆరోగ్య పరీక్షలు, నివారణ సౌకర్యాలు వంటి సదుపాయాలకు, ఇబ్బందిగా మారిన దూళికట్ట పల్లె దావఖాన. దావఖానాలో ఇద్దరు ఏఎన్ఎమ్ లకు గాను ఫస్ట్ ఏఎన్ఎం బదిలీపై వెళ్లగా ఏఎన్ఎంల కొరత కూడా ఉందని, అలాగే మూడు గ్రామాలకు నలుగురు ఆశా వర్కర్లకు గాను ఇద్దరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశా వర్కర్లు మాత్రమే విధులు నిర్వహిస్తుండడంతో, సిబ్బంది కొరతతో రోగులకు సరైన వైద్యం అందించడంలో జాప్యం ఏర్పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత డి ఎం అండ్ హెచ్ ఓ చొరవ తీసుకొని సిబ్బంది కొరత లేకుండా చూసుకోవాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, రోగులకు ఇలాంటి ఇబ్బందులు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని మీడియా ముఖంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బొంకూరి అవినాష్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్–06(తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా,పెద్దపల్లి పట్టణానికి చెందిన బొంకూరి అవినాష్ భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. ఆన్ లైన్ పద్ధతిలో ఇటీవల నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పదవికి బొంకూరి అవినాష్ పోటీ చేయగా, 7011 ఓట్ల భారీ మెజారిటీతో అధ్యక్షునిగా గెలుపొందారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణారావు కు జిల్లా పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ కు, మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ కు, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కు, దుద్దిల్ల శీను బాబులకు అవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవినాష్ ఎన్నిక పట్ల పెద్దపల్లి జిల్లాలోని కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



చందుర్తి ,డిసెంబర్ 06.(తెలంగాణ పత్రిక):చందుర్తి మండలంలోని కిష్టంపేట గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు, నాయకులు,అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది అన్నారు. అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, నాయకులు, పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి నిర్వహించిన కొల్లూరు బహుజన నాయకులు.



తెలంగాణ పత్రిక ప్రతినిధి 7 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం పరిధిలోని కొల్లూరు గ్రామంలో బహుజన నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భీమ్రావు అంబేద్కర్ ఆయన దళితుల హక్కుల కోసం పోరాడారని లా అండ్ సోషల్ సైన్సెస్ లో పట్టా పొంది తను చదువు పదంతో దళితులు హక్కుల కోసం పోరాడాలని భారత రాజ్యాంగ రూపకల్పనలో బాబా సాహెబ్ అంబేద్కర్ అపూర్వమైన కృషి చేశారని బహుజన నాయకులు తెలిపారు. రాజ్యాంగంలో దళితులకు మానవత్వం హక్కులు కల్పించాలని డిమాండ్ చేసిన ఘనత బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ కి చెందుతుందని, భారతదేశంలో సహ ప్రపంచవ్యాప్తంగా తన సామాజిక సంస్కరణ గౌరవించబడ్డారని తెలిపారు. ప్రపంచ దేశాలు అతన్ని మార్గదర్శకంగా తీసుకుంటున్నారని బహుజనులు ఆయన సిద్ధాంతాలను పాటించి సన్మార్గంలో నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,శాలయ్య,అంజయ్య.రాములునర్సింలు, కృష్ణయ్య.చెన్నయ్య సత్యం,రాజు,విజయ్.శ్రీకాంత్,శివ తదితరులు పాల్గొన్నారు

# పింకి కుమారికి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి..

**- జిల్లా ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు..**



సంగారెడ్డి జిల్లా బ్యూరో డిసెంబర్. 06 తెలంగాణ పత్రికఈ సందర్భంగా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్ మాట్లాడుతూ 2020 తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక మండలి చేపట్టిన నియామకాలలో పింకీ కుమారి ఫింగర్ ప్రింట్ బ్యూరో లో ఎ.ఎస్ఐ గా నియామకమై, సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖలో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహించడం జరిగింది. గౌరవ తెలంగాణ రాష్ట్ర డిజిపి, సి.ఐ.డి, శీకాగోయల్ ఐపియస్ రాష్ట్ర వ్యాప్తంగా 18- మంది ఫింగర్ ప్రింట్ ఎ.ఎస్ఐ లకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు వెలువరిచారు అన్నారు. పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుందని, సర్వీసులో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మరిన్ని పదోన్నతులు పొందాలని ఆశిస్తున్నానని, పదోన్నతి పొందిన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎలాంటి తప్పులు లేకుండా ఫైనల్ ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

**-తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6: శుక్రవారం కామారెడ్డి కలెక్టరేట్ లో కలెక్టర్ తో కలిసి ఈఆర్ఒ లు, ఏఈఆర్ఒ లు, సూపర్వైజర్ లు, బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చివరి ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా సిద్ధం చేయాలని అన్నారు. ప్రతీ సంవత్సరం భారత ఎన్నికల కమీషన్ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అందులో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, ఫోటోల మార్పు వంటివి సరిచేయవచ్చుని తెలిపారు. ఓటరు జాబితాను పరిశుభ్రంగా తయారుచేయడానికి ఇది ఒక సువర్ణావకాశం అని తెలిపారు. ఇంటింటి వెరిఫికేషన్ ద్వారా జాబితాను సవరించవచ్చని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటి పరిశీలన చేయాలని, ఆ పరిశీలనలో ఓటరు స్థానికంగా ఉన్నారా, మరణించారా, శాశ్వతంగా వెళ్ళిపోయారా, తాత్కాలికంగా వెళ్ళారా, ఫోటో లో మార్పులు చేయాలా అనేవి పరిశీలన చేయాలని అన్నారు. సూపర్వైజర్ లు ఓటరు జాబితాలను పరిశీలించాలని, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు క్షేత్ర పరిశీలన చేయాలని తెలిపారు. అదేవిధంగా ఈ.ఆర్. ఒ.లు కూడా సూపర్ చెక్ చేయాలని అన్నారు. ఒకే కుటుంబంలోని వ్యక్తుల ఓట్లు ఒకే పోలింగ్ స్టేషన్ లో ఉండేవిధంగా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల కమీషన్ పర్యటనలో ఎలాంటి తప్పులు కనబడకుండా ప్యూరిఫై చేయాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో వారం వారం సమావేశాలు నిర్వహించాలని, ఓటరు జాబితా సవరణలపై చర్చించాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. అట్టి విషయాన్ని ఆ సమావేశం మినిట్స్ లో నమోదు చేయాలని తెలిపారు. ఏం.ఎల్.సి. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఓటరు జాబితాలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరి పేరు నమోదు చేయాలని తెలిపారు. ప్రైవేటు కళాశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బంది ఓటర్లుగా నమోదు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సూచనలు పాటించుటకు చర్యలు తీసుకొంటామని, తప్పులు లేకుండా ఓటరు జాబితాను తయారు చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.పాల్వంచ మండలం వాడీ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 46 బూత్ స్థాయి అధికారిని సేవలు




సంతృప్తిగా ఉన్నందున భారత ఎన్నికల కమీషన్ అభినందించి బి.ఎల్. ఒ.ఈపత్రికలోప్రచురించినందుకు నిమ్మల లీల ను శాలువాతో సన్మానించారు. అంతకుముందు రాజస్వ మండల అధికారి కార్యాలయంలో బూత్ స్థాయి అధికారుల రికార్డు లను ప్రధాన అధికారి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, మన్నె ప్రభాకర్, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారుసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ

నర్సంపేట డిసెంబర్ 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఇటీవల ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన తుమ్మలపెల్లి సందీప్, తోపాటు వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన పొదిల్ల నరేష్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, లను ఈరోజు శుక్రవారం నాడు నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించిన వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ .ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కోతి మమత, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇస్లావత్ పద్మబాయి, తూటి పావని, బుర్రి సునీత, నెక్కొండ బ్లాక్ మహిళా



కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష, సిటీ ప్రధాన కార్యదర్శి బాణాల ప్రసన్న, నల్లబెల్లి మండల అధ్యక్షులు చెల్పూరి జ్యోతి, ఖానాపూర్ మండల అధ్యక్షులు మందడపు పార్వతి, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బండి పద్మ, నెక్కొండ మండల అధ్యక్షులుతాటిపర్తి నాగేంద్రమ్మ, దుగ్గొండి మండల ఉపాధ్యక్షులు రాజమల్లు సుజాత, తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడలో మాయలేడి హోంగార్డు అరెస్టు

**- బ్లాక్ మెయిల్ తో మోసానికి పాల్పడడంతో కేసు నమోదు**

**- బాదితులు ఎవరైనా ఉంటే పోలీసులకు పిర్యాదు చేయాలి- వేములవాడ సిఐ**



వేములవాడ, డిసెంబర్ 06.(తెలంగాణ పత్రిక):ఓ మహిళా హోంగార్డు "కి"లాడిగా మారింది. బ్లాక్ మెయిల్ తో మోసం చేసింది. వేములవాడ టెంపుల్ రిటైర్డ్ ఉద్యోగి ఆమె వలలో పడి మోసపోయాడు. చివరకు పోలీసులను ఆశ్రయించడంతో కిలాడి హోంగార్డును అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపించారు.ప్రముఖ పుణ్యక్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో మహిళా హోంగార్డు అనూష రూటే సపరేటు అన్నట్లుగా ఉంది. వేములవాడకు వచ్చే భక్తులకు రక్షణగా నిలువాల్సిన హోంగార్డు బ్లాక్ మెయిల్ తో మోసాలకు తెరలేపింది. తన భర్త ఆరోగ్యం సరిగా లేదని డబ్బున్న వాళ్ళను వలలో వేసి అందినంత దోచుకునే పనిలో నిమగ్నమయ్యింది. చివరకు వేములవాడ టెంపుల్ రిటైర్డ్ ఉద్యోగి ద్వారకా శేఖర్ మాయ లేడి హోంగార్డు వలలో పడ్డాడు. తన భర్త ఆరోగ్యం బాగాలేదని శేఖర్ వద్ద 3 లక్షల 50 వేల రూపాయలు అప్పుగా తీసుకుంది మహిళా హోంగార్డు. ఆరు నెలల్లో తిరిగి ఇస్తానని చెప్పిన ఆ మాయ లేడిని అప్పు డబ్బులు అడిగితే బ్లాక్ మేయిల్ కు పాల్పడింది.శేఖర్ ఫోటోను మార్ఫింగ్ చేసి పెళ్లి పత్రిక తయారు చేసి అతను తనను పెళ్లి చేసుకున్నాడని అసత్య ప్రచారంతో బ్లాక్ మెయిల్ చేస్తూ ఐదు లక్షల రూపాయలు డిమాండ్ చేసింది. అడిగినంత డబ్బు ఇవ్వకుంటే ఫోటోలను పెళ్లి పత్రికను బయటపెడుతానని బెదిరించింది. ఆ పోటోలు బయటకు వస్తే పరువు పోతుందని భయపడిన శేఖర్ ఐదు లక్షల రూపాయలు మాయలేడి హోంగార్డుకు ముట్టజెప్పాడు. ఇలా అవసరం ఉన్నప్పుడల్లా డబ్బులు డిమాండ్ చేసి అందినకాడికి దండుకునే పనిలో నిమగ్నమైంది. తాజాగా మరో రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బెదిరించింది. విసిగిపోయిన శేఖర్ వేములవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు మహిళా హోంగార్డు అనూషను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. గతంలో వేములవాడ కు చెందిన వ్యక్తి వద్ద 40 లక్షలు తీసుకుని మోసం చేయడంతో అప్పట్లో కేసు నమోదు అయిందని వేములవాడ సిఐ వీర ప్రసాద్ తెలిపారు. మహిళా హోంగార్డు బ్లాక్ మెయిల్ తో మోసపోయిన వారు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని సిఐ కోరారు

# పేద, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

**- హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మహేష్**

వేములవాడ, డిసెంబర్ 06తెలంగాణ దినపత్రికసమాజంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ ,హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మహేష్ అన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహేష్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ సెంట ర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అంటరాని తనంపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి అనీ, రాజ నీతిజ్ఞుడు, న్యాయకోవిదుడు, ఆర్థిక వేత్త అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ బలహీన వర్గాల అభివృద్ధి కోసం శ్రమించాలని అంబేద్కర్ ఆశయాలతో ముందు కు సాగాలని అంబేద్కర్ ఆశయాలు ఎంతోమందికి పూర్తిదాయకమని ఆయన అన్నారు అంబేద్కర్ జయంతి వర్ధంతి కాకుండా ప్రతిరోజు



అంబేద్కర్ ను కొలవడంలో తప్పఏమీ లేదుఅని ఆయన అన్నారు యువత ముందుగా తెలుసుకోవాల్సింది అంబేద్కర్ ఆశయాలు అంబేద్కర్ గురించి అలాంటి వి తెలుసుకుంటే యువతకు చాలా మంచిదని ఆయన అన్నారు ..

# పోగొట్టుకున్న 14 సెల్ ఫోన్ లను అందజేసిన ఒకటో టౌన్ పోలీసులు...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 06 నిజామాబాద్ నగరంలోని ఒకటవ టౌన్ పరిధిలో పోగొట్టుకున్న 14 సెల్ ఫోన్లు రికవరీ చేసినట్లు ఒకటవ టౌన్ సీఐ రఘుపతి తెలిపారు. నగరంలోని ఇటీవల ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు 14 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి శుక్రవారం అందజేశారు.వివిధ కారణాలతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా మొబైల్ ఫోన్ను ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు సీఐ రఘుపతి పేర్కొన్నారు.



# నూతన గృహప్రవేశ మహోత్సవం...

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 06 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ డాక్టర్ శివప్రసాద్ గృహప్రవేశం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ హుజూర్ నగర్ డివిజన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ గాంధీ హాస్పటల్ మేనేజ్మెంట్, పట్టణ గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపు దాసు కృష్ణ మరియు మున్నూరు కాపు సంఘం నాయకులు రామిశెట్టి మురళి ప్రసాద్ తదితరులు పాల్గొని డాక్టర్ శివప్రసాద్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# బీజేపీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 06 న్యాల్ కల్ మండలం లోని హద్నూర్ లోని అంబేద్కర్ విగ్రనికి పూలమాల వేసి డా" బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీజేపీ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ స్వతంత్ర సమారాయొద్ధుడు భారత రాజ్యాంగ రచయిత భారతా రత్న డాక్టర్ అంబేద్కర్ గారికి ముందుగా నివాళు లు అర్పించి భరత రాజ్యం గన్ని భరతమంతా భుజస్కందాలపై మోశారు. కమిటీలోని ఏడుగురు సభ్యుల్లో ఒకరు చనిపోగా.. మిగతా ఐదుగురు వారి అడుగు జాడల్లో ఉంటూ అంబేద్కర్ గారు ఈ బాధ్యతలు నిర్వర్తించారు. భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రిగా ఇలా అంబేద్కర్ గురించి ఎంత చెప్పుకునా తక్కువేననడంలో అతిశయోక్తి లేదు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించారురాజ్యాంగకర్తగా విశేష సేవలందించిన బాబాసాహెబ్.గారు ఆర్థిక, న్యాయశాస్త్రంలో ప్రముఖ వర్సిటీల్లో పీహెచ్డీ.జీవిత చరమాంకంలో బౌద్ధమతం స్వీకరించిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ డిసెంబరు 6, 1956లో కన్నుమూశారు దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకు అంబేద్కర్ గారు చివరి వరకు పోరాటం చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, జాతీయోద్యంలో దళిత నాయకుడు, వృత్తి రీత్యా న్యాయవాది, భౌద్ధుడు, తత్వ శాస్త్రవేత్త, మానవశాస్త్ర అధ్యయనకర్త, చరిత్రకారుడు రచయిత, అర్థశాస్త్రవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త ఇలా అంబేడ్కర్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురయి.. పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో స్వీయప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవిని అలంకరించిన మహామనీషి బాబాసాహెబ్ అంబేడ్కర్ తన జీవితకాలం అణగారిన వర్గాల గొంతుకను వినిపించి, వారి సాధికారికతకు పాటుపడ్డారు కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ నుంచి అర్ధశాస్త్రంలో గౌరవ డాక్టరేటు సంపాదించి అలాగే, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థల్లో న్యాయ, ఆర్థిక, రాజకీయ శాస్త్రాల్లో పరిశోధనలు చేశారు విద్యాభ్యాసం తర్వాత ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్గా, న్యాయవాదిగా ఉన్నారు. తరువాత జాతీయోద్యమంలో భాగస్వామ్యమయ్యారు. స్వాతంత్రం తర్వాత దళితుల రాజకీయ హక్కులు, సామాజిక స్వేచ్ఛ కోసం పనిచేశారు రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో కీలక పాత్ర పోషించారు. అలాగే, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపనలో అంబేడ్కర్ పాత్ర ఉంది. హిల్టన్ యంగ్ కమిటీకి అందించిన భావనతో కేంద్ర బ్యాంకు ఏర్పాటయ్యింది. జీవితాంతం అణగారి వర్గాల కోసం పోరాడి, వారికి ఆశాజ్యోతిగా నిలిచారు. తన జీవిత చరమాంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. గౌతమ బుద్దుని బోధనలకు ప్రభావితమైన అంబేడ్కర్.. బౌద్ధుడిగా మారరు అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ మండలం ప్రధాన కార్యదర్శి మల్లేష్ గంగ్వర్ వీరా రెడ్డి వీరన్న పటేల్ సంతోష్ రెడ్డి శామ్ చిలుక మల్లేశం గ్రామ పెద్దలు ఉన్నారు

# అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 6) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు గారు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి అత్యున్నత విలువలను అందించిన అంబేద్కర్ గారి సేవలు చిరస్మరణీయమని



ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. సమాజంలో పేరుకుపోయిన అసమానతలు రూపుమాపేందుకు ఆయన చూపిన చొరవ ఆమోఘమైనదని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమైందని, తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నూతనంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేసారు. కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి చేసారని, దేశ సమైక్యతకు పునాది వేయడంలో నేటి యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి అందరం కృషి చేయాలని నామ కోరారు.

# కొత్తగూడ, గంగారం మండలాలకు భారీ ఎత్తున ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు

## కొత్తగూడ గంగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో పాలాభిషేకాలు



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**మహబూబాబాద్ జిల్లా,కొత్తగూడ, గంగారం ఉమ్మడి మండలాలకు భారీ ఎత్తున ఇందిరమ్మ ఇల్లు ప్రకటించినందుకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ (అనసూయ) సీతక్క, రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు పేదవారి సొంతింటి కల సహకారం చేస్తామని హామీ ఇచ్చి, భారీగా నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రకటించినందుకు, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలిల నేతృత్వంలో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వజ్జ సారయ్య మాట్లాడుతూ.. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామ, గ్రామాన ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవి. ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు. గత గడిచిన 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేరుకే డబల్ బెడ్ రూమ్ లు తప్ప, ఏ గ్రామానికి ఇచ్చిన దాఖలు లేవు. ప్రతి అర్హులైన నిరుపేదలందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు అందిస్తుంది. దీనిని ప్రజలు అందరూ సద్విని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, కారోజు రమేష్ మాజీ జెడ్పిటిసి, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ, ముసుకు వెంకన్న కిసాన్ సెల్ మండల అధ్యక్షులు, బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బుర్కా పుష్పలత నరేందర్ మాజీ ఎంపిటిసి, ఇర్ప రాజేశ్వర్ మాజీ సర్పంచ్, వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు, అజ్మత్ పాషా మైనార్టీ సెల్, ఉపేంద్ర చారి, వల్లపు రంజిత్ ఓబీసీ జిల్లా కార్యదర్శి, సిరిగిరి సురేష్, అనిల్, కత్రోజు బిక్షపతి బిసి సెల్ మండల నాయకులు, శిరబోయిన కళ్యాణ్, వెంకటేష్, కృష్ణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి...



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక):** లోకేశ్వరం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం భారత రాజ్యాంగ రచయిత అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని పిప్రి గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. ముందుగా హెల్పింగ్ హాండ్స్ యూత్ అధ్యక్షుడు మగ్గిడి రాజు గ్రామ పెద్దలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి , కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని నిమ్నజాతి వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే దిశగా అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసినట్లు వివరించారు. అంబేద్కర్ కృషి వల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తడి, పొడి, హానికర చెత్తపై ప్రజలకు అవగాహన



**గజ్వేల్ ప్రతినిధి, డిసెంబర్ 06, (తెలంగాణ పత్రిక):**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ, 19వ వార్డ్ లలోని తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, సిబ్బంది పాల్గొన్నారు. చైర్మన్ ఎన్సీ రాజమౌళి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని కమీషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త హానికరమైన చెత్త వళ్ళ కలిగి ప్రయోజనాలను గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చైర్మన్, కమీషనర్ తెలియజేసారు. పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటల పాటు శ్రమ దానం చేయాలని తడి పొడి చెత్తను వేరు చేసి ప్రతి రోజు వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించాలని తెలిపారు. తడి పొడి, హానికర చెత్త సేకరణ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కీ కృషి చేయాలని అన్నారు. అలాగే చెత్తను రోడ్డు మీద కానీ మురికి కాలువలో, వార్డ్ లలో ఖాళీ ప్రదేశాలలో కానీ వేయరాదని అలా వేసిన వారిని గుర్తించి వారికి జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీనీ ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిడడానికి కృషి చేయాలని అన్నారు. అలాగే తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తను వేరు చేసిన వారిని చైర్మన్ ఎన్సీ రాజమౌళి, కమీషనర్ గోల్కొండ నర్సయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రోజు కూడా ఇలాగే కొనసాగించాలి వారికీ తెలిపారు. అలాగే రోజు ఒక వార్డ్ లో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై కూడా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాటిలో కూడా ప్లాస్టిక్ కానీ, డైపర్లను గాని ఇతర వస్తువులను వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ కౌన్సిలర్ రజిత, గుంటుకు రాజు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, బేసిల్ ఫౌండేషన్ సభ్యులు, వార్డ్ అధ్యక్షులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాయబ్ అంబేద్కర్ కువర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి హార్పించిన గ్రామడాలయం చైర్మన్ చందు,

**తెలంగాణ పత్రిక దిశంబర్ 6,((ములుగు జిల్లా ప్రతినిధి )**ములుగు జిల్లా కేద్రంలో ఎస్సీ.ఎస్టీ ఎట్రాసి టి విజలెన్స్ మనిటరింగ్ జిల్లా నెంబర్ జన్ను రవి ఆధ్వర్యంలో, డాక్టర్ బాబా సాయబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి ములుగు జిల్లా కేద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా అంబేద్కర్ కు పూలమాలలు వేసి నిర్వహించ్చారు, ఈకార్యక్రమంలో ములుగు జిల్లా గ్రా%శీ%ధాలయ చైర్మన్ చందు ముఖ్య అతిధిగా పాల్గొన్ని అంబేద్కర్ పూలమావేసి నీవలరపించారు అనంతరం ఆయన మాట్లాడుతూఅంబేద్కర్ వల్లే మనం ఈ సమాజంలో ఈ విదంగావిద్య. ఉద్యోగాలు. రాజకీయ రంగలలో పదవులు పొడుతూన్నా మని, ఆయన గురించి కొనియాడారు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పాల్గొని అంబేద్కర్ కు పూలవమాల వేసి నివాళులు అర్పించారు,సిపిఐ నాయకులు కొమురయ్య, దళిత నాయకులు బోడ రాములు,రిటెడ్ ఎంప్లాయిన్ సామి లాల్, ఇంకా దళిత నాయకులు,తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకుడు బొమ్మ కంటి రమేష్ వర్మ పాల్గొని అంబేద్కర్ గారి జీవిత చరిత్ర పుస్తకాలు పంపిణి చేయడం జరిగినది, రమేష్ వర్మ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న కోట్ల మంది జీవితాలో వెలుగు నింపిన సంఘ సంస్కర్త ప్రపంచ మేధావి, భారతరత్న, అని పొగిడిన్నాడు, కుర్రి దినాకర్, జిల్లా స్టాప్ రిపోర్టర్ మాట్లసంపత్,, రవీందర్, కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు





# భారతజాతి అంబేద్కర్ ను జీవితకాలం స్మరించడమే ఘనమైన నివాళి

## - ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ



**ధర్మసాగర్ డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక):** భారతజాతి బాబాసాహెబ్ అంబేద్కర్ ను తమ జీవితకాలమంతా స్మరించుకోవడమే అతనికి ఇచ్చే ఘనమైన నివాళి అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ అన్నారు. శుక్రవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు శాంతి సాగర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి విచ్చేసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగారపు శ్రీనివాస్ శాంతి సాగర్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయంటే దానికి కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని భారతదేశంలో ఉండు ప్రతి ఒక్కరికి కోసం రాజ్యాంగాన్ని రచించారని స్త్రీల హక్కుల కోసం పోరాడి హక్కులు సాధించారని 18 సంవత్సరాల నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు కావాలనీ ఓటు హక్కును సాధించడం జరిగిందని కార్మికులకు 12 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు తగ్గించడం జరిగిందనీ ఇదంతా భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసాదితమేనని అన్నారు. అంబేద్కర్ కు భారతజాతి పౌరులు తమ జీవితకాలం స్మరించుకోవాల్సిన రుణం ఉందని అదే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పుట్ట ప్రశాంత్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, హనుమకొండ మనోజ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వేలేరు కొట్టే శంకర్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులుఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు సోంపల్లి సూరిబాబు దామెర సంజీవ అరెపెల్లి అనిల్ పోలుమారి సునీల్ నక్క రమేష్ పుట్టా నరేష్ మారపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండల కేంద్రంలో ఘనంగా డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

## అంబేద్కర్ యువజన సంఘం గూడూరు మండల శాఖ అధ్యక్షులు సింగుడాల వీరస్వామి ఆధ్వర్యంలో



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం గూడూరు మండల శాఖ అధ్యక్షుడు సింగుడాల వీరస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడూరు మండల ఎంఈఓ. జింజిరాల రవికుమార్, జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత లు పాల్గొని మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆర్థిక నిపుణుడు, దళిత ధారకుడు, భారతదేశ చరిత్రను తీర్చిదిద్దిన భారత రాజ్యాంగ నిర్మాణ కర్త. ప్రపంచమే తొంగి చూసేలా భారత రాజ్యాంగాన్ని, భారతదేశ ప్రజలకు అంకితం చేసిన, విశ్వ మానవుడు డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలునాయక్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ. ఉపాధ్యాయ సంఘం జాతీయ అధ్యక్షులు, మోకాల వెంకన్న, చుంచ బాలయ్య, భూక్య సురేష్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి. రహీం పా ష, కటార్ సింగ్, టీచర్ వెంకన్న, బెజ్జం రమేష్, బోడ ఎల్లయ్య, బొల్లికొండ మధు, సంపంగి రామచందర్, అన్ని వర్గాల,పార్టీల నాయకులు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దాదాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

## గంగారం మండల ఎం ఆర్ పి ఎస్. అధ్యక్షుడు మెంతిని సురేష్ ఆధ్వర్యంలో



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గంగారం మండల కేంద్రంలో, భారత రాజ్యాంగ నిర్మాత, దాదాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలను గంగారం మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మెంతిని సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. తదానంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మెంతిని సురేష్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని కి రూపకల్పన చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత నడవాలని, దేశానికి చేసిన సేవలను మరువలేమని, రాజ్యాంగం ద్వారా మనకు కల్పించబడిన హక్కులను యువత సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గంగారం మండల అధ్యక్షుడు మెంతినీ సురేష్, అధికార ప్రతినిధి దార చిరంజీవి, ఉపాధ్యక్షులు మెంతి నీ వెంకన్న, కోశాధికారి పేరికా కిరణ్, రామస్వామి, స్టాలిన్ పాల్ దాస్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు జెజ్జరి వెంకటేశ్వర్లు, ఆటో యూనియన్ సభ్యులు ఎండి . అజీమ్, చారి, వివిధ సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి

## రాజ్యాంగ శిల్పి కి ఘనంగా నివాళులు





**కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 6( తెలంగాణ పత్రిక)**కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు గద్దల యాక స్వామి ఆధ్వర్యంలో రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులు కేసముద్రం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మురళీధర్ రాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, మండల ఉపాధ్యక్షుడు కళ్లెం శ్రీను, టౌన్ ప్రెసిడెంట్ రావుల మురళి, మండల టౌన్ అధ్యక్షులు జలంపల్లి శ్రీను, మండల అధికార ప్రతినిధి సోమారపు శ్రీరాములు, ఉపాధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్, కోశాధికారి మిట్ట కడుపులో యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మందుల కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు సోమారపు మదర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజ్, వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపాక శంకర్, మండల అధ్యక్షులు కెవిపిఎస్ మండల అధ్యక్షుడు సోమారపు ఎల్లయ్య, అంబేద్కర్ సీనియర్ నాయకులు బెజ్జం వెంకటేష్, కేయూజేఎస్ నాయకులు మంద విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు



**గజ్వేల్ ప్రతినిధి, డిసెంబర్ 06, (తెలంగాణ పత్రిక):**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నేతలు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు గుర్తుచేశారు. ఆయన రచించిన రాజ్యాంగం దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందని కొనియాడారు.

# ఆదర్శ పాఠశాల కల్వల విద్యార్థులు స్టాప్ బాల్ బేస్బాల్ ఎంపిక



**కేసముద్రం ప్రతినిధి,డిసెంబర్ 6, (తెలంగాణ పత్రిక)**కేసముద్రం మండలం ఆదర్శ పాఠశాల విద్యార్థులు అండర్ 17 బేస్ బాల్ స్టాప్ బాల్ ఎంపికయ్యారు విద్యార్థులు 7 8 9 తేదీలలో కరీంనగర్ జగిత్యాలలో ఆడనున్నారు ఎంపిక పట్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ కల్లూరు ప్రభాకర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ ఉపాధ్యాయులు సోమయ్య వీరబాబు రమేష్ చంద్రమోహన్ నరసయ్య శ్వేత ప్రవళిక పిడి లలిత అభినందించారు

## బడుగు బలహీన వర్గాల
# ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### - ముదిమాణిక్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..




చిగురుమామిడి,డిసెంబర్06 (తెలంగాణ పత్రిక):బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు, ముదిమణిక్యం మాజీఉపసర్పంచ్ బోయిని శ్రీనివాస్ లావణ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయిని రమేష్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల మాజీఅధ్యక్షుడు దొబ్బల బిక్షపతిలు తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహామేదావి ప్రపంచ జ్ఞాని న్యాయ కోవిదుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివారన్నారు. ప్రతి ఒక్కరూ మహానుభావుని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడలలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయిని కృష్ణ, కట్ల సుధాకర్, కోరేపు సదానందం,బోయిని లక్ష్మణ్,జేరిపోతుల కుమార్, బోయిని బాలయ్య,కట్ల అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు అందించాలి

### - ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు - చిన్న శంకరంపేట తెలంగాణ మోడల్ స్కూల్, కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06: తెలంగాణ పత్రిక: మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో ఉన్న ప్రతి విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అధికారులు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా చిన్న శంకరంపేటలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మోడల్ స్కూల్, కేజీబీవీ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వంట గది, భోజన శాల, డార్మెంటరీ లను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్టోర్ రూమ్, కూరగాయల నాణ్యత, పప్పు దినుసులు, విద్యార్థినిలకు వడ్డించే ఆహారపార్థాలను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థినుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 105 సంక్షేమ, రెసిడెన్షియల్, పాఠశాలలు, వసతిగృహాల్లో 1000 అంగన్వాడి సెంటర్లు, 921 ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు కలవని వీటన్నిటిని పట్టిష్ట పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో జిల్లా అదనపు కలెక్టర్, డివిజనల్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి అన్ని సంక్షేమ పాఠశాలలతో పాటు, అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక ప్రొఫార్మాలో పాఠశాలలో ఏర్పడిన సమస్యలను పొందుపరిచి ఆ నివేదికల ఆధారంగా లోటుపాట్లను సవరించుకొని విద్యార్థులకు గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందిస్తున్నామన్నారు. ఆహార పదార్థాలు కూరగాయలు పప్పు దినుసులు, కాలం చెల్లినవి ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని, అలాంటి వస్తువులు వాడటం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో వంట ఉండే విధానంలో వడ్డించే విధానంలో సమూల మార్పులు కనపడాలని, వంట వండిన తర్వాత ఆహార పదార్థాలను టెస్టింగ్ చేసిన తర్వాత విద్యార్థులకు వడ్డించాలని ఇలా జరిగిన పక్షంలో ఆహారంలో ఏమైనా నాణ్యత లోపిస్తే ముందుగానే గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. జిల్లాలో అన్ని సంక్షేమ పాఠశాలలు ఉన్నత పాఠశాలలు, అంగనవాడి సెంటర్లలో క్షేత్రస్థాయి పర్యటనలు మెనూ విషయంలో విద్యార్థుల ద్వారా సానుకూల స్పందన కనబడుతుందని పరిస్థితులన్నీ చక్కదిద్దుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన మెనూ విషయంలో కూడా ఎటువంటి సమస్యలు లేవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై రెగ్యులర్ గా చెక్ అప్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయుడిలా మారి పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను కలెక్టర్ పరీక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట ఎమ్మార్వో మాన్నాన్, ఎంపీడీవో సంబంధిత ప్రిన్సిపల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 6:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో హమీద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేయలేని పనులను మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తుంటే చూడలేక మా ప్రభుత్వం పైన విమర్శలు చేయడం సరైనది కాదు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య చేసినటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి విమర్శలు మానుకోవాలని సూచించారు ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇప్పటికే 50వేల పైబడి ఉద్యోగాలు తొందర్లోనే ఇందిరమ్మ ఇళ్ళ కార్యక్రమాన్ని కూడా మా ప్రభుత్వం చేపట్టబోతుంది ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్న తరుణంలో అభివృద్ధిని చూసి ఓర్వలేక జీర్ణించుకోలేక మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారంటూ ప్రజల కోసం అభివృద్ధి కోసం మంచి సూచనలు మంచి ఆలోచనలు ఇవ్వాలని తప్ప మా ప్రభుత్వం పై విమర్శలు ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో బిసి అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు మల్యాల రాజవీర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రాజనర్సు సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్ లక్కం బాబు లక్కం నాంపల్లి సురేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్

### చేతుల మీదుగా కంప్లీట్ ఫుట్వేర్ షోరూం ప్రారంభించారు

నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:06( తెలంగాణ దినపత్రిక )ఈరోజు నర్సాపూర్ పట్టణంలోని సంగారెడ్డి రోడ్డు గల కంప్లీట్ ఫుట్వేర్ షోరూం ప్రారంభించి అలాగే సాయి కృష్ణ గార్డెన్ లోని పాపగారి రాములు గౌడ్ గారి కూతురు వివాహ మహోత్సవల్లో పాల్గొన్న నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురు స్వామి అశోక్ గౌడ్ మరియు ఈ కార్యక్రమంలో గురు స్వాములు శ్రీనివాస్ గౌడ్ రమేష్ గౌడ్ నాయకులు దావుద్ నాగభూషణం సైఫ్ అలీ పాల్గొన్నారు....



# కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు నరసాపురం ఎమ్మెల్యే కు లేదు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్



వెల్దుర్తి ప్రతినిధి డిసెంబర్:06 ( తెలంగాణ దినపత్రిక ) వెల్దుర్తి పట్టణంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈరోజు వెల్దుర్తి పట్టణంలో ముందుగా నేడు ఆర్థికవేత్త,న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు,భారత రాజ్యాంగంలో కీలక పాత్రధారి,అంటరానితనం ,వివక్షలపై పోరు చేసిన భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెల్దుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఫోటో కు పాలభిషేకం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి పలువురికి వివరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారు.. అనంతరం బాలాజీ మినీ ఫంక్షన్ హాల్లో గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల, సంక్షేమ పథకాల గురించి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన యస్.పోచయ్య గారికి 34,500, మనేపల్లి గ్రామానికి చెందిన జి.బాగయ్య గారికి 60,000, దామరంచ గ్రామానికి చెందిన చాకలి మమత గారికి 60,000, ఆరెగూడెం గ్రామానికి చెందిన కుస్తీ మల్లేష్ 42,500, వెన్నవరం హనుమంత్ రెడ్డి గారికి 60,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మేలు చేస్తుంది అని, ఏడాది కాలంలోనే అత్యధికంగా 840 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఎటువంటి అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందజేస్తూన ఘనత ఈ ప్రజా ప్రభుత్వనికి దక్కుతుందని అని వారు అన్నారు.. వెల్దుర్తి మండల కేంద్రంలోనీ బాలాజీ మినీ ఫంక్షన్ హాల్ జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వెల్దుర్తి మండలం చర్లపల్లి తండాలో శ్రీ జగదాంబ సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు. వెల్దుర్తి మండలం కుక్కునూరు గ్రామంలోనీ శ్రీశ్రీశ్రీ సద్గురు పవనగురు పరమహంస ప్రణవ స్వరూప పరమాత్మ స్వరూపమైన ద్విజనరూపణ,శ్రీశ్రీశ్రీ సద్గురు ఖాజా మొహ్మద్ శరీఫ్ సాబీర్ చిష్తి ఫాజిలి నాయజీ మిర్దాయి ఖలందరీ సిద్దిపేట గారి స్మరణ25 వ ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో వెంకట్ గౌడ్ స్వామి మహాపడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కొల్చారం మండలం పోతన్ శెట్టి పల్లి హనుమమ్మ గార్డెన్స్ జరిగిన వివాహనికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కౌడిపల్లి మండలం రాయిల పూర్ గ్రామంలో ఎస్ ఎమ్ నర్సింగ్ రావు గార్డెన్స్ జరిగిన జరిగిన వివాహనికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శివ్వంపేట మండల కేంద్రంలో శివ్వంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ కూతురి తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్నారు. శివ్వంపేట మండలం గోమరం లోనీ జె కె గార్డెన్స్ జరిగిన వివాహనికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి , ప్రజాపాలన ప్రజా విజయోత్సవల సమన్వయకర్త జూలకంటి ఆంజనేయులు , జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి , రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ అరెస్టులంటూ గగ్గోలు పెట్టడం సిగ్గుచేటు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోని)

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 06 :తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే ప్రతిపక్షంగా మీకు గౌరవం ఉంటుందని ప్రజల పక్షాన పోరాటం చేయకపోగా అక్రమ అరెస్టులంటూ గగోలు పెట్టడం సిగ్గుచేటని గతంలో మీరు చేసిన తప్పులకు శిక్షలు పడుతుంటే అక్రమ అరెస్ట్ అనడం విడ్డూరంగా ఉందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడిన మాటలపై గత మీ ప్రభుత్వంలో ప్రజా సొమ్మును దోచుకుని దోపిడీ రాజకీయాలు ఎలా చేశారో అందరికీ తెలుసు అని ఇప్పుడు దోచుకోవడానికి వీలు లేకపోయి ప్రభుత్వ పై లేనిపోని అబండాలు వేయడం సరికాదు అని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇక్కడ ప్రాంతం దోపిడికి గురైందని కాబట్టి ఈ ప్రాంతం అభివృద్ధికి కొరకు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కృషి చేస్తున్నారని చాలామంది పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామని నిరుపేదలకు అండగా గూడు కల్పించామని ఇందిరమ్మ ఇచ్చిన ప్రభుత్వం మాట నెరవేర్చుకుంటూ మరిన్ని ఇందిరమ్మ గృహాలు ఇవ్వడానికి ప్రత్యేక పథకాలు తీసుకొచ్చామని మీ ప్రభుత్వంలో నిజమైన వారికి గుర్తించకుండా మీ నాయకుడు లక్షల్లో డబ్బులు తీసుకున్నది వాస్తవం కాదా, రేపు కేసీఆర్ కాలనీ మీ బిఆర్ఎస్ నాయకత్వాన్ని తీసుకొని రండి ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలపై ప్రజా సమస్య కోణం పై వినిపిస్తే మీకు గౌరవం ఉంటుందా, కానీ మీ నాయకుల్ని అరెస్టు చేస్తున్నారని గగోలు పెట్టడం కరెక్ట్ కాదు అని ప్రజా సమస్యలపై పోరాటం చేసిన మాపై పదుల సంఖ్యలో అక్రమ కేసులు పెట్టిన ఘనత మీది అని మీ ప్రభుత్వ ఆయాంలో వృద్యాప పింఛన్లు సైతం దొంగ పాసుబుక్కులు సృష్టించి ప్రజల సొమ్మును దోసుకుంది మీరు కాదా మరోసారి కాంగ్రెస్ నాయకులపై నాయకత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ సామాజిక దార్శనికుడు

### ఘనంగా నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



చంద్రుగొండ మండల మాల మహానాడు అధ్యక్షులు బడుగు శంకర్, అశ్వారావుపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాసరి రామారావు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు మండల కమిటీ సభ్యుడు నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో తోలుత సామాజిక విప్లవ కాంతిరేఖ అంబేద్కర్ కు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు శంకర్, దాసరి రామారావు లు తొలుత అంబేద్కర్ మెడలో పూలమాల వేసి, మాట్లాడుతూ నేటి కాలం అంబేద్కర్ యుగం, అంబేద్కర్ జీవన గాథలు వ్యక్తిత్వ నిర్మాణ శిల్పం దాగి ఉందని ఆయన తల్లిదండ్రులు నీతి నిజాయితీకి నిలువుటద్దం లాగా తనను పెంచారని అంబేద్కర్ తండ్రి టీచర్ గా మహర్ సైన్యం రెస్టెంట్గా పనిచేశారని అదే త్యాగం అదే క్రమశిక్షణ అంబేద్కర్ కు వారసత్వంగా వచ్చాయని, తాను చదువుకున్న రోజుల్లో అంటరాని తనం వివక్షతను , ముందు చూపుతో భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించడం జరిగిందని ,నేడు తాడిత పీడిత వెనుకబడిన తరగతుల ప్రజల హక్కుల రక్షణ చట్రం భారత రాజ్యాంగం అని వారు భౌతికంగా ప్రజల నుంచి దూరమైన వారి ఆశయం, కోట్ల మంది ప్రజా హృదయాల్లో నిలిచి ఉంటుందని వారికి ఇవే ఘనమైన నివాళులు అని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు తంబళ్ల. మంగయ్య, పోతురాజు. రాజారావు, ఇల్లంగి. బాలకృష్ణ, బడుగు. గణేష్, పానం. నరేందర్, నందనూరు. వినోద్. బేతి. నాగబాబు, బేతి. దాసు, తలారి. అరవింద్ బేతి. వంశీకృష్ణ, బడుగు. చరణ్ బడుగు .అఖిల్ నందనూరు. సాయి, తాళ్లపల్లి. ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగిన 62వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక :కొత్తగూడెం : పోలీసు శాఖలో హెూంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. 62వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫంక్షన్ హాలులో ఈ రోజు వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ హాజరయ్యారు. ముందుగా ఎస్పీ గారు శాంతి కపోతాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో ఒక భాగమై,పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. వరదలు సంభవించినపుడు, ఎన్నికల సమయంలో మరియు రోజువారీ విధులలో హెూంగార్డ్ ఆఫీసర్స్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలను నిబద్ధతతో నిర్వహించారని వారి సేవలను కొనియాడారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని వారిజి సూచించారు. హెూంగార్డ్స్ ఆఫీసర్స్ యొక్క సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. త్వరలో పదవి విరమణ చెందుతున్న 09 మంది హెూంగార్డ్స్ ఆఫీసర్స్కు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 06 గురికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. హెూమ్గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారితో కలిసి ఎస్పీ గారు ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సీఐలు సంజీవ్ కుమార్,కరుణాకర్,రమేష్, శివప్రసాద్,సురేష్.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలి



నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్ 06: తెలంగాణ పత్రిక :మండల కేంద్రలో శుక్రవారం భారతరత్న సామాజిక న్యాయ పరివర్తకుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన. మాజీ సర్పంచ్ రాజేందర్ , నాయకులు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్క భారత దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం కోసం తన భార్య పిల్లలను త్యాగం చేసి ఈదేశానికి భారత రాజ్యాంగాన్ని అందించిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. పీడిత ప్రజల విముక్తికై అనేక చట్టాలను రూపొందించిన మహానీయుడని వారు తెలిపారు. భారత రాజ్యాంగ అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి యువత మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మాజీ సర్పంచ్ రాజేందర్, డాక్టర్ శివ, భూషణం, రవి, సాగర్, రమణ, ప్రకాష్, మాణిక్యం, అశోక్ బాల్ లింగం, రాములు, రజాక్ ,బిక్షపతి, బాబుదీన్, వెంకట్, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం



(తెలంగాణ పత్రిక) వెంకటాపురం నవంబర్ 6 : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో శుక్రవారం అప్పాల వారి వీధిలో కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. విచ్చేసిన కాంగ్రెస్ యువ నాయకులు కిరణ్ కుమార్ వర్మ పాల్గొని. అప్పాల వీధిలోని ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ. ప్రజా సమస్యలపై అడిగి తెలుసుకోగా. ప్రజలు వీధిలో పలు ముఖ్యమైన సమస్యలు ఉన్నాయని తెలియపరిచినారు. మీ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తాన ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అప్పాల దామోదర్, బొల్లె సమ్మయ్య.రావులపాటి రాంబాబు ఎర్రాల సత్యం బొల్లె రాములు. కుప్ప నారాయణ. గగ్గూరి పోతురాజు.గగ్గూరి సరిత. గ గ్గూరి చిలకమ్మా. ఎక్కిల దేవి. కుప్ప జానకి.తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



చంద్రుగొండ మండలం డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక):అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చంద్రుగొండ ప్రధాన సెంటర్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి న్షిళులర్పించటం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ప్రతిభ విద్యా లయం చైర్మన్ బాబా , ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చపలమడుగు వెంకటేశ్వర్లు ,కుక్కాముడి తిరుపతి,విజయ్ అన్వర్ వీరన్న , రెడ్డిపోగు సురేష్ పిచ్చయ్య , కాకటి నరేష్,వెంకన్న సిహెచ్ జగన్నాధం ,రవి , కె. తిరుపతి , శ్రీను,సుధాకర్,గణేష్,కొంద్రు రాజు , అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు కుక్కముడి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకను నిలిపివేయాలని రెవిన్యూ అధికారికి వినతిపత్రం అందజేత

పోతంగల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 6. అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయాలని కోడిచర్ల గ్రామస్తులు డిమాండ్ చేస్తూ రెవిన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ... లిఫ్ట్ ఇరిగేషన్ బోరు బావుల నుండి నీరు తగ్గిపోతున్నాయన్నారు. రాత్రి పగలు. అని తేడా లేకుండా పోతంగల్ సిరిపూర్ మద్నూర్ సాంగి తమ్ములూర్ గ్రామాల ఇసుక మాఫియా దార్లు కోడిచర్ల శివారులోని మంజీరా నంది నుండి ఇసుకను పరిమిషన్లు లేకుండా తరలిస్తున్నారని గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టనీ యెడల గ్రామస్తులు అందరూ కలిసి రాస్తారోకోలు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయాలని తహసిల్దార్ కు కోరారు. అనంతరం కోటగిరి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో గ్రామస్తులందరూ కలిసి ఫిర్యాదు చేశారు. తహసిల్దార్ వివరణ.. పొతంగల్ మంజీరా నంది రెండో బ్రిడ్జి నుండి పోతంగల్ ఇసుక యాజమానులకు 6 టిప్పర్లకు మాత్రమే అనుమతులు ఇచ్చామని తాసిల్దార్ పాత్రికేయులతో తెలిపారు.



# వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల నైపుణ్యాలు మెరుగుపడతాయి



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 6:– శుక్రవారం స్థానిక సెయింట్ థామస్ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇన్స్ పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్, అధికారులు, అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా మామడ మండలం పొన్కల్ ప్రభుత్వ పాఠశాల ఎన్ సిసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, కొత్త విషయాలు నేర్చుకోవాలన్న కుతూహలం, శోధన, పరిశీలన వంటివి పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు కొనసాగుతుందని విద్యార్థులకు ఆచరణాత్మక విద్యను అందించడం ద్వారా సొంతంగా ఇటువంటి వైజ్ఞానిక ఆవిష్కరణలు తయారు చేయగలుగుతారని అన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి దాదాపు 800 మంది విద్యార్థులు తమ ప్రదర్శనలను ఏర్పాటు చేశారని తెలిపారు. చేసిన విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనల నుండి ఎక్కువ సంఖ్యలో రాష్ట్రస్థాయిలోకి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అంతకుముందు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. అనంతరం ఎన్ సిసి అధికారులకు కలెక్టర్ బహుమతులను అందజేశారు.







అనంతరం పాఠశాల ప్రాంగణంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులచే ఏర్పాటు చేయబడిన వైజ్ఞానిక ప్రదర్శనలను కలెక్టర్, అతిథులు తిలకించారు. విద్యార్థులందరిని వారు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనల గురించి సమాచారాన్ని అడిగి రాబట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులందరినీ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి పి. రామారావు, గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్ అలి, తహసిల్దార్ రాజు, ఎసిజిఈ పద్మ, ఎస్ఓ సలోమి కరుణ, విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో వీధి వ్యాపారులు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాన్ని నిర్వహించుకోవాలి-కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి– తెలంగాణ పత్రిక–డిసెంబర్ 6:– శుక్రవారం సాయంత్రం మున్సిపల్ శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కూరగాయలు పండ్లు, పూలు ఇతర వీధి వ్యాపారస్తులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాన్ని చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వ్యాపారాన్ని నిర్వహించరాదన్నారు. పట్టణంలో పార్కింగ్ సమస్య అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, పార్కింగ్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. షాపింగ్ మాల్, ఇతర వ్యాపార సముదాయాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను నియంత్రించాలన్నారు. వెజ్, నాన్ వెజ్ వ్యాపారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాలు చేసుకోవాలని తెలిపారు. చేపల మార్కెట్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మెప్మా పిడి సుభాష్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక) : ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో, పలు గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పలు కూడలిలా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆయన అడుగుజాడల్లో పయనిస్తామని, యావత్ ప్రపంచానికి అందుతున్న సంక్షేమ ఫలాలు ఆయన రచించిన రాజ్యాంగం వలనే అందుతున్నాయని ఉద్యోగ అవకాశాలు, రిజర్వేషన్లు, మొదలగునవి అందుతున్నాయని, అంబేద్కర్ చేసిన సేవలు గురించి మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమారం మాల మహానాడు మండల అధ్యక్షులు బక్కురి నరేష్, యువజన సంఘాల నాయకులు, భీమయ్య తేలు రాజకుమార్, నర్సయ్య, అంగడి ఆనంద్, వరుణ్, నరేష్, పెర్మయ్య, గంగాధర్, పెద్దిరాజు, భీమయ్య, కిసాన్, దాసరి, శేఖరు, హనుమంతు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## పర్సీవరెన్స్ పర్సానిఫైడ్ పుస్తకాన్ని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ చేతుల మీది ఆవిష్కరణ



నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:06:( తెలంగాణ దినపత్రిక ): తెలంగాణ ప్రముఖ రచయిత కొండ మురళి పుస్తకం "పర్సీవరెన్స్ పర్సానిఫైడ్"ను మహేష్ కుమార్ గౌడ్‌కు అందజేశారు హైదరాబాద్: తెలంగాణకు చెందిన ప్రముఖ ఆంగ్ల మరియు తెలుగు రచయిత కొండ మురళి, అనుముల రేవంత్ రెడ్డి గారి జీవిత ప్రస్థానాన్ని ప్రతిబింబిస్తూ రచించిన పుస్తకం "పర్సీవరెన్స్ పర్సానిఫైడ్" ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ రచయితను ప్రత్యేకంగా అభినందిస్తూ, "సమాజానికి మరెన్నో మంచి పుస్తకాల ద్వారా ప్రేరణనివ్వాలి" అంటూ కొనియాడారు. ఈ పుస్తకం అనుముల రేవంత్ రెడ్డి గారి రాజకీయ జీవితంలో ఎదురైన కష్టనష్టాలు, ఆయన పట్టుదలతో ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడాన్ని స్ఫూర్తిదాయకంగా వివరించడంలో ప్రత్యేకతను కలిగి ఉంది. రచయిత కొండ మురళి రచనా శైలి సమాజానికి సేవ చేసే దిశగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ ప్రశంసించారు. ప్రస్తుతం కొండ మురళి తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాలలో పిజిటి ఆంగ్ల ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన రాసిన పుస్తకాలు తెలుగు మరియు ఆంగ్ల భాషలలో ప్రసిద్ధిని పొందుతూ పాఠకులను ఆకట్టుకుంటున్నాయి.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్‌లిఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 68వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి

నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:06( తెలంగాణ దినపత్రిక )68వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కాజీపేట రాజేందర్ , గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి , డాక్టర్ శివ , కరోబార్ భూషణం , రవి సాగర్, రమణ, కరణం బాగుల్, జాజాల ప్రకాష్, మాణిక్య అశోక్, గొల్ల బాల్ లింగం, సర్దన రాములు, రజాక్, బిక్షపతి, షాబుద్దీన్, చెప్పాల వెంకట్, కుమ్మరి బాగుల్, మరియు అంబేద్కర్ కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఎటునాగారం ఐటిఐ అప్రెంటిస్ మేళ



తెలంగాణ పత్రిక వాజేడు డిసెంబరు 6: ములుగు జిల్లా వాజేడు మండల పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం / మరియు ప్రైవేటు పరిశ్రమిక శిక్షణ సంస్థల యందు శిక్షణ పూర్తి అయిన విద్యార్థుల విద్యార్థులకు తమ యొక్క ఐటిఐ పాసు మెమో మరియు అన్ని రకాల ఒరిజినల్ సర్టిఫికెట్ తీసుకొని ములుగు జిల్లాలోనే ప్రభుత్వ పరిశ్రమిక శిక్షణ సంస్థ ఐటిఐ ఎటునాగారం నందు అప్రెంటిసి మేళ జరుగుతుంది. ఆసక్తిగల విద్యార్థుల విద్యార్థులు తెలిపినటువంటి సర్టిఫికెట్లు తీసుకొని యొక్క అవకాశాన్ని వినియోగించుకోగలరని వాజేడు మండల ప్రభుత్వ పరిశ్రమిక శిక్షణ ట్రైనింగ్ ఆఫీసర్ బి యాదగిరి, తెలియజేశారు. కావున ఈనెల తొమ్మిదో తారీఖు అన్ని రకాల ఒరిజినల్ సర్టిఫికెట్, ఐటిఐ పాస్ మెమో,తీసుకొని అప్రెంటిసి మేళా కు హాజరు కాగలరని పేపర్ ప్రకటంలో. తెలియజేస్తున్నాము

## భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా నివాళులు



ఖానాపూర్, ముధోల్, నిర్మల్, నియోజకవర్గాల గ్రామాలునిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 6:– జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలో డిసెంబర్ 6వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతిని పురస్కరించుకొని యువజన సంఘాలు అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున విగ్రహానికి పూలమాలలు వేసి అన్ని వాళ్ళు అర్పించారు అనంతరం రాయచోట్ల పలువురు మేధావులు మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయ సాధనకు ప్రతి కృషి చేయాలని అన్నారు. కొన్నిచోట్ల పండ్ల పంపిణీ కార్యక్రమాలు మరికొన్ని చోట్ల పుస్తకాల పంపిణీ మరికొన్ని చోట్ల అన్నదాన కార్యక్రమాలు ఇలా ఏదో ఒక గ్రామంలో జిల్లా వ్యాప్తంగా చేశారు.

## శాసనసభ్యులు నిజామాబాద్ (రూరల్) క్యాంపు కార్యాలయము...



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్ –06 : రూరల్ ఎమ్మెల్యే డాక్టర్. ఆర్ భూపతి రెడ్డి చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ.షాది ముబారక్ . సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ల పంపిణీ ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో 1). డిచ్పల్లి మండలము 2). మోపాల మండలం 3). నిజామాబాద్ రూరల్ మండలాల .కళ్యాణ లక్ష్మీ. షాదిముబారక్ .సీఎం రిలీఫ్ ఫండ్ .చెక్ లను డాక్టర్. ఆర్ భూపతి రెడ్డి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అలాగే ఈ సందర్భంగా రూరల్ పరిధిలో ప్రజలకుఏ సమస్య ఉన్న నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. లబ్ధిదారులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ.మండల.బ్లాక్.జిల్లా బాధ్యులు.కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు 129 మందికి %=o. 34,33,500/– కళ్యాణ లక్ష్మి .షాదీ ముబారక్ లబ్దిదారులు 181 మందికి . 1,81,20,996/– %మొత్తం 310 మంది లబ్ధిదారులకు రూ పా. 2,15,54,496/– (అక్షరాల రెండు కోట్ల పదిహేను లక్షల యాభై నాలుగు వేల నాలుగు వందల తొంబై ఆరు రూపాయలు ) అర్హులకు చెక్ లు పంపిణీ చేశారు..

## కొల్లూరులో భార్యను హత్య చేసిన వ్యక్తికి జీవిత ఖైదు

పోతంగల్( తెలంగాణ పత్రిక) డిసెంబర్ 6.పోతంగల్ మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామంలో 2022 సంవత్సరంలో నిమ్మల అంజనికి భర్త పోశెట్టి అనే వ్యక్తి గోడ్డలితో నరికి హత్య చేయడంతో ఆయనకు బోధన్ ఐదవ అదనపు జిల్లా సెక్షన్ కోర్ట్ మెజిస్టిస్ కే. రవికుమార్ జీవిత ఖైదుతో పాటు 1000 రూపాయల జరిమానా విధించాడు. 1000 రూపాయలు కట్టని యెడల ఒక సంవత్సరం కట్టినకారగార శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పును వెల్లడించారని కోటగిరి ఎస్ఐ సందీప్ తెలిపారు.



# నర్సింగ్ కాలేజీకిశంకుస్థాపన చేసిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ






సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 05: తెలంగాణ పత్రిక :ఆందోల్‌లో 100 బెడ్ల హాస్పిటల్, 50 బెడ్ల మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కేర్ సేంటర్, నర్సింగ్ కాలేజీ, 60 సీట్లతో నర్సింగ్ విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన స్థానిక అందోల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. ఈ హాస్పిటల్ తో ఆందోల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ. డిస్ట్రిక్ట్ హాస్పిటల్ స్థాయిలో అభివృద్ధి చేసి, ఏడాదిలో సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. కొత్త దవాఖానలో అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు, ఎక్విప్‌మెంట్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. యాంటి నాటల్ చెకప్, డెలివరీల కోసం ఇకపై గర్భిణులు సంగారెడ్డి వరకూ వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఆందోల్ ఎంసీహెచ్‌లోనే మహిళలు, పిల్లలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామన్నారు. నర్సింగ్ విద్యను అభ్యసించాలని ఆశిస్తున్న విద్యార్థుల కలను నెరవేరుస్తూ ఆందోల్‌లో నర్సింగ్ కాలేజీని ప్రారంభించామన్నారు. 60 బీఎస్సీ నర్సింగ్ సీట్లతో కాలేజీని ప్రారంభించామని, ప్రస్తుతం డిగ్రీ కాలేజీలో తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి కాలేజీకి నూతన భవనాన్ని, నర్సింగ్ విద్యార్థులకు హాస్టల్ భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కాలేజీ, హాస్పిటల్స్‌తో ఆందోల్ నియోజకవర్గ యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతాయన్నారు. ఏడాది కాలంలోనే ఆందోల్ నియోజకవర్గానికి సుమారు రూ. 600 కోట్ల నిధులు తీసుకొచ్చామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి హామి ఇచ్చారు. తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అందోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి తనను ఆశీర్వదించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, జోగిపేట్ మునిసిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి, వల్లూరు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు నిర్వహించలేకపోతే ఇచ్చిన గ్యారంటీలపై గారడి మాటల పై ప్రభుత్వంపై ప్రజలే బుద్ధి చెబుతారు

**- ప్రజల పక్షాన నిలబడతాం..-అమలు కాని హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేశారు**

**-ప్రజా గొంతుకను మాట్లాడకుండా అక్రమ అరెస్టు చేస్తున్నారు**

**-మాజీ జడ్పీటిసి చీటీ లక్ష్మణ్ రావు, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 06:ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రభుత్వాన్ని కూలగొట్టి ప్రజల పక్షాన నిలబడుతామని మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, గుండారపు కృష్ణారెడ్డి కలిసి మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని మాజీ జెడ్పిటిసి కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రతిపక్షం పోరాడుతుంటే అక్రమ కేసులను పెడుతూ కక్షపూరితమైన చర్యలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. తమ నాయకుడు బుల్లి రామ్మోహన్ 2009లో క్రషర్ మిషన్ ఏర్పాటు చేసి తన బిజినెస్ చేసుకుంటే 2024లో అక్రమ అరెస్టుగా అరెస్టు చూపారని ఆరోపించారు. వందల గ్యారెంటీలు ఇచ్చి ఏ ఒక్క గ్యారెంటీ 100% పూర్తి చేయలేదని ప్రజల పక్షాన పోరాడుతుంటే కేసులు పెట్టడం విడ్డూరంగుందని ఎద్దేవ చేశారు. డిసెంబర్ 9 న జరిగే అసెంబ్లీ సమావేశాలలో ప్రతి అంశాన్ని లేవనెత్తి ఎండగడతామని ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వెంబడబడతామని తేల్చి చెప్పారు. అనంతరం జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ అబద్దాల ప్రచారం తోటి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చకుండా అక్రమంగా తమ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. మాజీ సీనియర్ మంత్రి హరీష్ రావును బలవంతంగా గుంజుకపోయి కారులో ఎక్కించుకుని వెళ్లడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కక్ష సాధింపు రాజకీయాలు చేయలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయలేదని చెప్పారు. త్వరలోనే ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు వస్తాయని కాలం కలిసి వస్తే శిక్ష తప్పదని హెచ్చరించారు.



రైతు రుణమాఫీ, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం, ఆడపిల్లలకు స్కూటీలు రకరకాల అబద్ధపు హామీలు ఇచ్చి పబ్బం గడుపుకున్నారన్నారు. సంవత్సర పరిపాలనలో తులం బంగారం ఇవ్వలేదని వందల మందికి రైతులకు రుణమాఫీ కాలేదని వారందరూ అధికారుల వద్దకు వచ్చి ప్రశ్నిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకపోతే వారి చేత రోడ్డుమీదికి వచ్చి ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు తెలియజేస్తామని సవాల్ చేశారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్,మండల పార్టీ అధ్యక్షులు వరుస కృష్ణ హరి,సీనియర్ నాయకులు మాజీ కమిటీ చైర్మన్ అందే సుభాష్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, గుండాడి వెంకట్ రెడ్డి, మీసం రాజయ్య, పందిర్ల పరశురాములు, సీత్యనాయక్, బాల గౌడ్, ఎలగందుల నర్సింలు, బండారపు బాల్ రెడ్డి, ఎడ్ల సందీప్, హాసన్, తిరుపతి నాయక్, సుధాకర్ రావు, మధు,దేవరాజు, నాగరాజు, అనిల్, ప్రమోద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే

# స్థాయి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలు లేదు

## ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్ డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక):ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పార్టీ నాయకులతో కలసి బాల్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు పత్రిక సమావేశాలు ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా ప్రజల కోసం పదవిలేకున్న నిరంతరం శ్రమిస్తున్న కేకే మహేందర్ రెడ్డిని పనిగట్టుకోని గులాబీ నేతలు విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా బీఆరఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మతిభ్రమించి వ్యక్తిగత దూషనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత దూషనలకు వెల్లితే ఆగయ్య తగిన గుణపాఠం చెప్పకతప్పదని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావుతం జరిగితే కాంగ్రెస్



కార్యకర్తలు సహిచరని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ చర్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాయకులు ఎల్లగౌడ్, ఉచ్చిడి బాల్ రెడ్డి, మామిండ్ల ఆంజనేయులు, భాను, మహేందర్ రెడ్డి, కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులంటూ గగ్గోలు పెట్టడం సిగ్గుచేటు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోని)




తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 06 : తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే ప్రతిపక్షంగా మీకు గౌరవం ఉంటుందని ప్రజల పక్షాన పోరాటం చేయకపోగా అక్రమ అరెస్టులంటూ గగోలు పెట్టడం సిగ్గుచేటని గతంలో మీరు చేసిన తప్పులకు శిక్షలు పడుతుంటే అక్రమ అరెస్ట్ అనడం విడ్డూరంగా ఉందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడిన మాటలపై గత మీ ప్రభుత్వంలో ప్రజా సొమ్మును దోచుకుని దోపిడీ రాజకీయాలు ఎలా చేశారో అందరికీ తెలుసు అని ఇప్పుడు దోచుకోవడానికి వీలు లేకపోయి ప్రభుత్వ పై లేనిపోని అబండాలు వేయడం సరికాదు అని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇక్కడ ప్రాంతం దోపిడికి గురైందని కాబట్టి ఈ ప్రాంతం అభివృద్ధికి కొరకు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కృషి చేస్తున్నారని చాలామంది పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామని నిరుపేదలకు అండగా గూడు కల్పించామని ఇందిరమ్మ ఇచ్చిన ప్రభుత్వం మాట నెరవేర్చుకుంటూ మరిన్ని ఇందిరమ్మ గృహాలు ఇవ్వడానికి ప్రత్యేక పథకాలు తీసుకొచ్చామని మీ ప్రభుత్వంలో నిజమైన వారికి గుర్తించకుండా మీ నాయకుడు లక్షల్లో డబ్బులు తీసుకున్నది వాస్తవం కాదా, రేపు కేసీఆర్ కాలనీ మీ బిఆర్ఎస్ నాయకత్వాన్ని తీసుకొని రండి ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలపై ప్రజా సమస్య కోణం పై వినిపిస్తే మీకు గౌరవం ఉంటుందా, కానీ మీ నాయకుల్ని అరెస్టు చేస్తున్నారని గగోలు పెట్టడం కరెక్ట్ కాదు అని ప్రజా సమస్యలపై పోరాటం చేసిన మాపై పదుల సంఖ్యలో అక్రమ కేసులు పెట్టిన ఘనత మీది అని మీ ప్రభుత్వ ఆయాంలో వృద్యాప పింఛన్లు సైతం దొంగ పాసుబుక్కులు సృష్టించి ప్రజల సొమ్మును దోసుకుంది మీరు కాదా మరోసారి కాంగ్రెస్ నాయకులపై నాయకత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిసి విద్యార్థి సంఘం అద్వర్యంలో డా.బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 06 తెలంగాణ పత్రికబాన్సువాడ పట్టణంలో జిల్లా నాయకుడు నిఖిల్ గౌడ్.అంబేద్కర్ అసలు పేరు బీం రావ్ రాంజీ అంబేద్కర్.డా. బాబాసాహేబ్ అంబేద్కర్ గా సుపరిచితుడు. 1891 ఏప్రిల్ 14న జన్మించిన ఆయన 1956 డిసెంబర్ 6 న మదుమేహం వ్యాదితో నిద్రలోనే మరణించారు.ఆయన జీవిత కాలంలో చిన్ననాటి నుండె ఎన్నో అవమానాలకు గురి అయ్యాడు.అంటరాని తనం,కులనిర్మూలన కోసం ఎంతగానో కృషి చేసాడు.స్వాతంత్ర్యం వచ్చినప్పటికి మనకంటూ మన హక్కులు,ఒక రాజ్యాంగం అంటూ ఉండాలని దృడ సంకల్పంతో ఎన్నో దేశాలు తిరిగి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయంలో మన భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు రాజ్యాంగ శిల్పి.అందుకే ఆయనను గాడ్ ఫాదర్ ఆఫ్ ఇండియన్ కాన్సిట్యూషన్ అంటారు.ఆయన చదువులు,ఎంచుకొన్న మార్గం విద్యార్థులకు,నేటి తరానికి ఎంతగానో స్ఫూర్తినిస్తాయి. మరణాంతరం భారతరత్న పురస్కారం కూడా లబించింది. ఈరోజు ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవే మా ఘన నివాళు



లు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు, డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్,మండల అధ్యక్షులు రాఘవ,భాను,కార్యకర్తలు అనిల్, గణేష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజక వర్గ ప్రజలకు జీవితాంతం రుణ పడి ఉంటా

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 06 నూతన హంగులతో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా హుజూర్ నగర్ బస్ స్టాండ్ ను తీర్చిదిద్దుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతినిత్యం వహిస్తున్న హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమాలకు మంత్రులు విచ్చేసి మొట్ట మొదటగా మంత్రులు పాత బస్టాండ్ ప్రాంతాన్ని కలియతిరిగి అక్కడనుండి రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమం పూర్తి అయిన తర్వాత అక్కడ అధికారులు ఏర్పాటుచేసిన సభా వేదికలో వారు మాట్లాడుతూ

## నూతన హంగులతో హుజుర్‌నగర్ బస్‌స్టాండ్ నిర్మాణం చేపడుతాం: మంత్రి పొన్నం

40ఏండ్ల క్రితం కట్టిన బస్ స్టాండ్‌ను పునర్నిర్మాణం చేస్తామనిఅదనపు ఫ్లట్ పామ్, షాపింగ్ కాంప్లెక్స్, బస్ స్టాండ్ ముందు పెట్రోల్ బంక్ నిర్మాణాలను చేపడుతామని హుజుర్ నగర్ బస్ స్టాండ్ కు రోజుకు 170 బస్సులు వస్తున్నాయి మరిన్ని బస్సు సౌకర్యాలు పెంచేలా ప్రణాళికలు చేస్తామని పాత బస్టాండ్‌లో మౌలిక సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు ఉచిత బస్ తో 60లక్షల మంది ప్రయాణం చేస్తుంటే వాటిలో మహిళలే 36లక్షల మంది ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు ఏడాది పాలనలో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటి నుండి కోటి, 16లక్షల మంది మహిళలు ప్రయాణం చేశారు.రూ. 4వేల కోట్లు విడుదల చేసింది భవిష్యత్‌లో 116కోట్ల మంది మహిళలు ప్రయాణం చేసిన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశాం 10ఏండ్లలో ఒక్క కొత్త బస్సు లేదు కాంగ్రెస్ అధికారం వచ్చాక ఆర్టీసీ బస్సు లాభాలబాటలో పయనిస్తోంది. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించంబస్ స్టాండ్ నిర్మాణా పనులను ప్రారంభిస్తాం బస్సుల రాకపోకలు ఇబ్బందులు లేకుండా 50ఏండ్ల వరకు ఇబ్బందులు లేకుండా అధునాతన పద్ధతులతో బస్ స్టాండ్ నిర్మాణం చేస్తామని అన్నారు.

# విమెన్ ఎడ్యుకేషన్ హబ్‌గా అందోల్ నర్సింగ్ కాలేజి ప్రారంభోత్సవంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ





సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 05 తెలంగాణ పత్రిక :అమ్మాయిలకు చదువు చాలా ముఖ్యమైనది భార్యగా, తల్లిగా, అక్కగా ఈ సమాజాన్ని తీర్చిదిద్దేది మహిళలే. మహిళలు విజ్ఞానవంతులైతే సమాజం గుణాత్మక అభివృద్ధి వైపు పురోగమిస్తుంది.అందుకే అమ్మాయిలకు చదువు చాలా ముఖ్యం.చదువుతో పాటు సమాజంపై అవగాహన, సంస్కృతిపై అవగాహన కలిగి ఉండాలె. ఇండిపెండెంట్‌గా ఉండాలి. ఆత్మగౌరవంతో బతకాలి. తప్పు ఒప్పులను సరిద్దికుంటూ ముందుకు సాగాలి. మనం పెరిగిన సమాజానికి, ప్రాంతానికి తిరిగి సాయం చేసే గుణం అలవర్చుకోవాలె. స్వార్థం ఉండకూడదు. ఆందోల్ అమ్మాయిలకు ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతోంది ఇప్పటికే అమ్మాయిలకు సంబంధించిన అన్నిరకాల విద్యా సంస్థలు ఇక్కడున్నాయి. ఈరోజు కొత్తగా నర్సింగ్ కాలేజీ ప్రారంభించుకున్నాం అని అన్నారు. భవిష్యత్తులో ఇక్కడి విద్యా సంస్థలు అన్నింటినీ విద్యార్థులు గర్వపడే స్థాయిలో తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఆందోల్ కు వచ్చి చదువుకుంటున్నారు. వాళ్లంతా మంచిగా చదివి, ఉద్యోగాలు సాధించాలని ఆశిస్తున్నా. ప్రస్తుతం ఉన్న కాంపిటీటివ్ సమాజంలో సక్సెస్ కావాలంటే చదువుతో పాటు క్రమ శిక్షణ, నిరంతర కృషి చాలా అవసరం. ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక నైపుణ్యం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు, గురువులు ఆ నైపుణ్యాలను గుర్తించి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులు, గురువులను పిల్లలు గౌరవించాలన్నారు. అంతకుముందు, మంత్రి దామోదర రాజనర్సింహ బర్త్‌డే సందర్భంగా విద్యార్థినుల సమక్షంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, మునిసిపల్ చైర్మన్ జి.మల్లయ్య తదితరులతో కలిసి మంత్రి వీక్షించారు. తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినులను మంత్రి అభినందించారు.

# నేటి యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకోవాలి :తహసీల్దార్ తులసిరామ్

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి స్థానిక ప్రజాప్రతినిధులు.

టేక్మాల్ డిసెంబర్ 06: తెలంగాణ పత్రిక: మండల కేంద్రంమైన టేక్మాల్ లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా తహశీల్దార్ తులసి రామ్ , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ యశ్వంత్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు,ఆ మహానేతకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్నికి ఆదర్శ యువజన సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించి, జోహార్ అంబేద్కర్ అంటూ యువజన సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు నినాదాలు చేశారు. తహసీల్దార్ తులసి రామ్ మాట్లాడుతూ. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ న్యాయవాదిగా ఆర్థిక వేదిక రాజకీయవే తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని అన్నారు. భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ప్రతి ఏటా డిసెంబర్ 6న మహా పరినిర్వాణ్ దివాస్ జరుపుకుంటామన్నారు, నేటి యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా



తీసుకొని సమాజానికి ఉపయో గపడే విధంగా ఆయన ఆశయాలను నెరవేర్చేలా భారతదేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేలా యువత కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సొసైటీ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, తహసీల్దార్ తులసి రామ్, మండల బిజెపి అధ్యక్షులు నవీన్ గుప్తా, మండల బీఆర్ఎస్ నాయకులు చింతా రవి,యంఏ సలీం, గోవింద చారి, మల్లేశం, రాజు, ఆంజనేయులు, మహేందర్ ,రాజేందర్ ,సాయిబాబా , సంగయ్య, సాయి, ఆదర్శ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 06 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎండి ఖలీల్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు బోధించు సమీకరించు పోరాడు అనే మాటలు ఆచరణ సాధ్యం చేసినప్పుడే ఆ పోరాటం విజయం సాధిస్తుంది మీ యొక్క ఆశయ సాధనలో మేము పని చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎండి ఖలీల్ ఆటో డ్రైవర్లు



గణేష్ రియాజ్ విజయ్ ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించ కుంటే సమ్మె బాట చేపడుతాం :. అబ్దుల్ అజీజ్



శంషాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 06, తెలంగాణ పత్రిక..తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మె లో భాగంగా రంగారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న 721 కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు డిసెంబర్ 10 వ తేదీ నుంచి సమ్మెబాట పట్టనున్నట్లు యూనియన్ నాయకులు అబ్దుల్ అజీజ్ తెలిపారు.గత 20 సంవత్సరాల నుండి చాలి చాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కూడ తమ సమస్యలు పరిష్కరించకుండ నిర్లక్ష్యం వహిస్తోందన్నారు.సమాన పనికి సమాన వేతనం , సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ అయ్యేందుకు పూర్తి అర్హతలు ఉన్న కేంద్ర రాష్ట్ర పథకాల పేర్లు చెప్పి ఉద్యోగులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమగ్ర శిక్షా అభియాన్ పథకం ఆర్థిక వనరులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో నడుస్తున్న ఉద్యోగుల నియామకం రాష్ట్ర పరిధిలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు వహిస్తున్న నిర్లక్ష్యం పైన ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తెలంగాణ పి సీ సీ అధ్యక్షుని హోదాలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని , తక్షణమే రెగ్యులర్ చెయ్యాలని అప్పటివరకు ఎంటీఎస్ ఇవ్వాలని ఉద్యోగులు కోరారు. నిరసన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం నాడు మండల కార్యాలయం ఎదుట పలువురు సమగ్ర శిక్షా ఉద్యోగులు మండల విద్యాధికారి లక్ష్మణ్ ,మండల పరిషత్ అధికారి మున్నీ, మండల తహసీల్దార్ అధికారి రవీందర్ దత్ కు వినతి పత్రం అందజేశారు. శనివారం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్దయెత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఇప్పటికైనా సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించ కుంటే సమ్మెబాట పట్టనున్నట్లు ఉద్యోగులు తెలిపారు.

# జిల్లా లోని యువత ఉద్యోగాలు సాధించడానికి స్కిల్ ఫర్ నాలెడ్జ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

ఏటూరునాగారం డిసెంబర్6 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ సంస్థ టాస్క్ ద్వారా డిసెంబర్ నెలలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జి) అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను మరియు ప్రభుత్వం, అకాడెమియా ల మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ అని అన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ %ఄ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ తొ యువత ఉద్యోగాల సాధించడానకి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి అవసరమైన స్కిల్ సెంటర్ ను డిసెంబర్ లో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు దిగ్గజ సంస్థలో ఉద్యోగవకాశాలు కల్పించడానికి అవసరమైన నైపుణ్యాలు ఆంగ్లంలో మాట్లాడటం, ఇంటర్వ్యూలు ఎదుర్కొనేల, ఆత్మ విశ్వాసం, వ్యక్తిగత సామర్థ్యాలు పెంచడం, బృందాలు నడిపించగల నైపుణ్యాలను టాస్క్ శిక్షణా




కేంద్రల ద్వారా నిరుద్యోగ యువతకు టెక్నికల్ నాన్ టెక్నికల్ కోర్సు శిక్షణ ఇవవనున్నట్ల ఇట్టి శిక్షణ తరగతులకు డిగ్రీ పూర్తి చేసిన యువత తేది.15.12.2024 లోపు జిల్లా ఉపాధి కల్పన అధికారి, ములుగు జిల్లా కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఇతర వివరాలకు 88862203249440348961 నెంబర్లకు సంప్రదించగలరు.

# 68వ వర్ధంతి సందర్భంగాఅంబేద్కర్ కు ఘన నివాళి

### ఎంసిపిఐ(యు) నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్

శేర్లింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 06, తెలంగాణ పత్రిక,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనాభా కనుగుణంగా సంపదలో చట్టసభల్లో వాటాకై పోరాడి సాధించుకున్నప్పుడే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి అందుతుందని ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఇస్లావత్ దశరథ్ నాయక్ అన్నారు.ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)– ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో సమసమాజ స్వాప్నికుడు, రాజ్యాంగ నిర్మాత, అమరజీవి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ నడిగడ్డ తండా లో ఆయన విగ్రహని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈసందర్భంగా పార్టీ డివి జన్ నాయకులు కార్యదర్శి దేవనూర్ నర్సింహా అధ్యక్షతన జరిగింది. ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమాజంలో అత్యంత వెనుకబడిన ప్రజలకు అభివృద్ధి పలాలు అందాలని అందుకు రాజ్యాంగం మార్గాన్ని చూపిన గొప్ప సంఘసంస్కర్త, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన భారత రాజ్యాంగ నిర్మత, భారతరత్న అవార్డు గ్రహీత, సమ సమాజ స్థాపకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, కానీ ఆయన కలలన్నీ కళ్ళలుగానే మిగిలాయని,



ఇలాంటి పరిస్థితుల్లో దేశ రాజ్యాంగాన్ని లౌకిక తత్వాన్ని సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా ముందుకు సాగేందుకు కమ్యూనిస్టులు అంబేద్కర్ వాదులు కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఇస్లావత్ దశరథ్ నాయక్, దేవనూర్ నరసింహ, క్రిష్ణ నాయక్, బి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మొక్క నాటిన వన ప్రేమికుడు :నల్లగొండ సమ్మయ్య

నర్సంపేట డిసెంబర్ 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నెక్కొండ పట్టణం అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఈదునూరి యాకూబ్ వారి ఆధ్వర్యంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ప్రజలకు పశు పక్షజాతులకు గాలి నీడ అవసర నిమిత్తం కానుగ మొక్క నాటడం జరిగింది ఈ నాటిన మొక్క చెట్టు అయ్యేంతవరకు నీళ్లు పోసి పెంచే బాధ్యత నాదే అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయి కృష్ణ అడ్వకేట్ బండి శివకుమార్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్



బెజ్జంకి వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్ కొంగర సూర్యారావు ఎండి అఫ్జల్ ఎస్.కె షఫీక్ పాష ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు మానుకోట జిల్లా జనరల్ సెక్రటరీ బెజ్జం రమేష్ ఆధ్వర్యంలో పొనుగోడు గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :– డిసెంబర్ 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం పరిధిలోని, పొనుగోడు గ్రామంలో, శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68 వర్ధంతిని పురస్కరించుకొని, మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ బెజ్జం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. తదానంతరం బెజ్జం రమేష్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, ఆయన అడుగుజాడలో యువత పయనించాలని, దేశాభివృద్ధికి తోడ్పడాలని, ఓటు అనే ఆయుధంను సరైన రీతిలో, సమయానుకూలంగా ఉపయోగించుకోవాలని, అభివృద్ధిని కాంక్షించి, అభివృద్ధి బాటలో పయనింపజేసే, నాయకులను ఎన్నుకొని, గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపించుకునే పంథాను యువత ఎంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మానుకోట జిల్లా జనరల్ సెక్రెటరీ బెజ్జం రమేష్ ,ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థుని రామయ్య, పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ మండల అధ్యక్షుడు ముత్యం లక్ష్మీనారాయణ, శ్రీరాముల కొండయ్య, కనుకుల రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు సమర్పించిన రవికుమార్ యాదవ్



శేర్లింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 06, తెలంగాణ పత్రిక, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసే ఏకైక పార్టీ బీజేపీ భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వారి అడుగుజాడల్లో నడవడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి ... బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా లింగంపల్లి డివిజన్ , మసీద్ బండ చౌరస్తా లోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని,భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్అని,ముఖ్యంగా యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. మనిషి మనిషిగా గౌరవించే కుల రహిత మానవ సమాజాన్ని నిర్మించడానికి తన జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గొప్ప మహనీయుడని కొనియాడారు. రాజ్యాంగ శిల్పి,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు. ఆర్థికవేత్త, న్యాయ కోవిందుడు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర దారి, అంటరానితనం, విపలక్షాలపై అలుపెరుగని పోరు చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేమ్ ,బాలరాజు, రాము ,ప్రశాంత్, చింటు, వినోద్ ,బీజేపీ నాయకులు సదానంద్ యాదవ్, ఆంజనేయులు సాగర్, రాజు , పద్మ, కుమార్ యాదవ్, శ్రీకాంత్, నరసింహ, కరణ్, సహదేవ్, పరమేశ్ మరియు కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

### చిత్రపటానికి పూల మాలలు వేసే నివాళులర్పించిన ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 06:బడుగు బలహీనర్గాల ఆరాధ్య దైవం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి క్యాంప్ కార్యాలయం నందు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కాలినడక వెళ్లి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత చైతన్య మూర్తి మాత్రమే కాదు న్యాయ శాస్త్రంలో గొప్ప పండితులు,గొప్ప పరిపాలన ధక్షకుడు, రచయిత ఆయనొక బహుముఖ ప్రజ్ఞావంతులుదేశ భవితకు ఆయన



ఆలోచనలు,వారి నిర్ణయాలు నేటికీ మూలాధారే అని అన్నారు.వారి స్ఫూర్తితో వారి ఆశయ సాధనలో భాగస్వామ్యత వహించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిది అని అన్నారు.అంబేద్కర్ మన దేశ కీర్తి వారి జీవితాన్ని, వారి ఆశయాలను భవిషత్తు తరాలకు బోధించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరికొప్పుల సైదులు,కాంగ్రెస్ నాయకులు బి.ఎల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

శంషాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 06, తెలంగాణ పత్రిక.. శంషాబాద్ మున్సిపాలిటీ రాళ్ల గూడా లో నూతనంగా నిర్మించినటువంటి పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన లో రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్, మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, రాళ్లగూడ కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, ఆర్బి నగర్ కౌన్సిలర్ కొనమల్ల శ్రీనివాస్, ఎయిర్పోర్ట్ కాలనీ కౌన్సిలర్ అమృత, మాజీ ఉప సర్పంచ్ కుక్కల సుదర్శన్ ముదిరాజ్, బూర్కుంట మహేష్, మామిళ్ళ అర్జున్, కృష్ణ, సురేష్ ముదిరాజ్, బాబు యాదవ్,కొమ్ముగోపాల్, మహేష్ యాదవ్,పాల్గొ న్నారు. కౌన్సిలర్ శ్రీకాంత్



యాదవ్ కార్తీక్ రెడ్డి కి, బుర్కుంటా సతీష్ కు జ్ఞాపికను అందజేసి కార్యక్రమానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న పోచారం శ్రీనివాసరెడ్డి ,కాసుల బాలరాజ్

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 06 తెలంగాణ పత్రిక: కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని వ్యవసాయ సలహా దారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ప్రారంభించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న 350 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థులు 600 ప్రాజెక్ట్స్ చుయించారు.ప్రాజెక్ట్స్ గురించి విద్యార్థులు వివరించారు.నాయకులు,అధికారులు ప్రాజెక్ట్స్ ను సందర్శించారు. సైన్స్ అనేది మంచికి పని చేస్తుంది మరి చెడుకు కూడా పని చేస్తుందని అన్నారు పోచారం శ్రీనివాస్ రెడ్డి.వర్షం ఎప్పుడు వస్తుంది వాత వరణం ఎలా ఉంటుంది అనీ మంచికి పని చేస్తుంది.బాంబులు కూడా తయారు చేసి యుద్దాలు చెయ్యడానికి కూడా చెడుకు పని చేస్తుందన్నారు.మనం సైన్స్ ను మంచి కి వాడుకోవాలని తెలిపారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత,ప్రతిభను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు.విద్యార్థుల ప్రయోగాలను తిలకించారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,డీఈవో రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ గంగాధర్, ఎంఈవో నాగేశ్వరరావు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కుశాల్,తపస్ జిల్లా కార్యదర్శి సంతోష్,పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు నార్ల అరుణ్,ఖలేఖ్,కృష్ణారెడ్డి,నార్ల సురేష్, ఎజాజ్ పాల్గొన్నారు.




# అంబేద్కర్ త్యాగం మరువలేనిది



తొగుట, డిసెంబర్ 06, (తెలంగాణ పత్రిక):తొగుట మండలం లోని వెంకట్రావుపేటలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సమతా యూత్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళి అర్పించారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత కాలమంతా దేశాభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసమె దారపోశారు. భార్య పిల్లల కోసమే కాకుండా దేశానికి దేశ ప్రజల కోసం తన మేధస్సు ధారపోశారు. తన భార్య బిడ్డలను చంపుకొని ఈ దేశ బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన త్యాగశీలి మరొకరు ఉండరేమోనని, ఆర్థిక, సామాజిక రాజకీయ అవకాశాల్లో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని, చివరి శ్వాస వరకు అన్ని కులాల్లోని పేద ప్రజలు, పీడితుల, అణిచివేయబడ్డ వర్గాల అభ్యున్నతి కోసం ఆరాటపడ్డవాడు, వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన వాడు అంబేద్కర్ అన్నారు. మానవ వికాసం పరిడవిల్లెందుకు ఆయన చూపిన మార్గం, ఆయన చేసిన రచనలను ప్రపంచ దేశాలు వెనోల్లా పొగడడం భారతీయులుగా మనకు గర్వించదగ్గ విషయమన్నారు. ప్రపంచ దేశాల్లోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఆయన విగ్రహాలను నెలకొల్పి స్ఫూర్తి పొందుతున్నారన్నారు. అంబేద్కర్ కలలు కన్న అసమానతలు, వర్గ దోపిడీ, దౌర్జన్యాలు, వివక్ష మొదలైనవి లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి కర్ణకర్, సలహాదారుడు కిష్టయ్య, సభ్యులు అనిల్, నర్సింలు నందు, నవీన్, భాస్కర్, నరేష్, లక్ష్మణ్, అనిల్, స్వామితదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించిన డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు



నర్సంపేట డిసెంబర్ 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి)తన స్వగృహెూంలో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన డి.బి.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ .... డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది. అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని కొనియాడారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



తెలంగాణ పత్రిక దిశంబర్ 6(,ములుగు జిల్లా ప్రతినిధి )ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మల్లంపల్లి ,పందికుంట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు ఆకస్మిక తనకి చేశారు. ఈ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వారికి, అర్హులైన వారందరికీ, సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని జాతీయ కార్యక్రమాల్లో లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం చేస్తే, శాఖ పరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. అటు తరువాత అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి సాం మరియు మామ్ పిల్లల గురించి ఆరా తీసి అంగన్వాడి పిల్లలకు బాలా మృతం వంటి పోషకాహార ఆహారాన్ని అందించాలని, పోషకాహార ప్రాముఖ్యతపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఆరోగ్యవంతులైన పిల్లలుగా తీర్చిదిద్దాలని అంగన్వాడి టీచర్కు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తల్లి ఆరోగ్యం మరియు పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. శ్రీకాంత్ రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. ప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిరోజు మానిటరింగ్ చేయాలి
### - పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ
### - ఫింగర్ ప్రింట్ బ్యూరో ఎస్ఐగా పి.శరత్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక): ఫింగర్ ప్రింట్ బ్యూరో సబ్ ఇన్స్పెక్టర్ పి.శరత్.. సిరిసిల్ల నుండి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కు బదిలీపై వచ్చారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ అభినందించారు. అన్ని ఫింగర్ ప్రింట్ డివైస్ లు పనిచేసే విధంగా ప్రతిరోజు మానిటర్ చేయాలని సూచించారు. కేసులలో ఫింగర్ప్రింట్ మ్యాచ్ అయితే వెంటనే సంబంధిత అధికారులకు ఆ నిందితుని వివరాలు పంపించాలని సూచించారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు

మందమర్రి, డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక):-బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని బీఎస్పీ చెన్నూరు నియోజకవర్గం అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, న్యాయవాది ముల్కల్ల కనకయ్య లు శుక్రవారం పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే పార్లమెంట్ లో బిల్లు పాస్ అయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందనే విషయాన్ని ఎవరు మర్చిపోకూడని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతి గొప్పదైన రాజ్యాంగాన్ని మనకు అందించడం జరిగిందని, కులమత బేధాలు లేకుండా సమానత్వంతో కూడిన సమాజం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మనిషి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకు దళిత గిరిజనులకు, మహిళలకు అనేక హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని, అంబేద్కర్ కలలుగన్న సమాజం కోసం ఆయన ఆశయ సాధన కోసం ప్రజలందరూ కృషి చేయాలని కోరారు.



# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### - కోహెడ మండల కేంద్రంలో పాఠశాలు, కళాశాలను సందర్శించిన కలెక్టర్





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం సాయంత్రం ఆకస్మిక పర్యటన చేశారు. కోహెడ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళశాలను, జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. కిచెన్ షెడ్ ను పరిశీలించారు. కిచెన్ కూరగాయలను మరియు స్టోర్ గదిలో బియ్యం పప్పులు ఇతర వంట సామాగ్రి పాడవకుండా సెఫ్టి మెదడ్స్ పాటించాలని సూచించారు. కాలం చెల్లిన సరుకులు మరియు బియ్యం నాణ్యత లో ఎలాంటి రాజి పడవద్దని తెలిపారు. ఎట్టి పరిస్థితిలో మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అలాగే విద్యార్థులకు రుచికరంగా వండాలని సిబ్బందికి తెలిపారు. అన్నం కూరగాయలు మరియు మెను ప్రకారం మంసాహరం కూడా అందించాలని తెలిపారు. అలాగే వండిన ఆహారాన్ని విద్యార్థులు తప్పకుండా అందరూ తీనాలి. వంటలో ఎలాంటి పోరపాట్లు రాకుండా వంట సిబ్బంది కి విద్యార్థులకు భోజనం మరియు చదువు విషయంలో ఎలాంటి చిన్న సమస్య ఎదురైన వెంటనే పరిష్కారించాలని ప్రిన్సిపల్ ఇతర అధికారులను ఆదేశించారు. ఈ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ వెంకట రామిరెడ్డి 575 మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అందిస్తున్నామని తాగునీటి కొరత, బాత్రూంలో చిన్న చిన్న రిపేర్లు డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేదని కలెక్టర్ కు తెలిపారు. తాగునీటి కొరకు మరియొక సంపు నిర్మాణం కొరకు ఆర్డబ్ల్యూఎస్ ఈఈ వచ్చి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని అలాగే బాత్రూంలో డ్రైనేజీ వ్యవస్థ ఇతరత్రా ఎలాంటి అవసరం ఉన్న ఈడబ్ల్యూఐడి సి అధికారులు వచ్చి.. అన్నింటికీ రాసుకొని ఎస్టిమేట్స్ సిద్ధం చేస్తారని తెలిపారు. మైదానంలో ఎలక్ట్రిసిటీ ట్రాన్స్ పార్మర్ వల్ల విద్యార్థులు ఆడుకోడానికి ఇబ్బందిగా ఉందని తెలుపగా విద్యుత్ అధికారులు పంపించి దాని చుట్టూ ఫినిషింగ్ వేసేలా చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా కలెక్టర్ సందర్శించి ఈ పాఠశాలలో కొత్తగా ఏర్పాటు చేయబోయే కంప్యూటర్, రోబోటిక్, సైన్స్, ఇంగ్లీష్ ల్యాబ్ లను అవసరమైన గదులను సిద్ధం చేయాలని ఏజెన్సీ వారికి అందివ్వాలని పాఠశాల ప్రిన్సిపల్ కి తెలిపారు. కలెక్టర్ వెంట కోహెడ తహసీల్దార్ సురేఖ తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణ లో భాగస్వామ్యులు అయి భావితరాలకు ప్రకృతినిఅందించాలి

## మండల విద్యాశాఖ అధికారి బిట్టు శ్రీనివాస్




తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 06:నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం లో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం లో భాగంగా పాఠశాల ఎర్త్ క్లబ్ గా ఎన్నుకొని కమిటీలు వేయడం జరిగింది.ఈ కమిటీలు పర్యావరణ పరిరక్షణ లో భాగం గా పిల్లలు అందరు భాగస్వామ్యులు అయి భావి తరాలకు ప్రకృతినిఅందించాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని పర్యావరణంలో భాగంగా భూమాతను కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ అని విద్యాశాఖ అధికారి బిట్టు శ్రీనివాస్ అన్నారు,అనంతరం వారు మాట్లాడుతూ మనం మట్టి,గాలి, నీరు, కలుషితం కాకుండా చూడాలని ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని మొక్కల రక్షణ, మొక్కలు పెంచే విధానం, ఔషద మొక్కల ఉపయోగం పై అవగాహణ కల్పించారు. ప్రతి పిల్లవానికి ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలను పిల్లలకు అవగాహన కల్పించి పుడమి నాయకులను ఎన్నుకున్నారు.అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రధానోపాధ్యాయులు కళా శ్రీను,మెంటర్ టీచర్ వేదవతి,ప్రోగ్రాం ఆఫీసర్ నగేష్ పాలడుగు,సిజిఆర్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మామిడి శంకర్ ,యంగ్ ఎర్త్ లీడర్స్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలు వివాహాలకు హాజరై నూతన వధూ వరులను
# ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 06 తెలంగాణ పత్రి:బాన్సువాడ నియోజకవర్గంలో పలు వివాహాలకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి బోధన్ కొత్త రమాకాంత్ ఫంక్షన్ హాల్ లో బాన్సువాడ కులకర్ణి చంద్రకాంత్ రావు కుమారుడు గౌతమ్ సాగర్ వివాహానికి హాజరై నూతన వధూ వరులు గౌతమ్ సాగర్,వైష్ణవి లను ఆశీర్వదించారు వర్ని విఎంఆర్ గార్డెన్స్ లో వర్ని మండలం జలాల్పూరు నరేడ్ల గోవర్ధన్ కుమారుడు స్వప్నిల్ వివాహానికి హాజరై నూతన వధూ వరులు స్వప్నిల్,రమ్య లను ఆశీర్వదించారు వర్ని సీసీడీ ఫంక్షన్ హాల్ లో వర్ని మండలం జాకొర మొగులగొండ కూతురు అలేఖ్య వివాహానికి హాజరై అలేఖ్య,దినేష్ లను ఆశీర్వదించారు వర్ని మండలం మల్లారం లో మల్లారం పోగుల నాగేష్ గౌడ్ కుమారుడు బాలకృష్ణ గౌడ్ వివాహానికి హాజరై నూతన వధూ వరులు బాలకృష్ణ గౌడ్,గాయత్రి లను ఆశీర్వదించారు ఈ వివాహ శుభ కార్యాలలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాత బస్టాండ్ సమస్యను త్వరతిగతిన పరిష్కరిస్తాం: మంత్రి ఉత్తమ్



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 06:హుజూర్ నగర్ పట్టణంలోని కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ పునరుద్ధరణ నిర్మాణ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీ. ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు హుజూర్నగర్ ముస్లిం మత పెద్దలు బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని కోర్టు పరిధిలో ఉన్న పాత బస్టాండ్ సమస్య అనేక సంవత్సరా లుగా వివాదంలో ఉండటంతో ముస్లిం మైనార్టీ నాయకులకు టి పి సి సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, ముస్లిం మైనార్టీల పక్షాన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏమీ అబ్దుల్ మజీద్ కలిసి దీర్ఘకాలికంగా వక్స్ బోర్డు ఆధీనంలో పెండింగ్లో ఉన్నటువంటి పాత బస్టాండ్ సమస్యను మీ ఆధ్వర్యంలో త్వరగాతిన పరిష్కరించాలని విన్నవించడం జరిగింది.గతంలో కూడా హుజూర్ నగర్ నియోజకవర్గ ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి చేసింది మంత్రి ఉత్తమ్ గారేనని ఇప్పుడు కూడా ఈ సమస్యను తమ ద్వారానే పరిష్కరించి ముస్లిం మైనార్టీలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి: పర్వతనేని వరప్రసాద్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి అత్యున్నత విలువలను అందించిన అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి చేసారని, దేశ సమైక్యతకు పునాది వేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. సమాజంలో పేరుకుపోయిన అసమానతలు రూపుమాపేందుకు ఆయన చూపిన చొరవ ఆమోఘమైనదని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమైందని, తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం తెలంగాణ నూతనంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేసారు. నేటి యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి అందరం కృషి చేయాలని పర్వతనేని వరప్రసాద్ కోరారు..



## సెరికల్చర్ ఫామ్ సందర్శన




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6:తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలోని జంతుశాస్త్ర విభాగానికి చెందిన ప్రథమ, ద్వితీయ విద్యార్థులు తమ అకాడమిక్ ఫీల్డ్ వర్క్ హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఆన్ సెరికల్చర్ లో భాగంగా జిల్లా సెరికల్చర్ అధికారి ఐలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచలోని సెరికల్చర్ ఫామ్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధికారి ఐలయ్య విద్యార్థులకు పట్టు పరిశ్రమల నిర్వహణ, పట్టు పురుగుల పెంపకం, మల్బరీ కల్చర్ మొదలైన అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహనతో పాటు, నైపుణ్యాలను పెంపొందించుకునేలా తర్ఫీదుని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు నాగేందర్, నర్సింలు, రైతు కళ్యాణ్, జంతు శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ సునీల్ కుమార్, విజయ్ కుమార్, శ్రీకాంత్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం వారి సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాం-డీసీసీ



నిర్మల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక:- నిర్మల్ జిల్లా కేంద్రంలోని వార్డ్ నెంబర్ 17 అస్రా కాలనీకి చెందిన నజీమా ఖానమ్ అనే మహిళ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స విషయం తెలుసుకున్న శ్రీహరి రావు బాధిత కుటుంబ సభ్యులకు ఆమెకు ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 2 లక్షల ఎల్ఓసీ చెక్కును బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శుక్రవారం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. చెక్కు అందజేసేందుకు కృషిచేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వజిద్ అహ్మద్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీంరెడ్డి, నాయకులు సభ కలీం, మహమ్మద్ ఫిరోజ్, మజర్, శ్రీనివాస్ గాజుల రవి కుమార్ తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్.జీ.ఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



మే డిపల్లి, భీమారం. డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక) : గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సి.ఎస్ నగేష్, పి. నవదీప్, ఏ.రజిత, ఎస్ స్ట్రీనా లు రాష్ట్రస్థాయి ఎస్.జీ.ఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా ఎస్.జీ.ఎఫ్ సెక్రటరీ లక్ష్మిరామ్ నాయక్ ప్రకటించారు. ఎంపికైన విద్యార్థులు నిజామబాద్ జిల్లా ఆర్మూర్ లో పాల్గొననున్నారు అని వ్యాయమ ఉపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆష్ఫాక్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కవిత శోభన్, గ్రామ పెద్దలు, పలువురు అభినందించారు.

## రాళ్లగూడ పోచమ్మ తల్లిని దర్శించుకున్న యాటకారి సిద్దేశ్వర్



శంషాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 06,తెలంగాణ పత్రిక.. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి రాల్లగూడలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట గురువారం నాడు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి సీనియర్ నాయకులు యాటకారి సిద్దేశ్వర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరినట్లు తెలిపారు. స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కమిటీ నేతృత్వంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు గతంలో ఎన్నడూ లేని విధంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాల్లగూడ తోపాటు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరు అయినారు.

## ఎలిగేడు లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ఎలిగేడు, డిసెంబర్-06 (తెలంగాణ పత్రిక): ఎలిగేడు మండల కేంద్రంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు పాలకులు అంబేద్కర్ ఆలోచన విధానాలను అమలు చేయాలన్నారు బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన అంబేద్కర్ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని చైతన్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కవంపల్లి బాబయ్య, పోచాలు, శంకర్, వినోద్, సచిన్, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

**కోటగిరి( తెలంగాణ పత్రిక ) డిసెంబర్6.** కోటగిరి మండల కేంద్రంలోని మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలోభారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ 68వ. వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని 3 సంవత్సరాల 11 నెలల 18 రోజులు రచించిన భారత రాజ్యాంగాన్ని దేశ ప్రముఖులకు అందజేశారు. నేటి వరకు భారతదేశ%శీ% దశ దిశా మార్చి భారత రాజ్యాంగంపైనే పరిపాలన విధానం ఆధారపడి పాలకులు పరిపాలిస్తున్నారని పేర్కొన్నారు. నాగపూర్ లోని బౌద్ధ మందిర్ దీక్షబూమి స్థలాన్ని ఉమ్మడి మండలాల నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లి దర్శించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింకిని ఎంపీటీసీ సోన్ కాంబ్లే సాయిలు, మాల మహానాడు మండల అధ్యక్షుడు మిర్జాపూర్ సాయన్న ఉపాధ్యక్షుడు పుప్పల సైదయ్య మండల



అధ్యక్షులు రాములు మోరే జీవన్ పాల గంగారం జంగం సాయిలు కొత్తపల్లి పుప్పల రవికుమార్ కన్నం శ్రీను పేగు లాలయ్య గోపి శివ శంకర్ సంజు మారుతి ఆయా గ్రామాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లోని యువత ఉద్యోగాలు సాధించడానికి

# స్కిల్ ఫర్ నాలెడ్జ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

**ఏటూరునాగారం డిసెంబర్6 తెలంగాణ పత్రిక** ములుగు జిల్లా బ్యూరో:కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ సంస్థ టాస్క్ ద్వారా డిసెంబర్ నెలలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జి) అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను మరియు ప్రభుత్వం, అకాడెమియా ల మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ అని అన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ %డ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ తొ యువత ఉద్యోగాల సాధించడానికి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి అవసరమైన స్కిల్ సెంటర్ ను డిసెంబర్ లో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు దిగ్గజ సంస్థలో ఉద్యోగవకాశాలు కల్పించడానికి అవసరమైన నైపుణ్యాలు ఆంగ్లంలో మాట్లాడటం, ఇంటర్వ్యూలు ఎదుర్కొనేల, ఆత్మ విశ్వాసం, వ్యక్తిగత సామర్థ్యాలు పెంచడం, బృందాలు నడిపించగల నైపుణ్యాలను టాస్క్ శిక్షణా కేంద్రల ద్వారా నిరుద్యోగ యువతకు టెక్నికల్ నాన్ టెక్నికల్ కోర్సు శిక్షణ ఇవవనున్నట్ల ఇట్టి శిక్షణ తరగతులకుడిగ్రీ పూర్తి చేసిన యువత తేది. 15.12.2024 లోపు జిల్లా ఉపాధి కల్పన అధికారి, ములుగు జిల్లా కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఇతర వివరాలకు8886220 3249440348961 నెంబర్లకు సంప్రదించగలరు.

# ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలివే..!

ఆహారంలో తగినంత ఫైబర్ తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ సాఫీగా సాగడంతో పాటు మలబద్ధకం నివారించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇక ఫైబర్ పుష్కలంగా ఉండే ఆహార పదార్థాల విషయానికి వస్తే ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఓట్స్‌లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను నియంత్రించడంతో పాటు బ్లడ్ షుగర్‌ను కంట్రోల్ చేస్తుంది. ఓట్స్ తరచూ తీసుకోవడం ద్వారా హృద్రోగ ముప్పును తగ్గించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే పప్పు ధాన్యాలు క్రమం తప్పకుండా తీసుకోవాలి. పప్పు ధాన్యాలు తింటే ప్రేవుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. పప్పు ధాన్యాల్లో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారించి, ఆరోగ్యకర జీర్ణవ్యవస్థకు ఊతమిస్తుంది. చియా గింజల్లో కూడా ఫైబర్ అధికంగా ఉండటంతో వీటిని తీసుకోవడం ద్వారా బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గడంతో పాటు అధిక బరువు సమస్యను అధిగమించవచ్చు. వీటిలో ఉండే ఫైబర్ షుగర్, కొలెస్ట్రాల్ రక్తంలోకి వెళ్లే ప్రక్రియ నిదానమవుతుంది.



ఇది జీవక్రియల ఆరోగ్యాన్ని మెయింటైన్ చేయడంలో కీలకంగా పనిచేస్తుంది. ఇక ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను పరిశీలిస్తే.. ఓట్స్ పప్పు ధాన్యాలు చియా సీడ్స్ అవకాడో బెర్రీస్– బ్రకోలిజి క్వినోవా– బాదం స్వీట్ పొటాటో యాపిల్

# ఈ డ్రింక్‌తో అసిడిటీకి చెక్



మలబద్ధకం, అసిడిటీ, మూత్రనాళ ఇబ్బందులు, ఇమ్యూనిటీ ఇబ్బందులు వంటివి సహజంగా అన్ని వయసుల వారినీ వేధిస్తుంటాయి. మలబద్ధకం దీర్ఘకాలం కొనసాగితే కడుపుబ్బరం వంటి సమస్యలు తలెత్తి రోజువారీ పనుల్లో సమస్యలు ఎదురవుతుంటాయి. అసిడిటీ తరచూ గుండెలో మంట, అజీర్తి వంటి అనారోగ్యాలకూ దారితీస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలహీనమై పలు ఇన్ఫెక్షన్లు, అస్వస్థతల బారినపడే ముప్పు అధికమవుతుంది. ఇక మందుల వాడకం, విస్తృత చికిత్సల జోలికి వెళ్లకుండానే మన వంటింటిలో లభ్యమయ్యే పదార్థాలతో సులభంగా అసిడిటీ బారినుంచి తప్పించుకోవచ్చని న్యూట్రిషనిస్ట్ పాలక్ నగ్పాల్ చెప్పుకొచ్చారు. రోజూ క్రమం తప్పకుండా సబ్జా గింజలు కలిపిన నీటిని తీసుకుంటే మెరుగైన ఫలితాలు లభిస్తాయని ఇన్‌స్టాగ్రాం రీల్స్‌లో పాలక్ చెప్పుకొచ్చారు. బరువు తగ్గేందుకు, మలబద్ధకం, కడుపుబ్బరం సమస్యలకు చెక్ పెడుతూ ఇమ్యూనిటీ పెరిగేందుకు ఇది దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. టేబుల్ స్పూన్ సబ్జా గింజలను లీటర్‌నీటిలో వేసి అందులో కొద్దిగా నిమ్మరసం,తేనె కలిపిఆరసాన్ని రోజూ తీసుకుంటే మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుందని తెలిపారు.

# సీసీఎల్ ప్రొడక్ట్స్‌కు తగ్గిన లాభాలు...

ఇన్‌స్టెంట్ కాఫీ తయారీ సంస్థ అయిన సీసీఎల్ ప్రొడక్ట్స్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ. 730కోట్ల ఆదాయాన్ని, రూ. 65.22 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. త్రైమాసిక ఈపీఎస్ రూ. 4.90గా నమోదైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ. 522 కోట్లు, నికరలాభం రూ. 85.29 కోట్లుగా నమోదయ్యాయి. దీంతో పోలిస్తే ప్రస్తుత నాలుగో త్రైమాసికంలో ఆదాయం పెరిగినప్పటికీ నికరలాభం తగ్గడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరం (2023–24) పూర్తి కాలానికి సీసీఎల్ ప్రొడక్ట్స్ ఆదాయంరూ. 2,660 కోట్లు కాగా, దీనిపై రూ. 250 కోట్ల నికరలాభం, రూ. 18.80ఈపీఎస్ నమోదయ్యాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ. 2,074 కోట్లు, నికరలాభం రూ. 283 కోట్లు, ఈపీఎస్ రూ. 21.35గా ఉన్నాయి. గత ఆర్థిక



సంవత్సరం నాలుగో త్రైమాసికంలో, పూర్తి ఆర్థిక సంవత్సరంలో ఆదాయం పెరిగినప్పటికీ, నికరలాభం

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

## కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వేర్పుల మహేష్

**పాలకుర్తి /తొర్రూరు (తెలంగాణ పత్రిక)** బీఅణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిమన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా అనగారిన ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారు ఆయన మనకు అందించిన రాజ్యాంగం ద్వారా మన హక్కులను కాపాడుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న ఉపేందర్, నాగరాజు కృష్ణ,బాలాజీ రాజు, ప్రశాంత్, వెంకటేష్ యాకూబ్ మధు అనిల్ త్యాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాఅదనపు డిసిపి (అడ్మిన్) గా జి. బస్వారెడ్డి బాధ్యతలను స్వీకరించారు..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి.డిసెంబర్ 06–** ఇటీవల పదోన్నతి పొందిన గట్టు బస్వారెడ్డి రెడ్డి అదనపు డీసీపీ (అడ్మిన్) గా బాధ్యతలు స్వీకరించారు శుక్రవారం సాయంత్రం. నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) గా జి. బస్వారెడ్డి కోటేశ్వరరావు నుండి బాధ్యతలు స్వీకరించారు. కోటేశ్వరరావును హైదరాబాద్ కు బదిలీ చేసిన విషయం తెలిసిందే బస్వారెడ్డి నిజామాబాద్ జిల్లాలో ఎస్సైగా పోలీస్ స్టేషన్లో పనిచేశారు. ఇటీవల ఆర్మూర్ ఎసిపి గా పనిచేసి అదనపు ఎస్పీగా పదోన్నతి పొందిన విషయం తెలిసిందే.




# విద్యుద్ఘాతంతో నర్సయ్య కన్నుమూత..

**నెల్లికుదురు డిసెంబర్ 6:** ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై వ్యక్తి కన్నుమూసిన ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నరసింహుల గూడెంలో చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన పెదగాని నర్సయ్య (41) గురువారం సాయంత్రం స్నానం చేయడానికి తమ బాతు రూమ్ లోకి వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తాకి షాక్ గురై కన్నుమూశాడు. నరసయ్య భార్య ఉపేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# సమతులాహారంతో ఆరోగ్యానికి మేలు..

ఆహారానికి సంబంధించి మనలో ఎన్నో అపోహలున్నాయి. గుడ్డు తింటే ఆరోగ్యానికి మేలని కొందరు చెబుతుంటే ఎగ్‌తో కొలెస్ట్రాల్ పెరుగుతుందని మరికొందరు చెబుతుంటారు. గుడ్డులో అధిక ప్రొటీన్‌తో ఆరోగ్యానికి మేలని కానీ పరిమితంగా తీసుకుంటే మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. ఆహారంలో మంచీ, చెడు అంటూ ఉండవని ఏమైనా మితంగా, సమతూకంతో సమతులాహారం తీసుకోవాలని న్యూట్రిషనిస్ట్ మామి అగర్వాల్ సూచిస్తున్నారు. ఇన్‌స్టాగ్రాంలో తన లేటస్ట్ వీడియోలో ఆహారానికి సంబంధించిన అపోహలను క్లియర్ చేసే వివరాలను ఆమె పంచుకున్నారు. ఈ వీడియోలో నాలుగు ఆహార పదార్థాల గురించి ఆమె ప్రస్తావించారు. పోషకాలతో కూడిన నెయ్యిని సూపర్ ఫుడ్‌గా చెబుతుంటారు. అయితే మోతాదు మించితే మంచి ఆహారమైనా చెడుగా మారుతుంది. నెయ్యిని అధికంగా వేడి చేస్తే అనారోగ్యకర పదార్థాలు పేరుకుపోయే ప్రమాదం ఉంది. నెయ్యిని డీప్ ఫ్రై చేయకుండా ఆహారం రుచి కోసం ఓ టేబుల్ స్పూన్ వాడటం మేలని, మితంగా దీన్ని తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని మామి అగర్వాల్ చెబుతున్నారు. ఇక రోజువారీ ఆహారంలో భాగమైన రైస్‌ను పూర్తిగా దూరం పెట్టాల్సిన అవసరం లేదు. బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగకుండా ప్రొటీన్, ఫైబర్‌తో బ్యాలెన్స్ చేసేలా చూసుకోవాలి. రైస్‌ను పరిమితంగా తీసుకుంటే ఆరోగ్యానికి జరిగే హాని ఏమీ లేదని చె



ప్పారు. ఇక ప్రొబయాటిక్స్,యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండే పచ్చళ్లను కూడా పరిమిత మోతాదులో తీసుకోవచ్చు. వీటిలో సోడియం అధికంగా ఉండటంతో మితంగా తినడం మేలని ఆమె సూచిస్తున్నారు. ఇక కొబ్బరి కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుందని, ఇందులో ఉండే ఆరోగ్యకర కొవ్వులు, ఎంసీటీలు మంచివని పేర్కొన్నారు. ఇందులో పోషకాలు అధికంగా ఉన్నా క్యాలరీలు కూడా ఎక్కువే కావడంతో దీన్ని మితంగా తీసుకోవాలి.

# వెజిటేరియన్లు అయిన పిల్లలకు ప్రొటీన్ ఎలా? ఎలాంటి ఆహారం పెట్టాలి?

పిల్లల ఎదుగుదలకు ప్రొటీన్ చాలా అవసరం. కానీ శాకాహారులకు సాధారణ ఆహారంలో అది సరిపడినంత దొరకడం కష్టం అంటారు కదా! మరి వెజిటేరియన్లు అయిన పిల్లలు చక్కగా ఎదగాలంటే ఎలాంటి ఆహారం పెట్టాలి. జీడిపప్పు, బాదం లాంటి ఖరీదైనవి కాకుండా మామూలు ఆహారం తినేవాళ్లకు కూడా సరిపోయేలా ఏమైనా పదార్థాలు ఉన్నాయా? తెలుపగలరు. నిర్మాణంలోనూ, దాని పనితీరులోనూ ఇది కీలకపాత్ర పోషిస్తుంది. మన శరీరంలోని సగానికిపైగా ప్రొటీన్ కండరం రూపంలో మిగతాది ఎముక, మజ్జ, చర్మాల్లో ఉంటుంది. 20 దాకా అమైనో యాసిడ్ల సమ్మేళనంగా ఇది తయారైక్కని పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు అత్యావశ్యకం. అందులోనూ శరీర నిర్మాణానికి ప్రొటీన్ చాలా అవసరం. ప్రతి కణంతే, అందులో 9 ముఖ్యమైన వాటిని మనం ఆహారం ద్వారా తీసుకోవలసిందే. సాధారణంగా మాంసంలో దొరికే ప్రొటీన్‌లో ఇవన్నీ ఉంటాయి. శరీరం దాన్ని బాగా శోషించుకుంటుంది కూడా. కానీ శాకాహారం విషయంలో ఇలా ఉండదు. ఈ పదార్థాల్లో కొన్ని రకాల అమైనో యాసిడ్లు తక్కువగా దొరుకుతాయి. తృణధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుల సమ్మేళనంగా మన ఆహారాన్ని మలచుకుంటే ఇవన్నీ దొరకడం కష్టమేం కాదు. ఇందుకోసం, 3:1 నిష్పత్తిలో ధాన్యాలు, పప్పులు కలిపి తీసుకోవాలి. రోజూ పావు లీటరు పాలు దీనికి జోడించాలి. కందులు, పెసలు, ఉలవలు, మినుములు, బఠాణీలు, శనగలు, బొబ్బర్లు, బీన్స్‌లాంటి చిక్కుడు జాతి గింజల్లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది. అలాగే బాదం, పిస్తా, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, గుమ్మడి, అవిసె గింజల్లో కూడా ఇది అధిక మోతాదులో దొరుకుతుంది. విభిన్న రకాల రుచికరమైన వంటల రూపంలో వీటిని ఆహారంలో భాగం చేయడం ద్వారా మనం



పిల్లలకు కావలసిన ప్రొటీన్‌ని అందించగలుగుతాం. ఉడికించిన శనగలు, అలసందలు, బొబ్బర్లతో గుగ్గిళ్లు చేసి పెట్టొచ్చు. పెసరట్టు పప్పుల చట్నీ, పెసలు కందులు వేసిన కిచిడీలు, బిసిబేళా బాత్, పచ్చి శనగపప్పు గోధుమపిండితో చేసే పోలెలు కూడా మంచివే. పనీర్ పులావ్, సోయా పులావ్ లాంటివీ బాగుంటాయి. మొలకెత్తిన గింజలతో చేసే స్టీమ్డ్ టిక్కా, సున్నుండల్లాంటివి బలాన్నిస్తాయి. ఇడ్లీ, దోశల్లోనూ ప్రొటీన్ దొరుకుతుంది. బతుకమ్మ పండుగకు చేసే రకరకాల సత్తుపొడులు,శనగపప్పు కలిపి చేసే సర్వపిండి కూడా ఈ కోవలోవే. పండ్లలో గింజల్ని కలిపి ఇవ్వచ్చు. దానిమ్మ గింజల్లో గుమ్మడి, పుచ్చ లేదా సన్‌ఫ్లవర్ గింజల్లాంటివి కలిపి పెట్టొచ్చు. గ్లాసెడు పాలల్లో డ్రైఫ్రూట్ పొడి కలిపి, లేదా చిరుధాన్యాలను మొలకెత్తించి బెల్లంతో కలిపిన పొడి కలిపి ఇవ్వచ్చు.




# పంచాయతీలకు మహర్దశ

చిత్తూరు: వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైపోయిన గ్రామపంచాయతీలకు ఇక మహర్దశ రానుంది. వాటికి పూర్వపు వైభవం తెచ్చే దిశగా టీడీపీ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన 15వ ఆర్థిక సంఘం నాలుగో విడత నిధులను హాంఫట్ చేస్తే ఇప్పటి కూటమి ప్రభుత్వం వాటిని వెనక్కి ఇవ్వనుంది. ఈ మేర జిల్లాలోన పంచాయతీల ఖాతాల్లో నేడోరేపో రూ. 40 కోట్లు జమకా నుంది. మరోవైపు సీనరేజ్ ఛార్జీలరూపంలో పంచాయతీలకు నిధులు రానున్నాయి. దీంతో ఆర్థికంగా బలోపేతం కానుంది. సీనరేజ్ ఛార్జీల రూపంలో టీడీపీ ప్రభుత్వం స్థానిక సంస్థలను పునరుజ్జీవింపచేయనుంది. ప్రభుత్వం కొత్తగా రూపొందించిన ఇసుక పాలసీ స్థానిక సంస్థలకు ఆర్థిక దోహదం చేయనుంది. ఇసుక, గ్రానైట్, కంకర క్రషింగ్ వంటి వాటికి తప్పనిసరిగా సీనరేజి ఛార్జీల పేరుతో ప్రభుత్వం ప్రత్యేకంగా వసూలు చేస్తుంది. ఈ విధంగా వసూలయ్యే మొత్తాన్ని ఆయా ఆర్థిక సంవత్సర చివర్లో వాటాల రూపేణ జడ్పీకి 25శాతం, గ్రామపంచా యతీలకు 50శాతం, మండల పరిషత్‌లకు 25శాతం బదిలీచేస్తుంది. మైనింగ్ కార్యక్రమాలు కొనసాగే పంచాయతీలకు మాత్రమే సీనరేజ్ వాటా వస్తుంది. వీటితో పాటు ఇసుక, కంకర, మట్టి ఉపయోగించి నిర్మించే రహదారులు, సీసీ రోడ్లు, చెరువుల మరమ్మతులు వంటి పనుల్లోనుంచి కాంట్రాక్టర్ల ద్వారా సీనరేజ్ ఛార్జీలు ప్రభుత్వం వసూలు చేస్తుంది. ఇంజినీర్లు బిల్లులు తయారుచేసేటప్పుడే ఈ చార్జీలను ఎస్టి మేట్లలో పొందుపరుస్తారు. ఈ పనులు జరిగే గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్‌లకు, జడ్పీలకు దామాషా మేరకు జమ అవుతాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఇటువంటి సీనరేజ్ ఛార్జీలు, సెస్ ఏ గ్రామ పంచాయతీలకు కూడా జమకాలేదు. ఇసుక కాంట్రాక్టర్ల నుంచి పెద్దమొత్తంలో వసూలు చేసిన ఈ సీనరేజ్ ఛార్జీలు ఎక్కడ జమ అయ్యాయో తెలియడం లేదు. ప్రస్తుత ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ అమల్లోకి తీసుకురావడంతో కేవలం సీనరేజ్‌ఛార్జీలు మాత్రమే చెల్లించా ల్సిఉంటుంది. వసూలు చేసిన సీనరేజ్ ఛార్జీలను స్థానిక సంస్థలకు జమచేస్తారు. కాగా గత వైసీపీ ప్రభుత్వం 15వఆర్థిక సం ఘం నిధులు గ్రామపంచాయతీలకు చెల్లించకుండా దారి మళ్లించిన విషయం తెల్సిందే. ఈ నిధుల నుంచి రూ. 250 కోట్ల మేర నిధులు పంచాయతీలకు మళ్ళిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇందులో భాగంగా జిల్లాకు సుమారు రూ. 40 కోట్లు నాల్గవ విడత కింద త్వరలో రానున్నాయి. గత ఐదేళ్ళకాలంలో వివిధ పద్దుల క్రింద గత వైసీపీ ప్రభుత్వం బకాయి పడ్డ మిగతా నిధులను కూడా త్వరితగతిన విడుదల చేయాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయ యాదవ్ కోరారు. నిధుల రాకతో పంచాయతీలు బలోపేతం అవుతాయని ఆయన పేర్కొన్నారు.